పేజీలు :12
వెల :5/-

జాతీయ తెలుగు దినపత్రిక www.mediatodaydaily.com

# మీడియా టుడే

CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) మన మీడియా - మన సమాజం

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Chittur, Visakhapatnam prakasham

సంపుటి : 01 సంచిక : 135 CHAIRMAN : K.KOTESWAR RAO(KKR) ఆదివారం 16-8-2026 పేజీలు 12 వెల 5/-

## విధ్వంసం నుంచి వికాసం వైపు..

### దెబ్బతిన్న వ్యవస్థల్ని 32 నెలల్లో గాడిన పెట్టాం

**విద్య, వైద్యం, ఉద్యోగాలు, మౌలిక వసతులపై ప్రత్యేకంగా దృష్టి సారించాం**

**సంక్షేమానికి పెద్ద పీట.. అభివృద్ధికి కొత్త దిశ**

**కృష్ణా, గోదావరి జలాలపై రాజీ ప్రసక్తే లేదు**

**మండల స్థాయిలో సమస్యల పరిష్కారానికి**

**రేపట్నుంచి అన్ని ఎంపీడీవో కార్యాలయాల్లో**

**'ప్రజావాణి'.. పంద్రాగస్టు వేడుకల్లో సీఎం రేవంత్**



**హైదరాబాద్, ఆగస్టు 15 మీడియా టుడే**
తెలంగాణను గత పదేళ్ల విధ్వంస పాలన నుంచి వికాసం వైపు నడిపిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. దెబ్బతిన్న వ్యవస్థలన్నింటినీ.. తాము అధికారంలోకి వచ్చిన 32 నెలల్లో ఒక్కొక్కటిగా గాడిలో పెట్టామని, సంక్షేమాన్ని విస్తరించి.. అభివృద్ధికి కొత్త దిశను నిర్దేశించామని ఆయన పేర్కొన్నారు. పేదల ఆత్మగౌరవం, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, సామాజిక న్యాయం, విద్య, వైద్యం, ఉద్యోగాలు, మౌలి క వసతులు, పరిశ్రమలు, పెట్టుబడులు, ఐటీ రంగాలపై తమ ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందని.. ఈ పునాదులపైనే 'తెలంగాణ రైజింగ్-2047' లక్ష్యాన్ని ముందుకు తీసుకెళు తున్నామని తెలిపారు. శనివారం గోల్కొండ కోటలో నిర్వహించిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో పాల్గొని, జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. సంక్షేమాన్ని ఖర్చు చేసిన రూపాయలతో లెక్కించే విధానం తమ ప్రభుత్వానికి లేదని.. పేదల జీవితాల్లో ఆనందం నింపాలన్న తపన, వారికి ఆరోగ్యకరమైన జీవితం, ఆత్మగౌరవంతో కూడిన జీవన విధానాన్ని అందించాలన్న సంకల్పంతో పథకాలను అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. 2025-26లో తెలంగాణ తలసరి ఆదాయం రూ.4,18,931కు చేరిందని, దేశ తలసరి ఆదాయంతో పోలిస్తే రాష్ట్ర తలసరి ఆదాయం దాదాపు 91 శాతం అధికంగా ఉందని పేర్కొన్నారు. ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ బలాన్ని చాటుతోందన్నారు. అలాగే.. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్న నమ్మకంతో వ్యవసాయం, రైతు సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చామని తెలిపారు. 32 నెలల్లో వ్యవసాయం, రైతు సంక్షేమానికి దాదాపు రూ.1.7 లక్షల కోట్లు ఖర్చు చేశామన్నారు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన న్యాయమైన వాటా సాధించే విషయంలో రాజీపడబోమని స్పష్టం చేశారు. తుమ్మిడిహెట్టి నుంచి పాలమూరు వరకు పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్య క్రమంలో పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకూ సాగునీరు అందిస్తామన్నారు. అలాగే.. తెలంగాణలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందని తెలిపారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ ద్వారా 1.68 లక్షల మంది ఆడబిడ్డలకు సహాయం అందించేందుకు రూ.4,709 కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. స్వయం సహాయక సంఘాల మ హిళలకు రూ.60,487 కోట్ల రుణాలు అందించామని, వడ్డీలేని రుణాల కింద రూ.1,900 కోట్ల వడ్డీ రారుతీ విడుదల చేశామని ఆయన తెలిపారు. సన్నబియ్యం పథకాన్ని విప్లవాత్మక కార్యక్రమంగా సీఎం అభివర్ణించారు. ఎన్నో ఏళ్లుగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలకు భరో సా కల్పిస్తూ 15 లక్షలకుపైగా కొత్త రేషన్ కార్డులు జారీ చేశామని.. 93 లక్షలకు పైగా కుటుంబాలు, దాదాపు 3.38 కోట్ల మంది ప్రజలను ప్రజా పంపిణీ వ్యవస్థ పరిధిలోకి తీసుకొచ్చామని తెలిపారు. ఇక.. ఇందిరమ్మ ఇళ్లు అంటే నాలుగు గోడలు, పైకప్పు మాత్రమే కాదని.. పేదల ఆత్మగౌరవానికి ప్రతీక అని సీఎం అన్నారు. ఈ పథకం తొలి దశలో భాగంగా 4.5 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున సాయం అందిస్తున్నామని తెలిపారు. రెండో విడతలో మరో 2.5 లక్షల కొత్త ఇళ్లను మంజూరు చేశామని, హైదరాబాద్ క్యూర్ పరిధిలో ఖరీదైన నివాస ప్రాంతాల్లో లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, చేనేత కార్మికులు.. ఇలా 43 లక్షల మందికి సామాజిక భద్రత పింఛన్లు అందిస్తున్నామని గుర్తుచేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మరో 2.25 లక్షల మందికి పింఛన్లు అందించాలని నిర్ణయించామని వెల్లడించారు. ఇక.. సామాజిక న్యాయంలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని, రాష్ట్రంలో సమగ్ర సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేను పకడ్బందీగా ని ర్వహించి కులాలవారీగా సామాజిక స్థితిగతుల వివరాలను వెల్లడించామని పేర్కొన్నారు.

## రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యలతో ఏకీభవిస్తున్నా..

**కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి ఏ స్థాయిలో ఉందో దీనితో తెలిసిపోతోంది**

**హైకోర్టు తీర్పుమాటున కల్యాణలక్ష్మి రద్దుకు కాంగ్రెస్ కుట్ర చేస్తోంది: కేటీఆర్**




**హైదరాబాద్, ఆగస్టు 15: మీడియా టుడే**
కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి, అక్రమాలు ఏ స్థాయిలో ఉన్నాయో.. ఆ పార్టీ ఎమ్మెల్యేలే బహిర్గతం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలతో తాను పూర్తిగా ఏకీభవిస్తున్నానని చెప్పారు.
అధికార పార్టీ ప్రజాప్రతినిధే ప్రభుత్వ పెద్దలపై అవినీతి ఆరోపణలు చేయ డం చూస్తుంటే తెలంగాణలో పాలన ఎంత దారుణంగా మారిందో అర్థం చేసుకోవచ్చు న్నారు. కేటీఆర్ శనివారం తెలంగాణ భవన్‌లో జాతీయ జెండా ఎగురవేశారు. అంతముందు, తర్వాత ఆయన మీడియాతో మాట్లాడారు. సొంత పార్టీ ఎమ్మెల్యే బహిరంగంగా ప్రభుత్వ పెద్దలపై అవినీతి ఆరోపణలు చేయడం సాధారణ విషయం కాదని.. ఇది రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితుల తీవ్రతకు అద్దం పడుతుందని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగా ణను కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీకి ఏటీఎం లా మార్చేశారని ఆరోపించారు. ప్రధాని మోదీ కూడా ఇదే మాట అంటున్నారని, కానీ చర్యలు ఎందుకు తీసుకో వడం లేదని ప్రశ్నిం చారు. మంత్రి పొంగులేటి శ్రీనివ్ష సరెడ్డిపై గతంలో ఈడీ దాడులు చేసిందని, కానీ తర్వా త ఎలాంటి చర్యలు తీసుకున్నారో బయటపెట్టలేదన్నారు.

### ప్రజల అవసరాలే పరమావధిగా పాలన సాగిస్తున్నాం: డిప్యూటీ సీఎం

ఖమ్మం: తెలంగాణ ప్రజల అవసరాలే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలు, విద్యార్థులు, రైతులు సహా అన్ని వర్గాలకూ సంక్షేమం అందుతోందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ సీఎం భట్టి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీ విషయంలో కాలయాపన చేసిందని విమర్శించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు.

## వికాసం.. వైభవం

**తొలి సంతకం నుంచే సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనకు అంకితం**

**స్వర్ణాంధ్ర ప్రతి ఒక్కరి సంకల్పం కావాలి**

**అవకాశాలను ఆర్థిక శక్తిగా మారుద్దాం**

**దేశ నిర్మాణంలో వ్యక్తిగత విజయాలూ భాగమే**

**రెండున్నరేళ్లలో సంక్షేమంపై 1.50 లక్షల కోట్లు,**

**అభివృద్ధికి రూ.1.34 లక్షల కోట్లు ఖర్చు చేశాం**

**అప్పుల రీషెడ్యూల్‌తో 8,269 కోట్ల ఆదా**

**14 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం**

**11 లక్షల ఉద్యోగాలు ఇస్తాం**

**ఏటా డీఎస్సీ ద్వారా టీచర్ పోస్టుల భర్తీ: సీఎం**

**అమరావతి పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా 80వస్వాతంత్ర్య దినోత్సవం**



**అమరావతి, ఆగస్టు 15 మీడియా టుడే**
ఆంధ్రప్రదేశ్‌ను విధ్వంసం నుంచి వికాసానికి, వికాసం నుంచి వైభవం వైపు నడిపిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. సుస్థిరత నుంచి స్వర్ణాంధ్ర దిశగా రాష్ట్రం పయనిస్తోందని తెలిపారు. స్వర్ణాంధ్ర సాధన సంకల్పాన్ని 5.5 కోట్ల మంది ఆంధ్రులు తీసుకోవాలని పిలుపునిచ్చారు. శనివారం అమరావతిలోని పరేడ్‌గ్రౌండ్స్‌లో ఘనంగా జరిగిన 80వ స్వాతంత్ర్యదిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. మువ్వన్నెల జెండాను సీఎం ఎగురవేశారు. అనంతరం పోలీసు దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అక్కడ ఏర్పాటుచేసిన వేదిక నుంచి రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. స్వాతంత్ర్యం అంత తేలికగా, ఒక్కరోజులో, ఒక్కరి పోరాటంతో రాలేదని; దశాబ్దాల కృషి, ఎందరో మహనీయుల బలిదానం, అమరవీరుల ప్రాణత్యాగంతో సాకారమైందన్నారు. 2047 నాటికి దేశాన్ని, రాష్ట్రాన్ని నంబర్ 1గా చేసే లక్ష్యంతో పనిచేద్దామని పిలుపునిచ్చారు. హక్కులను, గౌరవాన్ని ఇచ్చిన దేశానికి మనమేం చేయగలమనేది ప్రతి ఒక్కరం ఆలోచించాలని కోరారు. అనుకున్న లక్ష్యం సాధించడానికి వచ్చే 20 ఏళ్లు అనునిత్యం పనిచేస్తామని సంకల్పం తీసుకోవాలన్నారు. వ్యక్తిగత విజయాలన్నీ దేశ నిర్మాణంలో భాగమేనని స్పష్టం చేశారు. దేశానికి బలమైన రాష్ట్రంగా ఏపీ ఎదగాలని ఆకాంక్షించారు. "గత పాలనలో రాష్ట్రం ధ్వంసమైంది. వ్యవస్థలు నిర్వీర్యమయ్యాయి. ఐదేళ్లూ చీకటి రోజులు చూశాం. గత పాలకుల అహంకారం, అసమర్థత, అవినీతి, అరాచకంతో రాష్ట్రం 30 ఏళ్లు వెనకబడింది. ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తగిలింది. కూటమి అధికారంలోకి వచ్చాక పునర్నిర్మాణ బాధ్యతను తీసుకున్నాం. రెండేళ్లలో ఏపీని నిలబెట్టాం. తొలి సంతకం నుంచే...సంక్షేమానికి, అభివృద్ధికి, సుపరిపాలనకు అసలైన అర్థం చెప్పాం. 26 నెలల్లోనే ప్రజలకు మార్పు కనిపించేలా చేశాం.

## వికసిత్ భారత్‌కు సప్తధారలు

### తయారీ, సాగు, టెక్నాలజీ, గతిశక్తి, రక్షణ, గ్రీన్-బ్లూ ఎకానమీ, సాఫ్ట్‌పవర్

**- ఏడాదిలో కోటి మంది యువతకు ఏఐలో శిక్షణ - పోటీ పరీక్షలకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్**

**- రైతులు సేంద్రియ సాగు దిశగా మళ్లాలి - అణుశక్తిలో స్వయం సమృద్ధి లక్ష్యం**

**- 2047 నాటికి 100 గిగావాట్ల దిశగా చర్యలు - బాల క్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయి శిక్షణ**

**- రక్షణ సవాళ్ల నేపథ్యంలో 'స్వచ్ఛంద పౌర దళం'**

**- నక్సలైట్లను నిర్మూలించాం.. మేధో నక్సల్స్ ఇంకా ఉన్నారు.. పంద్రాగస్టు ప్రసంగంలో ప్రధాని మోదీ**



**న్యూఢిల్లీ, ఆగస్టు 15 మీడియా టుడే**
వికసిత్ భారత్-2047 విజన్‌లో భాగంగా దేశ ఆర్థిక, వ్యూహాత్మక అభివృద్ధి కోసం ప్రధాని నరేంద్రమోదీ 'సప్తధారలు' పేరుతో నూతన ప్రణాళికను వెల్లడించారు. 1. తయారీ 2. వ్యవసాయం, ఫుడ్‌ప్రాసెసింగ్ 3. టెక్నాలజీ, ఆవిష్కరణలు 4. గతిశక్తి (హైస్పీడ్ రవాణా, అనుసంధానం) 5. రక్షణ రంగం 6. హరిత, సముద్ర ఆర్థిక వ్యవస్థలు 7. సాఫ్ట్‌పవర్ (యోగా మొదలైనవి).. వీటిద్వారా దేశాభివృద్ధిని నూతన శిఖరాలకు తీసుకెళ్దామని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా సేంద్రియ ఆహార ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతోందని, రైతులు రసా యన రహిత వ్యవసాయ విధానాలను అలవర్చుకోవాల న్నారు. శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి జాతిని ఉద్దేశించి మోదీ ప్రసంగించారు. ప్రధానిగా ఇది ఆయనకు వరుసగా 13వ పంద్రాగస్టు ప్రసంగం. తద్వారా దేశ చరిత్రలో తొలి ప్రధాని నెహ్రూ(17 సార్లు) తర్వాత స్థానంలో మోదీ మాత్రమే ఉన్నారు. కాగా, ఇటీవలి యువత, విద్యార్థుల ఉద్యమాల నేపథ్యంలో వారికి మోదీ తన ప్రసంగంలో అత్యధిక ప్రాముఖ్యతనిచ్చారు. మొత్తం 75నిమిషాల ప్రసంగంలో 50సార్లకు పైగా యువతను ప్రస్తావించారు. పేద, మధ్యతరగతి యువతకు కోచింగ్ భారంగా తయారైందని, ఫీజుల రూపంలో వారు వేల కోట్ల రూపాయలు చెల్లించాల్సి వస్తోందని.. ఈ భారాన్ని తొలగించటానికి పోటీ పరీక్షలకు ఆన్‌లైన్‌లో ఉచిత కోచింగ్ అందిస్తామని మోదీ ప్రకటించారు. రాబోయే ఏడాది కాలంలో కోటి మంది యువతకు కృత్రిమ మేధ (ఏఐ) నైపుణ్యాలలో శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వటానికి భారత్ పోటీ పడుతున్న నేపథ్యంలో.. భవిష్యత్ క్రీడాకారులను రూపొందించే కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ప్రధాని వెల్లడించారు. 5-15 ఏళ్ల వయస్సు గల బాలబాలికల్లో క్రీడా నైపుణ్యాలను గుర్తించేందుకు దేశవ్యాప్తంగా అన్వేషణ చేపడతామని, ఎంపికైనవారికి ప్రత్యేక శిక్షణ అందించి, అంతర్జాతీయ స్థాయిలో దేశానికి ప్రాతినిధ్యం వహించేలా తీర్చిదిద్దుతామని చెప్పారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్ తక్షణం చేపట్టాల్సిన అంశమని, దీనిపై అన్ని పార్టీలూ కలిసి రావాలని మోదీ పిలుపునిచ్చారు. 'బిల్లు ఆమోదించిన తర్వాత ఆ ఘనత మీ ఖాతాలోనే వేసుకోండి. కానీ, మహిళలకు మాత్రం ఆ హక్కును ఇవ్వండి' అని పేర్కొన్నారు. మావోయి స్టులపై ప్రభుత్వం సాధించిన విజయాన్ని మోదీ గుర్తు చేశారు. 'అడవుల్లో ఉన్న సాయుధ నక్సలైట్లను తుదముట్టించటంలో విజయం సాధించాం. కానీ, మేధో నక్సల్స్(దిమాగీ నక్సల్స్) ఇంకా మిగిలే ఉన్నారు. వారిని గుర్తించి ఏకాకులను చేయాలి' అన్నారు.

## దమ్ముంటే అడ్డుకోండి

**భాగ్యలక్ష్మి అమ్మవారి వద్ద లక్షల**

**మందితో వందేమాతరం పాడిస్తా**

**ఎంఐఎం, కాంగ్రెస్‌కు కేంద్ర మంత్రి బండి సంజయ్ సవాల్**

**హైదరాబాద్, ఆగస్టు 15 మీడియా టుడే**
హైదరాబాద్, పాతబస్తీలోని భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద లక్షలాది మంది బీజేపీ కార్యకర్తలతో త్వరలో వందేమాతరం గీతాలాపన చేయిస్తానని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ప్రకటించారు. ఎంఐఎం, కాంగ్రెస్‌కు దమ్ముంటే అడ్డుకోవాలని సవాల్ చేశారు. సనాతన ధర్మాన్ని కించపరచడమే కాంగ్రెస్ రెండు కళ్ల సిద్ధాంతం అని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ ఆరోపించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బండి సంజయ్, కె.లక్ష్మణ్ వేర్వేరుగా విలేకరులతో మాట్లాడారు. రేషన్ కార్డుల ద్వారా బియ్యం పంపిణీకి కేంద్ర ప్రభుత్వమే నిధులు, బియ్యం



ఇస్తుంటే స్మార్ట్ రేషన్‌కార్డులపై ప్రధాని ఫొటో ముద్రించడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న అభ్యంతరమేంటని బండి సంజయ్ నిలదీశారు.

# కీసర నవోదయలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**మీడియా టుడే/మేడ్చల్**
**మల్కాజ్గిరి జిల్లా: కీసర ఆగస్టు 15**

భారతదేశము అంతటా శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, దేశభక్తి భావంతో నిర్వహించబడ్డాయి. 1947 ఆగస్టు 15న భారతదేశం బ్రిటిష్ వలస పాలన నుంచి స్వాతంత్ర్యం పొందిన చారిత్రక సందర్భాన్ని ఈ రోజు గుర్తుచేస్తుంది. ఈ సందర్భంగా దేశ రాజధాని న్యూఢిల్లీతో పాటు అన్ని రాష్ట్రాలు, జిల్లాలు, పట్టణాలు, గ్రామాలు,కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు జాతీయ జెండాలతో అలంకరించబడి పండుగ వాతావరణాన్ని సంతరించుకున్నాయి. కీసరలోని జవహర్ నవోదయ విద్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కీసర మాజీ సర్పంచ్ బెల్ల రమేష్ గుప్తా, కీసర పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనుజా రెడ్డి, నల్ల వెంకటరెడ్డి పాల్గొన్నారు. ముఖ్య అతిథులు,విద్యాలయ ప్రిన్సిపాల్ మరియు ఇతర అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు జాతీయ గీతాన్ని ఆలపించి దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రసంగాలు చేశారు. మహాత్మా గాంధీ, నేతాజీ సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్, సర్దార్ వల్లభభాయ్ పటేల్, రాణి లక్ష్మీబాయి తదితర వీరుల పోరాటాలను గుర్తుచేసుకున్నారు. వారి త్యాగాలు, ధైర్యం, దేశభక్తి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని వక్తలు పేర్కొన్నారు. వలస పాలన నుంచి విముక్తి కోసం అనేక తరాల భారతీయులు చేసిన పోరాటాన్ని స్వాతంత్ర్య దినోత్సవం మనకు గుర్తుచేస్తుందని భారత ప్రభుత్వ జాతీయ పోర్టల్ కూడా పేర్కొంటుంది. విద్యార్థులు దేశభక్తి గీతాలు, కవితలు, నృత్యాలు, నాటికలు, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. చిన్నారుల నుంచి ఉన్నత తరగతుల విద్యార్థుల వరకు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. వేడుకల్లో ప్రసంగించిన వక్తలు “స్వాతంత్ర్యం అనేది కేవలం హక్కు కాదు; అది బాధ్యత కూడా” అని పేర్కొన్నారు. దేశాభివృద్ధికి విద్యార్థులు క్రమశిక్షణ, నిజాయితీ, దేశభక్తి, సేవాభావం, ఐక్యత వంటి విలువలను జీవితంలో ఆచరించాలని సూచించారు. కులం, మతం, భాష, ప్రాంతం వంటి భేదాలకు అతీతంగా భారతీయులందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం మనకు గతాన్ని గుర్తుచేయడంతో పాటు భవిష్యత్తుపై బాధ్యతను కూడా తెలియజేస్తుంది. స్వాతంత్ర్య సమరయోధులు కన్న కలల కన్న బలమైన, సమానత్వంతో కూడిన, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని వక్తలు సూచించారు. చివరగా విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు .“జై హింద్! జై భారత్!” నినాదాలతో విద్యాలయ ప్రాంగణం మార్మోగింది. దేశభక్తి, ఐక్యత, త్యాగం, సేవాభావం వంటి విలువలను ప్రతి ఒక్కరి హృదయంలో నింపిన ఈ వేడుకలు అందరికీ చిరస్మరణీయంగా నిలిచాయి. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా స్వాతంత్ర్య స్ఫూర్తిని సమాజానికి అందించే ప్రయత్నం చేశారు. దేశభక్తి గీతాలు, అల్లూరి సీతారామరాజు మోనో యాక్షన్, రాణి రుద్రమదేవి మోనో యాక్షన్, పిరమిడ్స్,కవితలు మొదలైన కార్యక్రమాలు ఎన్నో నిర్వహించారు. విద్యార్థులలో దేశభక్తి భావాన్ని పెంపొందించే ఉపన్యాసాల ద్వారా అతిథులు సందేశాన్ని అందించారు. నవోదయ విద్యాలయాలకు ఎంపిక కావడం మీ పూర్వజన్మ పుణ్యమని ,ఇక్కడ ఉన్న సమయంలో సమయాన్ని సద్వినియోగం చేసుకొని జీవితాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా మార్చుకోవాలని విద్యాలయ ప్రధానా చార్యులు కే. మాధవరావు సందేశాన్ని ఇచ్చారు. విద్యాలయ ప్రాంగణాన్ని ఎంతో సుందరంగా తీర్చిదిద్దారు. స్వచ్ఛభారత్, శ్రేష్ఠ భారత్ లో భాగంగా కీసర పిహెచ్ సిలో పేస్ సెట్టింగ్ ఆక్టివిటీ కింద పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టారు. ముఖ్య అతిథులు వారి ఉపన్యాసాలలో వారి అనుభవాలను తెలుపుతూ చదువు యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేసి చదువుతోపాటు మంచి క్రమశిక్షణ అలవర్చుకున్నప్పుడు మాత్రమే అభివృద్ధి సాధ్యమని నొక్కి వక్కాణించారు. స్వాతంత్ర్య సాధనకు మన పూర్వీకులు ఎంతగా శ్రమించారో వివరించారు. ఆంగ్లేయులను తరిమి వేయడానికి, బానిసత్వ విముక్తి కోసం ఎంతమంది ప్రాణ త్యాగం చేశారో, ఎన్ని ఉద్యమాలు చేపట్టవలసి వచ్చిందో వాటన్నింటి గురించి అధ్యాపకులు మరియు ప్రధానా చార్యులు వారి ఉపన్యాసాల ద్వారా తెలిపి విద్యార్థులను చైతన్యవంతులను చేశారు.

# మీర్‌పేట్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**బాలాపూర్ ( మీడియాటుడే రిపోర్టర్ )**
**ఆగష్టు 15 న్యూస్ :**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మీర్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మీర్‌పేట్ బీజేపీ కార్యాలయం, సిర్ల హిల్స్ కాలనీ కమ్యూనిటీ హాల్, తిరుమల హిల్స్ కాలనీ కార్యాలయం, మహేశ్వరం నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘం కార్యాలయం, విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీర్‌పేట్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ, దేశభక్తి, ఐక్యత, అభివృద్ధి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దేశ ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి ఇంద్రావత్ రవి నాయక్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, జిల్లా కార్యదర్శి కీసర హరినాథ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఏ. భీమరాజు, ఉపాధ్యక్షులు కుందనం లత శ్రీ, పోలే రాజు, కంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీకాంత్ రెడ్డి, బంగారు శ్రీధర్, పెండ్యాల చిన్న నరసింహ, ల్యాగా హరిత రెడ్డి, కోశాధికారి సితి చంద్రశేఖర్ రెడ్డి, రుద్ర వెంకటేష్, అందే సత్తయ్య, కలకొండ శ్రీనివాస చారి, కోట్ల గోపాల్, శివకుమార్ చారి, భాస్కర్ చారి, ఓరుసు మల్లేష్, సంపట్ల అనిల్, అరవింద్, దాసు శ్రీశైలం, జగన్నాథం, సుదర్శన్ ముదిరాజ్, శంకర్ నాయక్, బాలు నాయక్, కొండ్రు దేవా తదితరులు పాల్గొన్నారు. అలాగే విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రాపల్లి కృష్ణమాచారి, మనుమయ సంఘం అధ్యక్షులు ప్రభాకర్ చారి, స్వర్ణ చారి, బ్రహ్మచారి దయానంద్ చారి తదితరులు



పాల్గొన్నారు. సిర్ల హిల్స్ కాలనీ అధ్యక్షులు అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సురేష్, కోశాధికారి ఎర్రగడ్డ రమేష్‌తో పాటు కాలనీ వాసులు, మహిళలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# మీర్‌పేట్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**బాలాపూర్ ( మీడియాటుడే రిపోర్టర్ )**
**ఆగష్టు 15 న్యూస్ :**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మీర్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మీర్‌పేట్ బీజేపీ కార్యాలయం, సిర్ల హిల్స్ కాలనీ కమ్యూనిటీ హాల్, తిరుమల హిల్స్ కాలనీ కార్యాలయం, మహేశ్వరం నియోజకవర్గ విశ్వబ్రాహ్మణ సంఘం కార్యాలయం, విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం కార్యాలయాల వద్ద జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మీర్‌పేట్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ, దేశభక్తి, ఐక్యత, అభివృద్ధి స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దేశ ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ప్రధాన కార్యదర్శి ఇంద్రావత్ రవి నాయక్, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్, జిల్లా కార్యదర్శి కీసర హరినాథ్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ ఏ. భీమరాజు, ఉపాధ్యక్షులు కుందనం లత శ్రీ, పోలే రాజు, కంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీకాంత్ రెడ్డి, బంగారు శ్రీధర్, పెండ్యాల చిన్న నరసింహ, ల్యాగా హరిత రెడ్డి, కోశాధికారి సితి చంద్రశేఖర్ రెడ్డి, రుద్ర వెంకటేష్, అందే సత్తయ్య, కలకొండ శ్రీనివాస చారి, కోట్ల గోపాల్, శివకుమార్ చారి, భాస్కర్ చారి, ఓరుసు మల్లేష్, సంపట్ల అనిల్, అరవింద్, దాసు శ్రీశైలం, జగన్నాథం, సుదర్శన్ ముదిరాజ్, శంకర్ నాయక్, బాలు నాయక్, కొండ్రు దేవా తదితరులు పాల్గొన్నారు. అలాగే విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు రాపల్లి కృష్ణమాచారి, మనుమయ సంఘం అధ్యక్షులు ప్రభాకర్ చారి, స్వర్ణ చారి, బ్రహ్మచారి దయానంద్ చారి తదితరులు పాల్గొన్నారు. సిర్ల హిల్స్ కాలనీ అధ్యక్షులు అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సురేష్, కోశాధికారి ఎర్రగడ్డ రమేష్‌తో పాటు కాలనీ వాసులు, మహిళలు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: చల్లా నర్సింహారెడ్డి




**బాలాపూర్ (మీడియాటుడే న్యూస్ ) ఆగష్టు 15**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గాంధీ భవన్‌తో పాటు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఖఖీ×ఆజ చైర్మన్ శ్రీ చల్లా నర్సింహారెడ్డి పాల్గొన్నారు. గాంధీ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శ్రీ మహేష్ కుమార్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కూడా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చల్లా నర్సింహారెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయులను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడుతూ అభివృద్ధి, సంక్షేమం దిశగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ ప్రగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పామేన భీమ్ భరత్, జిల్లా వైస్ ప్రెసిడెంట్ పడాల రాములు, టీపీసీసీ సభ్యులు వసంతం, రాష్ట్ర మైనారిటీ నాయకులు అశ్వక్, సెక్రటరీ బర్ల యాదయ్య, తెలంగాణ గౌడ్ సంఘం అధ్యక్షులు మల్లేష్ గౌడ్, జనరల్ సెక్రటరీ మాణిక్యం, చేవెళ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ సత్యనారాయణతో పాటు పలువురు జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ )**
**ఆగష్టు 15 న్యూస్**

: వినాయక హిల్స్ ఫేజ్--2, రోడ్ నెం.14 వాసుల సంయుక్త ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ మంత్రి శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి స్వామివారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులు పొందిన అనంతరం వినాయక హిల్స్ ఫేజ్--2 వాసులతో ఆత్మీయంగా ముచ్చటించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రతి కుటుంబంపై శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారి అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యత, సోదరభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన వినాయక హిల్స్ ఫేజ్--2, రోడ్ నెం.14 వాసులకు ఆమె అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, స్థానిక ప్రజలు, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాలాపూర్ గణేష్.. పూరీ జగన్నాథ ఆలయ థీమ్‌లో ప్రత్యేక దర్శనం

**బాలాపూర్ గణేష్ ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా పూరీ జగన్నాథ స్వామి ఆలయ థీమ్**



**బాలాపూర్(మీడియాటుడే రిపోర్టర్ )**
**ఆగష్టు 15 న్యూస్**

ప్రతి ఏడాది భక్తులకు వైభవంగా దర్శనమిస్తూ ప్రత్యేకతను చాటుకుంటున్న బాలాపూర్ గణేష్ ఈసారి మరింత అద్భుతమైన రూపంలో భక్తులను కనువిందు చేయనున్నారు. గతంలో అరుణాచలేశ్వర ఆలయం, విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ ఆలయం, యాదాద్రి స్వర్ణగిరి ఆలయం, అయోధ్య శ్రీరామ మందిరం వంటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల థీమ్‌లలో బాలాపూర్ గణేష్ దర్శనమిచ్చి భక్తుల విశేష ఆదరణ పొందారు. ప్రతి ఏడాది ఆలయ నమూనాలను సుధాకర్ రెడ్డి డెకరేటర్స్ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా రూపొందిస్తున్నారు. ఆలయాల వైభవాన్ని ప్రతిబింబించేలా చేపడుతున్న ఈ నిర్మాణాలు భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను, భక్తిశ్రద్ధలను మరింత పెంపొందిస్తున్నాయి. ఈ ఏడాది ఒడిశాలోని పవిత్ర పుణ్యక్షేత్రమైన పూరీ శ్రీ జగన్నాథ స్వామి ఆలయ థీమ్‌లో బాలాపూర్ గణేష్ భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. జగన్నాథ స్వామి ఆలయ నిర్మాణ శైలి, వైభవం ప్రతిబింబించేలా రూపొందిస్తున్న ఈ ప్రత్యేక ఆలయ నమూనా భక్తులకు కనువిందు చేయనుంది. గత సంవత్సరాల వైభవాన్ని కొనసాగిస్తూ ఈసారి పూరీ జగన్నాథ ఆలయ థీమ్‌లో బాలాపూర్ గణేష్ దర్శనం భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచడంతో పాటు, ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.

# మహిళలు స్వయం ఉపాధి సాధించాలి

**ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**జిల్లెలగూడలో కుట్టు మిషన్ శిక్షణా శిబిరం ప్రారంభం**

**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ )**
**ఆగష్టు 15 న్యూస్ :**



80వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ జిల్లెలగూడ గీతాంజలి ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్ శిక్షణా శిబిరాన్ని నిర్వహించారు. +నవీజ మీర్‌పేట్ 60వ డివిజన్ పాష్ కాలనీ ఫేజ్-2లోని లయన్స్ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర మాజీ విద్యాశాఖ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పి. సబితా ఇంద్రారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేందుకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. కుట్టు మిషన్ శిక్షణ ద్వారా మహిళలు ఇంటి వద్ద నుంచే ఉపాధి పొందుతూ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలవాలని ఆకాంక్షించారు. మహిళలకు నైపుణ్య శిక్షణ అందించి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తున్న లయన్స్ క్లబ్ సేవలను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమానికి జిల్లా 320ూ లయన్ గవర్నర్ లయన్ సురేష్ జగ్నాని, ప్రాంతీయ చైర్‌పర్సన్ లయన్ ఔ. మురళి మనోహర్ వీజీఖీ, జోన్ చైర్‌పర్సన్ లయన్ ౖా. దిలీప్ కుమార్, లయన్స్ క్లబ్ సభ్యులు, మహిళలు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహిళలకు కుట్టు మిషన్ శిక్షణకు సంబంధించిన కార్యక్రమాలను ప్రారంభించి, శిక్షణను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధి సాధించాలని నిర్వాహకులు సూచించారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ జిల్లెలగూడ గీతాంజలి తరఫున దేశ ప్రజలందరికీ హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రశాంతి హిల్స్ డివిజన్ 58లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**పలు ప్రాంతాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించిన**

**టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి**



బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగస్టు 15: 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రశాంతి హిల్స్ డివిజన్--58 పరిధిలో పలు ప్రాంతాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాలాపూర్ చౌరస్తాలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టీపీసీసీ తెలంగాణ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సామిడి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయుల సేవలను స్మరించుకోవాలని, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ ఐక్యత, అభివృద్ధి కోసం ప్రజలంతా కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు గట్టు వీరన్న, పన్నాల సురేష్, కోఆప్షన్ సభ్యులు జెటవత్ రవినాయక్, తెలంగాణ రాష్ట్ర యూత్ సెక్రటరీ చరణ్ సామిడి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ధరవత్ స్వామినాయక్, మండల వైస్ ప్రెసిడెంట్ వరికుప్పల శివ, ఎస్సీ సెల్ అధ్యక్షులు మాదరి శ్రీనివాస్, ఆలేటి గిరిబాబు, తిరుపతయ్య, గడివేముల కృష్ణ, గుడేటి నర్సింహా, సార్ల రవి, చిన్న కేతావత్, జెగన్ తదితరులు, భవన నిర్మాణ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్స్ కాలనీ డివిజన్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగస్టు 15 న్యూస్**
: డాక్టర్స్ కాలనీ డివిజన్ పరిధిలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. భగత్ సింగ్ నగర్ ప్రభుత్వ పాఠశాల, భగత్ సింగ్ నగర్ బస్తీ దవాఖాన, వెంకటేశ్వర కాలనీ రోడ్ నంబర్--5, భగత్ సింగ్ నగర్ ఫేజ్--2 ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో డివిజన్ అధ్యక్షులు నల్లెంకి ధన్‌రాజ్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో డాక్టర్స్ కాలనీ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

# మహేశ్వరం గ్రామ ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**బాలాపూర్ (మీడియాటుడే న్యూస్ ), ఆగస్టు 15:**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో మహేశ్వరం గ్రామ ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహమ్మద్ అబ్దుల్ ఖాలీక్, సయ్యద్ నుస్రత్ అలీ, సయ్యద్ మునాఫ్ అలీ, మహమ్మద్ అబ్దుల్ రషీద్ చాన్, మహమ్మద్ సర్దార్ తదితరుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా మహేశ్వరం గ్రామ పెద్ద కాకి ఈశ్వర్ ముదిరాజ్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షుడు షేక్ హాజీ బాబా, మైనార్టీ చైర్మన్ మహమ్మద్ ఇర్షాద్, బూడిద మహేందర్ రెడ్డి, పొద్దుటూరి శ్రీధర్ గుప్త, ముమ్మడి విష్ణుమూర్తి, స్వర్ణగంటి సుభాష్, మహమ్మద్ జావిద్ ఖాన్, మహమ్మద్ గౌస్, గగనం ఆంజనేయులు, సయ్యద్ జమీల్ అలీ, కాకి మల్లేష్ ముదిరాజ్, జ్ఞానేశ్వర్, శ్రీకాంత్, సయ్యద్ నదీమ్ అలీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత, సమగ్రత, సోదరభావాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. మత సామరస్యంతో అందరూ కలిసిమెలిసి దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# అచ్చంపేట పట్టణంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 15):**
నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పట్టణంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను సందర్శించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూదేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అచ్చంపేట నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, యువత మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగస్టు 15 న్యూస్**
కేఎఫ్ఎన్ వయోవృద్ధుల సంఘం ప్రతినిధులు మహేశ్వరం నియోస్త్రజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డిని ఆమె క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. తుక్కుగూడ--లెమూర్ రోడ్‌లోని కవూరి ఫారెస్ట్ నెస్ట్ కమ్యూనిటీకి చెందిన కేఎఫ్ఎన్ వయోవృద్ధుల సంఘం ప్రతినిధులు తమ ప్రాంతంలోని వయోవృద్ధులు, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వయోవృద్ధుల సంక్షేమం, సర్వతోముఖ అభివృద్ధి కోసం తమ సంఘం పనిచేస్తోందని ప్రతినిధులు తెలిపారు. వృద్ధుల కోసం సీనియర్ సిటిజన్ డే కేర్ సెంటర్ ఏర్పాటు చేసి, భవన నిర్మాణం మరియు నిర్వహణకు ఆసరా పథకం కింద నిధులు కేటాయించాలని కోరారు. అలాగే కవూరి ఫారెస్ట్ నెస్ట్‌కు వెళ్లే రహదారి వెంట వీధి దీపాలు ఏర్పాటు చేయాలని, స్థానిక ప్రజలు, వృద్ధులు, కార్మికుల సౌకర్యార్థం కవూరి ఫారెస్ట్ నెస్ట్ సమీపంలో బస్ షెల్టర్ నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. కవూరి ఫారెస్ట్ నెస్ట్ ఎదుట ఉన్న సరస్సును అభివృద్ధి చేసి సుందరీకరించాలని, వృద్ధులు మరియు స్థానిక ప్రజల ఆరోగ్య ప్రయోజనాల కోసం ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయాలని కోరారు. లెమూర్ రోడ్డు--శ్రీశైలం హైవే కూడలిలో పెరుగుతున్న ట్రాఫిక్‌ను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. వయోవృద్ధుల సంఘం ప్రతినిధులు తెలిపిన సమస్యలను ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సానుకూలంగా విని, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేఎఫ్ఎన్ రెసిడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు మంచిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కేఎఫ్ఎన్ సీనియర్ సిటిజన్ సొసైటీ అధ్యక్షుడు కే. రఘుమారెడ్డి, సెక్రటరీ బి. మునీంద్రనాథ్, ట్రెజరర్ పి. శ్రీనివాసరావు, జి. సంపత్రావు, జి. గిరీష్ కుమార్, వి. ప్రతాపరెడ్డి, ఎస్. సుధాకర్ రెడ్డి, ఎన్. దుర్గాప్రసాద్ శాస్త్రి, వెంకటేశ్వరరావు, బాకారం వెంకట రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అందెల శ్రీరాములు

**బాలాపూర్ (మీడియాటుడే న్యూస్ ) ఆగస్టు 15**
80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నాదర్‌గుల్ డివిజన్ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అందెల శ్రీరాములు మాట్లాడుతూ దేశ ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేశారని, వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకుంటూ, వారు కలలుగన్న బలమైన, సమర్థవంతమైన, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ అన్ని రంగాల్లో వేగంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. దేశ ఆర్థిక ప్రగతి, మౌలిక వసతులు, సాంకేతికత, రక్షణ రంగాల్లో భారత్ సాధిస్తున్న పురోగతి ప్రశంసనీయమని అన్నారు. 'వికసిత్ భారత్' లక్ష్య సాధనలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. దేశ భవిష్యత్తులో యువత కీలక పాత్ర పోషించాలని, విద్యార్థులు క్రమశిక్షణ, దేశభక్తి, సేవా భావంతో ముందుకు సాగాలని శ్రీరాములు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర, జిల్లా నాయకులు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్



పదాధికారులు, సీనియర్ నాయకులు, బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



**బాలాపూర్ (మీడియాటుడే న్యూస్ , ఆగస్టు 15:**
80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, మహేశ్వరం నియోజకవర్గ ప్రజలతో పాటు తెలంగాణ, దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పండ్లు, టిఫిన్లు పంపిణీ చేసి వారితో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని అన్నారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ దేశ అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధికి కృషి చేసిన గత ప్రధానమంత్రులు, ముఖ్యమంత్రులు, ప్రజాప్రతినిధులు, సైనికులు, రైతులు, కార్మికులు, శాస్త్రవేత్తలు, యువతతో పాటు ప్రతి భారతీయుడికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు ఉద్యమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ స్మరించుకున్నారు.

**యువత గొప్ప కలలు కనాలి**

దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని సబితా ఇంద్రారెడ్డి అన్నారు. యువత గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. టీ-హబ్ వంటి సంస్థల ద్వారా తెలంగాణలో స్టార్టప్‌లు, సాంకేతికత, ఆవిష్కరణలకు ప్రోత్సాహం లభించిందని పేర్కొన్నారు.

**ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలి**

పేద, మధ్యతరగతి విద్యార్థుల ఉన్నత విద్యకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎంతో కీలకమని పేర్కొంటూ, ప్రభుత్వం వెంటనే పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజుల కారణంగా విద్యార్థుల సర్టిఫికెట్లను కళాశాలలు నిలిపివేయకుండా ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు.

**నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలి**

రాష్ట్రంలోని నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తోందని, వివిధ ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పోలీసు, విద్యాశాఖతో పాటు ఇతర శాఖల్లోని ఖాళీలను గుర్తించి నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.

**సంక్షేమ పథకాలను కొనసాగించాలి**

పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు అండగా నిలిచిన కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను మరింత బలోపేతం చేయాలని సబితా ఇంద్రారెడ్డి కోరారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకాల ప్రయోజనం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. గతంలో ఇచ్చిన తులం బంగారం హామీపై కూడా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

**గురుకుల విద్యను బలోపేతం చేయాలి**

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంలో గురుకుల విద్యాసంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. పేద కుటుంబాల పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదిగేలా గురుకుల వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని కోరారు. స్వాతంత్ర్యం అంటే కేవలం విదేశీ పాలన నుంచి విముక్తి మాత్రమే కాదని, ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన జీవితం, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య, ప్రతి యువకుడికి ఉద్యోగం, ప్రతి రైతుకు భరోసా, ప్రతి మహిళకు భద్రత, ప్రతి పౌరుడికి సమాన అవకాశాలు కల్పించడమే నిజమైన స్వాతంత్ర్య స్ఫూర్తి అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎందరో మహనీయుల త్యాగాలతో సాధించిన స్వాతంత్ర్య స్ఫూర్తిని కొనసాగిస్తూ తెలంగాణ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళా నాయకురాళ్లు, కార్యకర్తలు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు. జై హింద్! జై తెలంగాణ!

# మహేశ్వరం నియోజకవర్గంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**బాలాపూర్ (మీడియాటుడే న్యూస్ ) ఆగస్టు 15**
మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ, తుక్కుగూడ--సూరంగుట్ట ఆటో డ్రైవర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తుక్కుగూడలో నిర్వహించిన కార్యక్రమంలో మహేశ్వరం ట్రాఫిక్ సీఐ అశోక్ కుమార్, మహేశ్వరం సీనియర్ నాయకులు కర్రోళ్ల చంద్రన్న ముఖ్య అతిథులుగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకున్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. దత్తు నాయక్, అధ్యక్షుడు ఎన్. యాదగిరి, కార్యదర్శి శ్రీశైలం, సురేష్,



బాలు, పాండు, కోటేష్, రాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# వెలిదండ గ్రామ పంచాయతీలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**? మీడియా టుడే గరిడేపల్లి ఆగస్టు 15:**
మండలంలోని వెలిదండ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల సందర్భంగా గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య గౌడ్ ఘనంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండాకు గౌరవ వందనం సమర్పించారు. దేశభక్తి చాటేలా సాగిన ఈ వేడుకల్లో గ్రామ ప్రజలు, యువతీయువకులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.?ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగేంద్రబాబు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. ముఖ్యంగా ఈ వేడుకలను విజయవంతం చేయడంలో క్రియాశీలక పాత్ర పోషించిన ?చన్నగాని సుజాత ?కందుల సావిత్రి ?ఎం. జ్యోతి ?ఎ. ఉమాదేవి ?ఎం. రాంబాయి ?కె. కళ్యాణి ?కె. కిలరమ్మ ?ఆశా వర్కర్లు ?అంగన్‌వాడీ టీచర్లు?ఫీల్డ్ అసిస్టెంట్?మరియు పలువురు వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాలుపంచుకున్నారు.

# బాలాపూర్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండాను ఆవిష్కరించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,**

**మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి**

**బాలాపూర్(మీడియాటుడే రిపోర్టర్ ) ఆగష్టు 15 న్యూస్ :** మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని జీహెచ్ఎంసీ బాలాపూర్ డివిజన్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డివిజన్‌లోని పలు కాలనీల్లో సంక్షేమ సంఘాల ఆధ్వర్యంలో జరిగిన వేడుకలు దేశభక్తి నినాదాలు, జాతీయ జెండా రెపరెపలతో ఉత్సాహభరితంగా సాగాయి. ఈ సందర్భంగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పలు కాలనీలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ జెండాకు వందనం చేసి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాల ఫలితమే నేటి స్వేచ్ఛా భారతదేశమని అన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. యువత దేశాభివృద్ధిలో భాగస్వాములై, ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, నాయకులు, మహిళా నాయకులు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, మహిళలు, యువత, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కాలనీలన్నీ జాతీయ జెండాలతో కళకళలాడగా, దేశభక్తి వాతావరణం నెలకొంది.



# తెలంగాణ లోక్ భవన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**వికసిత్ భారత్ నిర్మాణానికి ప్రతి పౌరుడు తప్పక తోడ్పడాలి**

**గౌరవనీయ గవర్నర్ శ్రీ శివ్ ప్రతాప్ శుక్లా**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 15:** 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా, తెలంగాణ గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, ధైర్యం, దేశభక్తి నుండి స్ఫూర్తి పొంది, అభివృద్ధి చెందిన, ఆరోగ్యకరమైన, స్వయం సమృద్ధిగల, సుసంపన్నమైన భారతదేశ నిర్మాణానికి తోడ్పడాలని పౌరులకు పిలుపునిచ్చారు. లోక్ భవన్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గవర్నర్ జాతీయ జెండాను ఎగురవేసి, లాంఛనప్రాయ వందనం స్వీకరించారు. భిన్నత్వంలో ఏకత్వమే భారతదేశానికి అతిపెద్ద బలమని ఆయన అన్నారు. ఐటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఫార్మాస్యూటికల్స్, బయోటెక్నాలజీ, ఆవిష్కరణ రంగాలలో హైదరాబాద్ గణనీయమైన పురోగతి సాధిస్తుండగా, తెలంగాణ ఒక కీలక వృద్ధి చోదకంగా ఆవిర్భవించిందని ఆయన ప్రత్యేకంగా పేర్కొన్నారు. టీబీ ముక్త్ భారత్, నషా ముక్త్ భారత్‌లను విస్తృత ప్రజా ఉద్యమాలుగా మార్చాల్సిన అవసరాన్ని గవర్నర్ నొక్కిచెప్పారు. క్షయవ్యాధి నిర్మూలనకు, మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని ఎదుర్కోవడానికి పౌరులు, సంస్థలు, యువత కలిసికట్టుగా పనిచేయాలని ఆయన కోరారు. సాయుధ దళాలకు, భద్రతా సిబ్బందికి నివాళులర్పిస్తూ, వారి అప్రమత్తత, శౌర్యం, త్యాగాల వల్లే దేశం ఆత్మవిశ్వాసంతో పురోగమిస్తుందని ఆయన అన్నారు. వికసిత్ భారత్ దార్శనికతతో పాటు ఆరోగ్యకరమైన, స్వయం సమృద్ధిగల, సుసంపన్నమైన తెలంగాణను నిర్మించడానికి సమిష్టి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఇంద్రావత్ రవి నాయక్



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగష్టు 15 న్యూస్,**

త్యాగధనుల స్ఫూర్తితో దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి -- ఇంద్రావత్ రవి నాయక్దేశానికి స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను త్యాగం చేసి మనకు స్వేచ్ఛను అందించారని, వారి త్యాగాలను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని బీజేపీ మీర్‌పేట్ జనరల్ సెక్రెటరీ, మాజీ కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని లెనిన్ నగర్ పరిధిలోని చింతలకుంట, లెనిన్ నగర్, ఎంకే నగర్ ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఇంద్రావత్ రవి నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల సేవలను ఈ సందర్భంగా స్మరించుకుంటూ, వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఇంద్రావత్ రవి నాయక్మాజీ కార్పొరేటర్ బీజేపీ జనరల్ సెక్రెటరీ, మీర్‌పేట్

# గాంధీ భవన్‌లో జాతీయ పతాకావిష్కరణ

**రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి: మహేష్ కుమార్ గౌడ్**



**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 15**

గాంధీ భవన్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కార్యదర్శి సచిన్ సావంత్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్పొరేషన్ చైర్మన్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జనరల్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్య దినోత్సవం దేశంలోనే గొప్ప పండగ అని, కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ జరుపుకునే జాతీయ పండగ అని అన్నారు. ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ వంటి మహనీయుల స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. దేశ చరిత్రను యువత సమగ్రంగా అధ్యయనం చేయాలని, ముఖ్యంగా నేటి జెన్–జీ తరం చరిత్రపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. కుల, మతాల పేరుతో జరుగుతున్న చిచ్చు నుంచి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ప్రశ్నించే హక్కు, ప్రశ్నించే స్వేచ్ఛ ఉన్నప్పుడే నిజమైన స్వాతంత్ర్యం సాకారమవుతుందని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తూ ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. పరిపాలన కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమైతే ప్రజాస్వామ్యం పరిఢవిల్లదని ఆయన అన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించే వారిపై తీవ్రవాదులనే ముద్ర వేయడం సరైన విధానం కాదని విమర్శించారు. బీజేపీ నియంతృత్వ వైఖరిని ప్రతి పౌరుడు ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర దేశాన్ని సమగ్రంగా అర్థం చేసుకునే అవకాశం కల్పించిందని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. జోడో యాత్ర స్ఫూర్తితో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణలో కులగణన సర్వే నిర్వహించామని తెలిపారు. రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన అప్పులపై ప్రజలకు వాస్తవాలు తెలియాల్సిన అవసరం ఉందని, సుమారు రూ. 8 లక్షల కోట్ల అప్పుల అంశాన్ని ప్రజలు తెలుసుకోవాలని అన్నారు. వాస్తవాలకు దూరంగా సోషల్ మీడియాలో జరుగుతున్న విష్పప్రచారాన్ని అరికట్టాలని, యువత నిజానిజాలను తెలుసుకుని చైతన్యవంతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రశ్నపత్రాల లీకేజీలకు ఎవరు బాధ్యులనే అంశంపై సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో సోనియా గాంధీ, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్, మాజీ లోక్‌సభ స్పీకర్ మీరా కుమార్ వంటి నాయకుల పాత్రను గుర్తు చేశారు. తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దేశం ఆశ్చర్యపోయేలా ఉన్నాయని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. ముఖ్యంగా పేదలకు సన్నబియ్యం అందిస్తున్నామని, తెలంగాణలో అమలవుతున్న అనేక సంక్షేమ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ రాజ్యాంగ పరిరక్షణ, ప్రజాస్వామ్య బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గరిడేపల్లి పోలీసుల ఘన నివాళి

**విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నుల పంపిణీ - సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బత్తిని శ్రీకాంత్ గౌడ్**

**గరిడేపల్లి మీడియా టుడేఆగష్టు 15:**

దేశ స్వాతంత్ర్య వేడుకలు గరిడేపల్లి మండల కేంద్రంలో అత్యంత దేశభక్తి భావాల నడుమ ఉత్సాహభరితంగా జరిగాయి. స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఘనంగా నిర్వహించిన ఈ వేడుకల్లో గరిడేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బత్తిని శ్రీకాంత్ గౌడ్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం సమర్పించారు. ?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంతో మంది మహానుభావుల త్యాగాల ఫలితంగానే మనకు ఈ స్వాతంత్ర్య ఫలాలు దక్కాయని ఉద్ఘాటించారు. దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడం ప్రతి ఒక్కరి ప్రథమ కర్తవ్యమని, యువత దేశ భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పోలీసులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటామని, విధుల్లో ప్రతి సిబ్బంది అత్యంత బాధ్యతతో, కర్తవ్య దీక్షతో వ్యవహరించాలని ఆయన స్పష్టం చేశారు. ?విద్యార్థులకు ప్రోత్సాహం..?జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం వేడుకల్లో భాగంగా, పోలీస్ శాఖ తరఫున చిన్నారులకు మరియు విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. చిరునవ్వుతో విద్యార్థులకు సామగ్రిని అందజేస్తున్న ఎస్ఐ శ్రీకాంత్ గౌడ్‌ను స్థానికులు, అభినందనీయులు ఎంతగానో కొనియాడారు. విద్యార్థులు చదువులో రాణించి, దేశానికి మంచి భవిష్యత్తును అందించాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ?ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు, యువకులు మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, దేశభక్తి నినాదాలతో పరిసరాలను మార్మోగించారు. వేడుకల అనంతరం అందరికీ మిఠాయిలు పంపిణీ చేసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.





# గరిడేపల్లిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

**యువత ఆధ్వర్యంలో స్ఫూర్తిదాయక మెగా రక్తదాన శిబిరం**

**?గరిడేపల్లి మీడియా టుడేఆగష్టు 15:**

?దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి వసంతాలు నిండిన ఈ పవిత్ర దినాన, దేశభక్తి కేవలం వందనాలతోనే సరిపోదని నిరూపించారు గరిడేపల్లి యువకులు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని చారిత్రాత్మక అంబేద్కర్ చౌరస్తా వేదికగా ప్రాణాలు నిలిపే ఓ గొప్ప మహోద్యమం రూపుదిద్దుకుంది. ?గరిడేపల్లి యూత్ ఆధ్వర్యంలో, 'తలసేమియా సికిల్ సెల్ సొసైటీ హైదరాబాద్' వారి సహకారంతో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరం అద్భుతమైన స్పందనతో విజయవంతమైంది. ప్రాణాపాయంలో ఉన్న రోగులకు అండగా నిలవాలన్న ఉదాత్త ఉద్దేశంతో యువత చేపట్టిన ఈ కార్యక్రమంలో రికార్డు స్థాయిలో 60 బ్లడ్ శాంపిల్స్ (యూనిట్లు) సేకరించడం విశేషం. ?"సమాజ సేవయే నిజమైన దేశభక్తి" -- ఎస్సై శ్రీకాంత్ గౌడ్?ఈ స్ఫూర్తిదాయక శిబిరానికి గరిడేపల్లి మండల ఎస్సై శ్రీకాంత్ గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన రక్తదాతలను అభినందిస్తూ ఉద్వేగభరితంగా ప్రసంగించారు. ?"స్వాతంత్ర్య దినోత్సవ వేళ కేవలం జాతీయ జెండాలు ఎగురవేయడమే కాకుండా, తోటి మనుషుల ప్రాణాలను కాపాడేందుకు ముందుకు రావడం నిజమైన దేశభక్తి. సామాజిక దృక్పథంతో గరిడేపల్లి యూత్ చేస్తున్న ఈ సేవలు ఎంతో గొప్పవి, నేటి యువతకు ఇవి ఆదర్శనీయం" అని ఆయన ప్రశంసించారు. ?కదం తొక్కిన నాయకత్వం.. కరిగిపోయిన రాజకీయ హద్దులు?జాతి పండుగ వేళ రాజకీయాలకు అతీతంగా గరిడేపల్లి ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఒకే తాటిపైకి వచ్చి యువతను వెన్నుతట్టి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రముఖులు పెద్ద ఎత్తున పాలుపంచుకున్నారు:?గ్రామ సర్పంచ్: మేకపోతుల వెంకటలక్ష్మి చంద్రయ్య గౌడ్?మాజీ జెడ్పీటీసీ: పెండెం శ్రీనివాస్ గౌడ్?కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు: త్రిపురం అంజన్ రెడ్డి?హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్: కడియం వెంకటరెడ్డి?మాజీ ఎంపీపీ: పైడిమర్రి రంగనాథ్?రాజకీయ మాజీ అధ్యక్షులు: బండ నర్సిరెడ్డి, పెండే ముత్యాలు గౌడ్?ఉప సర్పంచ్: మాతంగి సంజీవ?ఇంకా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల ప్రముఖ నాయకులు రాపోల్ నవీన్, పిట్ట సైదులు, మస్తాన్ అలీ, తెలంగాణ మలిదశ ఉద్యమకారులు పెండెం ధనయ్య గౌడ్, కేతపల్లి నరసయ్య, చామకూర దశరథ్, వార్డ్ మెంబర్ కర్నే అరుణ లక్ష్మీనారాయణ, వివిధ సంఘాల నాయకులు బెల్లం రమేష్, కానుగు అనిల్, మచ్చ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు. ?యువతదే అసలైన విజయం?ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయడంలో తెరవెనుక ఎంతో శ్రమించిన యూత్ కమిటీ సభ్యులు నకిరేకంటి సతీష్, చామకూరి హరీష్, కొత్తపల్లి రవి, అమరారపు జలంధర్, నకిరేకంటి రవి, ఆలంపల్లి శేఖర్, బచ్చలపురి నాగార్జున, పిట్ట వెంకటేష్, మచ్చ నాగార్జునలతో పాటు యువసేన సభ్యులు ప్రతి ఒక్కరూ సైనికుల లాగా పనిచేశారు. ?"ప్రాణం పోసే రక్తదానంలో భాగస్వాములైన ప్రతి ఒక్క రక్తదాతకు, అండగా నిలిచిన గ్రామ పెద్దలకు, మీడియా మిత్రులకు పేరుపేరునా మా హృదయపూర్వక ధన్యవాదాలు" అని యూత్ సభ్యులు భావోద్వేగంతో తెలిపారు. ?ఒకనాడు దేశం కోసం ప్రాణాలర్పించిన యోధులను స్మరించుకుంటూ, నేడు తోటి మనుషుల ప్రాణాలు నిలపడానికి గరిడేపల్లి గడ్డపై యువత వేసిన ఈ అడుగు మున్ముందు మరెన్నో సేవలకు నాంది కావాలని ఆశిద్దాం!



# మింట్ కాంపౌండ్‌లో ఘనంగా టీజీఎస్పీడీసీఎల్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 15**

దేశ 80వ స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని మింట్ కాంపౌండ్‌లో గల టీజీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ జీతేష్ వి. పాటిల్, ఐఏఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా సీఎండీ మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, విద్యుత్ వినియోగదారులకు, టీజీఎస్పీడీసీఎల్ ఉద్యోగులు, ఇంజినీర్లు, కార్మికులు, సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. నాణ్యమైన విద్యుత్ సేవలే సంస్థకు ప్రతిష్టను తీసుకొస్తాయి. వినియోగదారులకు నాణ్యమైన, విశ్వసనీయమైన మరియు నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించేందుకు టీజీఎస్పీడీసీఎల్ ఉద్యోగులు, ఇంజినీర్లు మరియు సిబ్బంది చేస్తున్న కృషిని సీఎండీ అభినందించారు. విద్యుత్ రంగంలో సంస్థకు మరింత గుర్తింపు, మంచి పేరు తీసుకురావడమే లక్ష్యంగా, అంకితభావం మరియు నిబద్ధతతో పనిచేయాలని ఆయన సూచించారు. వినియోగదారుల సంతృప్తికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ, వారికి ఎలాంటి జాప్యం, అసౌకర్యం లేకుండా విద్యుత్ సేవలు అందించడమే సంస్థ ప్రధాన లక్ష్యమని సీఎండీ స్పష్టం చేశారు. విద్యుత్ సరఫరాలో నాణ్యత, విశ్వసనీయతను మరింత మెరుగుపరచడంతో పాటు, వినియోగదారుల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గోల్కొండ కోటలో రాష్ట్ర స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలుఅనంతరం టీజీఎస్పీడీసీఎల్ సీఎండీ శ్రీ జీతేష్ వి. పాటిల్, ఐఏఎస్ గోల్కొండ కోటలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన అధికారిక స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. టీజీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో డైరెక్టర్ (ఆపరేషన్స్) డా. ఎన్. నర్సింహులు, డైరెక్టర్ (ఫైనాన్స్) చక్రపాణి, డైరెక్టర్ (ప్రాజెక్ట్స్) వి. శివాజీ, డైరెక్టర్ (హెచ్ఆర్ ద ఫైనాన్స్) కృష్ణారెడ్డి, మెడ్చల్–మల్కాజిగిరి చీఫ్ ఇంజినీర్, హెచ్ఆర్ విభాగం అధిపతి శ్రీ బిక్షపతి, కార్పొరేట్ కార్యాలయ ఉన్నతాధికారులు, ఇంజినీర్లు, ఉద్యోగులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

**మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 15):**



నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పబ్లిక్ క్లబ్ అధ్యక్షులు అంగిరేకుల భిక్షపతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, కార్యవర్గ సభ్యులు, సభ్యులు, పట్టణ పుర ప్రముఖులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశభక్తి, ఐక్యత, సమాజ సేవా స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, క్లబ్ మాజీ అధ్యక్షులు పోకల మనోహర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, క్లబ్ మాజీ అధ్యక్షులు వెన్న శ్రీనివాసులు, క్లబ్ ఉపాధ్యక్షులు కందికొండ శ్రీధర్, ప్రధాన కార్యదర్శి కానోజు మనోహర్ ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ తులసిరాం, మాజీ సర్పంచ్ పిల్లి హరిచంద్ర, కార్యవర్గ సభ్యులు, క్లబ్ సభ్యులు, పట్టణ పుర ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలే నేటి భారత అభివృద్ధికి పునాది

## ఆర్డీవో రమణారెడ్డి, ఎమ్మార్వో శ్రీనివాస్



**మిర్యాలగూడ, ఆగష్టు 15 (మీడియా టుడే):** మిర్యాలగూడ పట్టణంలోని ఆర్డీవో కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయాల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజల సమక్షంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలాపనతో స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమణారెడ్డి మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం అనేది ఎంతో మంది మహనీయుల త్యాగాలు, పోరాటాల ప్రతిఫలమని పేర్కొన్నారు. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను దేశం ఎన్నటికీ మరువలేదన్నారు. నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో హక్కులను అనుభవిస్తున్నామంటే అది వారి త్యాగ ఫలితమేనని అన్నారు. దేశ అభివృద్ధి, సామాజిక సమానత్వం, జాతీయ సమైక్యత కోసం ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. యువత దేశభక్తిని పెంపొందించుకొని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. ఎమ్మార్వో శ్రీనివాస్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన సమరయోధుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి భారతీయుడి కర్తవ్యమన్నారు. దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడంతో పాటు అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేసి, పారదర్శక పాలన అందించేందుకు రెవెన్యూ శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. అనంతరం అధికారులు జాతీయ పతాకానికి వందనం చేసి, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ వేడుకలు దేశభక్తి భావాలను మరింత పెంపొందిస్తూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసేలా విశేషంగా ఆకట్టుకున్నాయి.

# త్రిపురారం పోలీస్ స్టేషన్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**త్రిపురారం: ఆగస్టు 15 మీడియా టుడే**
**( నల్లగొండ జిల్లా బ్యూరో )**

త్రిపురారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పోలీస్ అధికారులు, సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటేలా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్సై కే. నరేష్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఎస్సై కే. నరేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని, వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో విద్యార్థులు కీలక పాత్ర పోషించాలని, క్రమశిక్షణ, పట్టుదలతో ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చిన విద్యార్థులను సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించేందుకు నోట్‌బుక్‌లు, పుస్తకాలు, పెన్నులను బహుకరించారు. విద్యార్థులకు విద్యా సామగ్రిని అందజేయడం ద్వారా వారి భవిష్యత్తుకు తమ వంతు ప్రోత్సాహం అందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు. జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం పోలీస్ సిబ్బంది దేశభక్తి, జాతీయ సమైక్యత, ప్రజాసేవకు సంబంధించిన అంశాలపై మాట్లాడారు. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందించాల్సిన బాధ్యత తమపై ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సై కే. నరేష్‌తో పాటు హెచ్‌సీ మట్టయ్య, హెచ్‌సీ నాగిరెడ్డి, పీసీ చంద్రశేఖర్, ఆర్. శ్రీను, ఎస్. శ్రీను, కే. రాము,




రాంబాబు, హెచ్‌జీ చాంద్ పాషా, అన్వర్, గోపి, సింగం శ్రీను, చంద్రశేఖర్, విజయ్, రఫీ, కవిత తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. వేడుకల సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాల్లో దేశభక్తి వాతావరణం నెలకొంది. జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించిన అనంతరం విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేయడంతో కార్యక్రమం మరింత ప్రత్యేకంగా నిలిచింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో దేశభక్తి భావనతో పాటు విద్య పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు పోలీస్ సిబ్బంది చేసిన ప్రయత్నాన్ని పలువురు అభినందించారు.

# చిరు వ్యాపారులపై దౌర్జన్యం సరికాదు

## బీజేపీ రాష్ట్ర నాయకుడు ధారాసింగ్ ఫైర్

### మంత్రి జూపల్లి అనుచరుల తీరుపై తీవ్ర ఆగ్రహం - ప్రజా సమస్యలను గాలికొదిలి పేదలపై ప్రతాపమా?



**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 15**

చిన్నంబావి: ఏళ్ల తరబడి చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్న చిరు వ్యాపారులపై దౌర్జన్యం చేయడం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. చిన్నంబావి మండల కేంద్రంలో నిన్న జరిగినఘటనాస్థలాన్ని బీజేపీ రాష్ట్ర నాయకుడు ధారాసింగ్ పరిశీలించారు. బాధిత చిరు వ్యాపారులు, వారి కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ పార్టీ తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. చిన్నంబావి మండల కేంద్రం, గ్రామపంచాయతీ ఏర్పడకముందు నుంచే పలువురు చిరు వ్యాపారులు ఇక్కడే జీవనోపాధి పొందుతున్నారని ధారాసింగ్ తెలిపారు. సుమారు 20--25 ఏళ్లుగా ఎలాంటి సౌకర్యాలు లేకపోయినా చిన్నచిన్న డబ్బాలు ఏర్పాటు చేసుకుని కుటుంబాలను పోషించుకుంటున్నారని చెప్పారు. అలాంటి పేదల జీవనాధారాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేయడం దారుణమన్నారు. "అధికారం ఉందని పేదలపై ప్రతాపం చూపిస్తారా? రాజకీయ అండదండలతో నిరుపేదల జీవనోపాధిని లాక్కోవాలని చూస్తే బీజేపీ చూస్తూ ఊరుకోదు " అని ధారాసింగ్ హెచ్చరించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు అనుచరుల పేరుతో కొందరు చిరు వ్యాపారులను బెదిరిస్తూ, వారి డబ్బాలను తొలగించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు అండగా ఉంటామని చెప్పి.. ఇప్పుడు పేదల పొట్ట కొట్టే పరిస్థితి తీసుకురావడం ఏమిటని ప్రశ్నించారు. "మంత్రి జూపల్లి కృష్ణారావు ఒక్కసారిఆలోచించాలి. మిమ్మల్ని నమ్మి, ఏళ్ల తరబడి మీ వెంట నడిచిన ప్రజలకు ఇదేనా మీరు ఇచ్చే గౌరవం? పేదలపై దౌర్జన్యాలు చేయించడానికేనా అధికారం? ప్రజల సమస్యలను పరిష్కరించాల్సింది పోయి.. పేదల జీవనోపాధిపై ప్రతాపం చూపడం సిగ్గుచేటు" అని ధారాసింగ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ప్రాంతంలో సాగునీరు, తాగునీరు వంటి ప్రధాన సమస్యలు తీవ్రంగాఉన్నాయని, వాటినిపరిష్కరించడంపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని సూచించారు. సింగోటం రిజర్వాయర్ నుంచి గోపాలదిన్నె రిజర్వాయర్‌కు నీటిని తరలించే అంశంపై ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రైతులు నీటి కోసం అల్లాడుతుంటే.. అధికార పార్టీ నేతలు చిరు వ్యాపారులపై రాజకీయ ప్రతాపం చూపడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. "ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయండి. పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వండి. రైతులకు నీళ్లు ఇవ్వండి. తాగునీటి సమస్యను పరిష్కరించండి. అంతేకానీ.. బతుకుదెరువు కోసం చిన్న కొట్టు పెట్టుకున్న పేదలపై దౌర్జన్యాలు చేయడం మానుకోండి" అని ధారాసింగ్ హితవు పలికారు. ప్రభుత్వ యంత్రాంగం, పోలీసు వ్యవస్థ అధికార పార్టీ ఒత్తిళ్లకు తలొగ్గకుండా బాధిత చిరు వ్యాపారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతమైతే బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎల్లేని సుధాకర్‌రావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాన్ని చేపట్టి చిరు వ్యాపారుల హక్కుల కోసంపోరాడుతామని స్పష్టం చేశారు. "పేదల కన్నీళ్లతో రాజకీయాలు చేయాలని చూస్తే ప్రజాక్షేత్రంలోనే తగిన గుణపాఠం చెబుతాం. చిరు వ్యాపారుల బతుకులు కూల్చే ఏ ప్రయత్నాన్నీ బీజేపీ సహించదు" అని ధారాంగ్ హెచ్చరించారు.

**బీజేపీ నేతల పరామర్శ**

బీజేపీ మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ధారాసింగ్, రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య, జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్‌రెడ్డి, గూడెం సర్పంచ్ కొత్త వెంకటరెడ్డి, ఓబీసీ మోర్చా నాయకులు మేకల చెన్నయ్య, గణేష్‌రెడ్డి, దాసరి నారాయణ, మద్దిలేటి, సంపత్‌కుమార్, వెంకటస్వామి, చిరు వ్యాపారులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాచారంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**నాచారం పెయింటర్ యూనియన్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు**

**న్యూ అంబేద్కర్ నగర్‌లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కొరపాక అంజి మాదిగ ఆధ్వర్యంలో మరో కార్యక్రమం**

**ముఖ్య అతిథిగా జాతీయ పతాకాన్ని ఎగురవేసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మేడల మల్లికార్జున్ గౌడ్**

**గౌరవ అతిథులుగా కొరపాక అంజి మాదిగ, సీనియర్ జర్నలిస్ట్ ఇడపాక సురేష్**





**ఉప్పల్, ఆగస్టు 15 (మీడియా టుడే ప్రతినిధి):** నాచారం ప్రాంతంలోని నాచారం పెయింటర్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, అలాగే న్యూ అంబేద్కర్ నగర్‌లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కొరపాక అంజి మాదిగ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. రెండు కార్యక్రమాల్లోనూ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మేడల మల్లికార్జున్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా మేడల మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే దేశ ప్రజలు స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తున్నారని అన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. యువత విద్యతో పాటు దేశ అభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని, ప్రజలంతా ఐక్యంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. న్యూ అంబేద్కర్ నగర్ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కొరపాక అంజి మాదిగ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు. సమాజంలోని అణగారిన వర్గాలకు సమాన హక్కులు, అవకాశాలు లభించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాచారం పెయింటర్ యూనియన్ కార్యక్రమానికి గౌరవ అతిథిగా పాల్గొన్న సీనియర్ జర్నలిస్ట్, సామాజిక కార్యకర్త, దళిత రత్న అవార్డు గ్రహీత ఇడపాక సురేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం మనకు కల్పించిన హక్కులను బాధ్యతగా వినియోగించుకోవాలని అన్నారు. దేశ ఐక్యత, సమానత్వం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. నాచారం పెయింటర్ యూనియన్ కార్యక్రమంలో యూనియన్ నాయకులు లక్ష్మణ్, చింత మధు, వేర్పుల సుమన్, నర్సింగ్, మందుల మల్లేష్, మోతె సురేష్ ఎమ్మార్పీఎస్ నాచారం నాయకులు బొడ్డు శివ తదితరులు పాల్గొన్నారు. న్యూ అంబేద్కర్ నగర్ కార్యక్రమంలో నజీర్ పాషా, నాచారం పెయింటర్ యూనియన్ నాయకులు చింత మధు, వేర్పుల సుమన్, ఎమ్మార్పీఎస్ నాచారం నాయకులు బొడ్డు శివ, నాచారం ఆటో యూనియన్ నాయకులు తాటికాయల కుమార్, శాంతం రమేష్, రవి, బిక్షపతి మరియు న్యూ అంబేద్కర్ నగర్, నాచారం ప్రాంతాల ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

# తాలూకా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

**జాతీయ జెండాను ఆవిష్కర జాతీయ జెండాను ఆవిష్కరించిన జర్నలిస్టు బాలకృష్ణణ.**



**మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 15):**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని తాలూకా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థి నీ లతో వందేమాతరం గీతాలాపన చేసి అనంతరం తాలూకా ప్రెస్ క్లబ్ భవనంపై సీనియర్ జర్నలిస్టు చారకొండ బాలకృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు జర్నలిస్టులు జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్వాతంత్ర వేడుకల్లో.?ఈ వేడుకలకు నియోజకవర్గం/తాలూకా పరిధిలోని విలేకరులు, జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.? ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రెస్ క్లబ్ సభ్యులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు.దేశ సమగ్రత, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణలో జర్నలిస్టుల పాత్ర కీలకమని ఈ సందర్భంగా నాయకులు కొనియాడారు.

# వలిగొండ పట్టణ కేంద్రంలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**మీడియా టుడే వలిగొండ ఆగష్టు : 15**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో శనివారం రోజు 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ జి. దశరథ జెండా ఎగురవేసి జాతీయ గీతం ఆలపించారు. అనంతరం పోలీసులచే గౌరవ వందనం స్వీకరించారు. స్వాతంత్రం కోసం పోరాడిన నాయకులను స్మరిస్తూ ఈ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జి. జలంధర్ రెడ్డి జాతీయ జెండా ఎగరవేసి జాతీయ గీతం ఆలపించి విద్యార్థిని విద్యార్థులకు స్వీట్లు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు. వలిగొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కుంభం వెంకట్ పాపిరెడ్డి గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో జాతీయ జెండా ఎగురవేసి జాతీయ గీతం ఆలపించి జాతీయ నాయకులను విస్మరిస్తూ 80 స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై ఏ. శ్రీకాంత్ రెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. మండల విద్యాశాఖ అధికారి సుంకోజు భాస్కర్ మండల విద్యాశాఖ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య భీమా నాయక్, వలిగొండ సింగిల్ విండో చైర్మన్ గరిశె రవి, శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం చైర్మన్ తుమ్మల శ్రీనివాస్, శాఖ గ్రంధాలయ అధ్యక్షులు ఆదిమూలం సోమేశ్ సింగిల్ విండో వైస్ చైర్మన్ జక్కజంగారెడ్డి మండల తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది వలిగొండ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ మల్గ మాధవి వెంకటేశం గ్రామ పంచాయతీ సభ్యులు దంతూరి అరుణ్ కుమార్ కూర శ్రీనివాస్ బల్గూరి నరేష్ రెడ్డి మైసోళ్ళ మాధవి లక్ష్మీనర్సు, మహేందర్, కొడే కృష్ణ, తదితర వార్డు సభ్యులు సింగిల్ విండో డైరెక్టర్లు, ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొని 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# శ్రీ వేంకటేశ్వర కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**మీడియా టుడే వలిగొండ ఆగష్టు : 15**

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర కాలనీ అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షులు వాకిటి అనంతరెడ్డి అధ్యక్షులు భీమిడి యాదిరెడ్డి ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను కాలనీలో ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర కాలనీ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు భీమిడి ఆదిరెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమానికి కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు తదితరులు పాల్గొని స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర కాలనీ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షులు కొవ్వకుల సాయి, ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ కోశాధికారి మారోజు పోషణా చారి, సభ్యులు జిల్లా నరేందర్, వెలిమినేటి సుధాకర్ రెడ్డి, దేవన అంజయ్య, కణతాల అశోక్ రెడ్డి, రేఖ వెంకటేశం, ఆరూరి నరసింహ, జూకంటి ముత్యాలు, కొల్లు నరసింహ, చిందం సత్యనారాయణ, ఎడ్ల నవీన్ రెడ్డి, బిక్షపతి తదితరులు పాల్గొని స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన -రాష్ట్ర బిజెపి నాయకులు కురువ చిన్న మల్లయ్య

**చిన్నంబావి మీడియా టుడే న్యూస్ ఆగస్టు 15**



చిన్నంబావి మండల కేంద్రంలోని వెల్లటూర్ గ్రామ నివాసి తెలుగు జోగు నారాయణ (65) శనివారం రోజు మృతి చెందారు. నారాయణ మృతి విషయం తెలుసుకున్న బీజేపీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య మృతుని ఇంటికి వెళ్లి నారాయణ మృతదేహానికి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భం గా కురువ చిన్న మల్లయ్య మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం 5000,రూపాయలు అందజేశారు. మృతుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ని బిజెపి నేత కురువ చిన్న మల్లయ్య ఇస్తూ అధైర్యపడవద్దని మృతుని కుటుంబ సభ్యులకు భరోసాను కల్పించారు.

## ఉత్తమ వ్యవసాయ విస్తరణ అధికారిగా డా కొమరం లక్ష్మణరావుకు ప్రశంసా పత్రం



**మణుగూరు,ఆగస్టు 15(మీడియా టుడే)**

రైతులకు అందిస్తున్న విశిష్ట సేవలు, వ్యవసాయ విస్తరణ కార్యక్రమాల అమలులో చూపుతున్న ప్రతిభ, ఆధునిక వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించడంలో చేసిన కృషికి గుర్తింపుగా మణుగూరు వ్యవసాయ విస్తరణ అధికారి డా. కొమరం లక్ష్మణరావు ఉత్తమ వ్యవసాయ విస్తరణ అధికారిగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,జిల్లా కలెక్టర్ అంకిత్ సంయుక్తంగా ప్రశంసా పత్రాన్ని అందజేశారు.రైతులకు ప్రభుత్వ వ్యవసాయ పథకాలను చేరువ చేయడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు పరిచయం చేయడం, పంటల సాగులో మెరుగైన యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించడం, రైతులకు సకాలంలో సలహాలు, సూచనలు అందించడం వంటి సేవలకు గుర్తింపుగా ఈ ప్రశంసా పత్రం లభించింది.ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, రైతులు డా. కొమరం లక్ష్మణరావును అభినందించారు.

## " సర్ " (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) జిల్లా ఉత్తమ బీఎల్ఓ గా అవార్డ్ అందుకున్న అన్నేపర్తి బిక్షపతి

**మీడియా టుడే వలిగొండ ఆగష్టు ,: 15**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన అన్నేపర్తి బిక్షపతి "సర్" (స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్) ప్రోగ్రాంలో నాగారంలో ప్రతి ఓటర్ వివరాలను పరిశీలించి ఎప్పటి కప్పుడు కంప్యూటీకరణ చేయడంలో మండలంలోని ముందున్న బి ఎల్ వో గా అన్నేపర్తి బిక్షపతిని గుర్తించి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరుగిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఉత్తమ బిఎల్ఓ గా అవార్డు ను శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జిల్లా కలెక్టర్ అనురాగ జయంతి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ బిఎల్ఓ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ బిఎల్ ఓ గా అవార్డు అందుకున్న అన్నేపర్తి బిక్షపతిని మండల బిఎల్ఓ లు బంధుమిత్రులు శ్రేయోభిలాషులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

## స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**- యువత, విద్యార్థులు దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపు**

**మణుగూరు,ఆగస్టు15(మీడియా టుడే):**



80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మణుగూరు మండలంలో దేశభక్తి, జాతీయ స్ఫూర్తితో ఘనంగా నిర్వహించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మణుగూరు పట్టణంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాలను ఆవిష్కరించారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంతో పాటు 14 టైర్ యూనియన్ కార్యాలయం, బొగ్గు ముఠా కార్యాలయం, 12 టైర్ యూనియన్ కార్యాలయం, గుమాస్తాల సంఘం కార్యాలయం, గాంధీ బొమ్మ సెంటర్ తదితర ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించగా, అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాల ఫలితంగానే నేడు ప్రజలు స్వేచ్ఛగా జీవిస్తున్నారని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాట స్ఫూర్తిని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. దేశ సమగ్రత, ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని కాపాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన పౌరులుగా ముందుకు సాగాలని అన్నారు.స్వాతంత్ర్య వేడుకలు కేవలం ఉత్సవాలకే పరిమితం కాకుండా దేశాభివృద్ధిలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించడమే నిజమైన దేశభక్తి అని పేర్కొన్నారు. పినపాక నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం తన కృషి నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.అనంతరం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని మాంటిస్సోరి స్కూల్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. మాంటిస్సోరి స్కూల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తని అన్నారు. విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, దేశభక్తి, సామాజిక బాధ్యతను అలవర్చుకోవాలని సూచించారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం పెంపొందించడంలో ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి కార్యక్రమాలను అభినందించారు.ఈ సందర్భంగా పినపాక నియోజకవర్గ ప్రజలకు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు, దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల, టౌన్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, యూనియన్ నాయకులు, గుమాస్తాల సంఘం, బొగ్గు ముఠా నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, మాంటిస్సోరి స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి చేతుల మీదుగా జిల్లా ఉత్తమ రెవిన్యూ ఇన్స్పెక్టర్ అవార్డు అందుకున్న ఐలాపురం నగేష్

**మీడియా టుడే వలిగొండ ఆగష్టు : 15**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న ఐలాపురం నగేష్ కు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఉత్తమ రెవెన్యూ ఇన్స్పెక్టర్ అవార్డు ను శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ రెవెన్యూ ఇన్స్పెక్టర్ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా అవార్డు అందుకున్న ఆర్ ఐ కి వలిగొండ మండల తహసిల్దార్ జి. దశరథ డిప్యూటీ తాహసిల్దార్ పల్లవి ఆర్ఐ కరుణాకర్ రెడ్డి జూనియర్ అసిస్టెంట్లు వెంకటయ్య వెంకటేశం సుభాష్ అప్సర్ బిక్షపతి కార్యాలయ సిబ్బంది బంధుమిత్రులు శ్రేయోభిలాషులు ఉత్తమ రెవెన్యూ ఇన్స్పెక్టర్ గా అవార్డు అందుకున్న ఐలాపురం నగేష్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# సమానత్వం, సామాజిక న్యాయంతోనే సమగ్ర అభివృద్ధి

**రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**



**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు15)**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నాగర్ కర్నూల్ పట్టణంలోని పోలీస్ పెరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ, జిల్లా ఫారెస్ట్ అధికారి రేవంత్ చంద్ర, ఎఫ్.డి.ఓ చంద్ర ప్రకాష్, అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.చేన్నయ్య, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దేవ సహాయం, రాష్ట్ర ప్రభుత్వం తరఫున ప్రత్యేక అతిథి తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జాతీయ పతాకావిష్కరణ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం అధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏ ఆశయంతో అయితే ఏర్పడిందో ఆ దిశగా మనందరం అందరి ఆశల మేరకు కృషి చేసి స్వేచ్ఛ, సామాజిక న్యాయం పాటించి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తూనే, ఈ రాష్ట్రంలో సృష్టిస్తున్న సంపదను సమానత్వం, సామాజిక న్యాయం ప్రాతిపదికగా సమస్త ప్రజానికానికి పంపిణీ జరగాలనే లక్ష్యంతోనే రాష్ట్ర ప్రభుత్వం పురోగమిస్తూ, సకల జనుల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని అన్నారు.ఈ సందర్భంగా పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన లక్ష్యాల పై ప్రగతి నివేదికను చదివి వినిపించారు.అనంతరం స్వాతంత్ర సమర యోధులు స్వర్గీయ సినిమా శఖరయ్య సతీమణి అంబటి లీలావతిని ఈ సందర్భంగా శాలువా తో సత్కరించారు. నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ద్వారా నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.ముందుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాడూర్ విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శనలో స్వాగతం సుస్వాగతం, స్వతంత్ర భారత దేశ్ అని గీతాలపనకుస్వతంత్ర సమరయోధుల ను కళా రూపంలో ఆవిష్కరించిన విద్యార్థులు, ఆహుతుల హృదయాలను కదిలించేలా భారత స్వతంత్రోత్సవాన్ని కళాత్మకంగా ప్రదర్శించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాడూరు విద్యార్థుల కళాత్మక ప్రదర్శనకు మొదటి బహుమతి లభించింది. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నాగర్ కర్నూల్ విద్యార్థులు తందానే తందానే తందానే, చూశారా ఏ చోటైన ఇలాంటి అందాన్ని పెహల్ గావ్ అందాలు మరియు సైనికుల కష్టాల గురించి అనే కలత్మక ప్రదర్శనను అందించారు.భారత ఆర్మీ జవాన్ల సాహసోపేతమైన చర్యలను తమ వేష భాష నృత్యాలతో ప్రదర్శించి ఆహుతులను కట్టిపడేసిన ప్రదర్శనకు రెండో బహుమతి ప్రధానం చేశారు. నాగర్ కర్నూల్ కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినీలు సమైఖ్య భారతం సమగ్ర భారతం అనే గేయానికి భారతదేశ కళలను ప్రతిభంభించేలా అందించిన నృత్య ప్రదర్శనకు మూడో బహుమతి ప్రధానం చేశారు.కేకే రెడ్డి తెలకపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు,నమో నమో నమో నమో నమో భారవతావని అనే పాటకు నృత్య ప్రదర్శన చేసి ఆహుతులను అలరించారు. కల్వకుర్తి మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు జయహో జయహో జయహో అనే పాటకు నృత్య ప్రదర్శన చేసిన విద్యార్థుల నృత్యం ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి విద్యార్థుల సంస్కృతిక నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి.సంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులు అందరినీ ముఖ్య అతిథి, జిల్లా కలెక్టర్, ఎంపీ, ఎస్పీ ఎమ్మెల్యేలు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, మెమొంటోళ్లను అందజేశారు. సంస్కృతిక కార్యక్రమాలు విజయవంతంగా, దేశభక్తిని చాటిన విద్యార్థుల కళాత్మక ప్రదర్శనలను నిర్వహించేలా చర్యలు తీసుకున్న జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ ను ప్రత్యేక అధికారి జిల్లా కలెక్టర్ ఎంపీ, ఎమ్మెల్యేలు ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులతో మమేకమై ఫోటోలు దిగారు.అదేవిధంగా, వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్సును ముఖ్య అతిథి చిన్నారెడ్డి, ఎంపీ, కలెక్టర్, ఎమ్మెల్యే లతో కలిసి తిలకించారు.ప్రభుత్వ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖలకు చెందిన అధికారులు ఉద్యోగులకు పోలీస్ అధికారులకు ఉద్యోగులకు ఉత్తమ ఉద్యోగ ప్రశంసా పత్రాలు అందజేసారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఆర్ డి ఓ అర్చన, డీఎస్పీలు, జిల్లా అధికారులు, నాగర్ కర్నూల్ మార్కెట్ కమిటి చైర్మన్ రమణారావు, గ్రంథాలయ చైర్మన్, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ప్రభుత్వ శాఖల సిబ్బంది, చిన్నారులు, ప్రజలు, విద్యార్థులు, యువతి,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలు అందించిన కానిస్టేబుల్ కు ప్రతిభ పురస్కారం

**మీడియా టుడే/ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా: కీసర ఆగస్టు 15**

కీసర పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ, పోలీస్ శాఖకు విశేష సేవలు అందిస్తూ, విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పోలీస్ కానిస్టేబుల్ సాయి కృష్ణకు ప్రతి పురస్కారం అందజేయడం జరిగిందని శ్రీ ఆంజనేయులు తెలిపారు.మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ఆవరణలో శనివారం నిర్వహించిన స్వతంత్ర దినోత్సవ వేడుకలలో కలెక్టర్ మను చౌదరి చేతుల మీదుగా మెరిటోరియస్ అవార్డు అందజేశారని ఆయన అన్నారు.కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడం, విధి నిర్వహణలో క్రమశిక్షణ మరియు అంకితభావంతో పనిచేసినందుకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించిందని,పోలీస్ కానిస్టేబుల్ సాయి కృష్ణ తనకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ, ప్రజలతో సత్సంబంధాలు కొనసాగిస్తూ, పోలీస్ శాఖ ప్రతిష్టను మరింత పెంచే విధంగా సేవలు అందిస్తున్నారని, ఆయన చూపిన నిబద్ధత, అంకితభావం, కర్తవ్యపరాయణత మరియు ఉత్తమ పనితీరును గుర్తించిన జిల్లా యంత్రాంగం మెరిటోరియస్ అవార్డుతో సత్కరించిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కీసర పోలీస్ స్టేషన్ అధికారులు




మరియు సిబ్బంది పోలీస్ కానిస్టేబుల్ సాయి కృష్ణను అభినందించారు. ఆయనకు లభించిన ఈ పురస్కారం కీసర పోలీస్ స్టేషన్ సిబ్బందికి మరింత ఉత్సాహాన్ని కలిగించడంతో పాటు, విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచేందుకు ప్రేరణగా నిలుస్తుందని సిఐ తెలిపారు.

# నేతాజీ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.



**మణుగూరు,ఆగస్టు15(మీడియా టుడే):**

నేతాజీ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మణుగూరు నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్టేడియంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.క్లబ్ గౌరవ అధ్యక్షులు నాసిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించగా, అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రావులపల్లి రామమూర్తి మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో అమరవీరులు చేసిన త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కోశాధికారి వడ్డాణం రమేష్, ఉపాధ్యక్షుడు జొన్నలగడ్డ వెంకటేశ్వర్లు, దేశబోయిన తిరుపతిరావు, కొరిమెళ్ల శ్రీనివాస్, గోల్డ్ శంకర్, హేమాద్రి, భద్రు, హత్తిరామ్, ఆర్ఎంపీ శ్రీనివాసరెడ్డి, వాగబోయిన నాగేశ్వరరావు, కంచర్ల మురళి, చింతమల్ల రమేష్, బాబూరావు, సంతోష్, రాంబాబు, సూర మధు, సి.హెచ్. రాము, గుర్రం సృజన్, బోశెట్టి రవి, లాలూ, సాగర్, వినోద్, రంజిత్, అరుణ్ తదితర క్లబ్ సభ్యులు, విద్యార్థులు, స్థానికులు, వాకర్స్ పాల్గొన్నారు.

# రామంతాపూర్ వెంకట సాయి నగర్ కాలనీలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**బాపట్ల కృష్ణమోహన్, మీడియా టుడే, ఆగస్టు 15:**

రామంతాపూర్ వెంకట సాయి నగర్ కాలనీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా, దేశభక్తి వాతావరణంలో నిర్వహించారు. కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై తమ ఐకమత్యాన్ని చాటుకున్నారు. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు విజయేందర్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపిస్తూ దేశభక్తిని చాటుకున్నారు.ఈ సందర్భంగా కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. కాలనీ అభివృద్ధి, ప్రజల సంక్షేమం, ఐక్యత కోసం ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచే భారతదేశ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.ఒకే కుటుంబంలా కాలనీ ప్రజలందరూ కలిసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. దేశం కోసం సేవలందిస్తున్న సైనికులు, పోలీసు సిబ్బంది, ప్రజాసేవకులకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. దేశ ప్రగతిలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని, దేశ సమగ్రతను కాపాడుతూ బాధ్యతాయుతమైన పౌరులుగా ముందుకు సాగాలని కోరారు. అనంతరం కాలనీ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాలనీ గౌరవ సభ్యులు రమేష్ గౌడ్, ఎం. రవికుమార్, గోపాల్ యాదవ్, సర్వ సత్తయ్య యాదవ్, శివ శంకర్, సంజీవ్, కమిటీ సభ్యులు ఆర్. గోవింద్, జి. అశోక్, శ్రీనివాస్ గౌడ్, కే. నవీన్ కుమార్, భూపతి రాములు గౌడ్, డాక్టర్ విద్యాసాగర్, రామకృష్ణ, శివకుమార్, బి. చలపతిరావు, రమేష్ శెట్టి, స్వామి, మాసయ్య, వేణుగోపాల్ రెడ్డి, హరీష్, శేఖర్, సాయికుమార్, ఆంజనేయులు, చంద్రం చారి, సిద్ధు గౌడ్, గణేష్, బాల




కొమరయ్య, వెంకట స్వామి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తహశీల్దార్ కార్యాలయంలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

**మీడియా టుడే అచ్చంపేట (ఆగస్టు 15):**

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సైదులు ముందుగా అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నింగికెగసిన త్రివర్ణ పతాకం సకల



భారతావనిలో ఆనంద సంబరాలను నింపింది. రెపరెపలాడిన మువ్వన్నెల జెండా స్ఫూర్తితో కార్యాలయ ప్రాంగణం దేశభక్తి నినాదాలతో మార్మోగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అచ్చంపేట శాసనసభ్యులు డా. చిక్కుడు వంశీకృష్ణ పాల్గొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ వేడుకల్లో రెవెన్యూ ఉద్యోగులు, సిబ్బంది, పోలీస్ గార్డ్స్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, పాత్రికేయ మిత్రులు, రైతులు, విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుతూ తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగాయి.

# ఐసీడీఎస్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మణుగూరు,ఆగస్టు15(మీడియా టుడే):**
ఐసీడీఎస్ మణుగూరు ప్రాజెక్ట్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సమితి సింగారం గ్రామపంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు, ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, ఐసీడీఎస్ మణుగూరు ప్రాజెక్ట్ అధికారి జయలక్ష్మి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సూపర్వైజర్ గుండి పద్మతో పాటు ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ.

**మీడియా టుడే నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (ఆగస్టు 15):**



నాగర్‌కర్నూల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం ఘనంగా 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీస్ పెరేడ్ గ్రౌండ్లోపోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం జిల్లా ఎస్పీ స్వీకరించారు.అనంతరం స్వాతంత్ర్య ఈ సందర్భంగా సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని పిలుపు ఇచ్చారు దేశ సమైక్యత, అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఎస్పీ సూచించారు.భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని ఎస్పీ వెల్లడించారు.శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు కీలక పాత్ర పోషించాలని సూచించారు.ప్రజలకు మరింత చేరువై పారదర్శక, బాధ్యతాయుత సేవలు అందించాలని,ఎస్పీపోలీసు అధికారులు, సిబ్బంది ప్రజాసేవను ప్రాథమిక బాధ్యతగా భావించాలని అన్నారు.ఈ వేడుకల్లో అదనపు ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు, డీఎస్పీ శ్రీనివాస్,.సీఐ అశోక్ రెడ్డి, ఏవో కృష్ణయ్య, డీసీఆర్బీ ఎస్ఐ రమేష్, ఆర్ఐలు జగన్, రాఘవరావు ఆర్ఎస్ఐ గౌస్ పాషా,ఎస్బీ ఎస్ఐ రామ్‌లాల్,ఎస్పీ సీసీ రాహుల్‌తో పాటు పోలీస్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పైనంపల్లిప్రాథమికవ్యవసాసహకారపరపతిసంఘంకార్యాలయంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**నేలకొండపల్లి ఆగస్టు 15 మీడియా టుడే**



నేలకొండపల్లి మండల పరిధిలోని పైనంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంకార్యాలయ ఆవరణంలో శనివారం80వస్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.సంఘఅధ్యక్షుడుడాక్టర్.నాగుబండిశ్రీనివాసరావుజాతీయ జెండాను ఆవిష్కరించి రైతులకి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లోగ్రామపంచాయతీ సర్పంచ్ కుక్కల నరేష్. మాజీ సొసైటీ చైర్మన్ నల్లాని మల్లికార్జునరావు.గ్రామ కార్యదర్శి నంద నరసింహ. సహకారసంఘ కార్యదర్శి అయినంపూడి నాగేశ్వర రావు గ్రామ పెద్దలు రైతులు సంఘ డైరెక్టర్స్ సంఘ సిబ్బంది. రైతులు పాల్గొన్నారు.

# అజయ్ తండా తండాగ్రామపంచాయతీలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**నేలకొండపల్లి ఆగస్టు 15 మీడియా టుడే ప్రతినిధి**



నేలకొండపల్లి మండల పరిధిలోని అజయ్ తండ గ్రామపంచాయతీ కార్యాలయంలో 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ తేజావత్ శివాజీ ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎం బానోత్ రామారావు,జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమములోఉప సర్పంచ్ పుల్ సింగ్ గ్రామ పంచాయతీ కార్యదర్శి బైరం దినేష్ కుమార్ వార్డు మెంబర్లు శారద,కోటమ్మ, రామ్మోహన్ రావు,రామోజీ, సుశీల,ఆశా వర్కర్ విజయ,స్కూల్ కమిటీ చైర్మన్ సక్కుబాయి,డ్వాక్రా సంఘాల వివో కవిత, గ్రామ పెద్దలు తేజావత్ నరేష్,బానోత్ బాలాజీ,మాలోత్సక్రు,తేజావత్ పుష్ప,బానోత్లక్ష్మణరావు, కిష్టా,సోమిలి,టీపద్మ,టీశాంతి, యువకులు తేజావత్ సైదులు, ప్రేమ్ కుమార్,సాయి, సైదులు, కొండాగోపి, మంచానరేష్గ్రామపంచాయతీ బ్బందిబానోత్నాగేశ్వరరావు, తేజావత్గోపీలుపాల్గొన్నారు.కొరట్లగూడెంగ్రామనివాసి భగీరథ ఆపరేటర్ పాషా అజయ్ తండా స్కూలు పిల్లలకునోటుపుస్తకములు పెన్నులు బహుకరించారు.

# జాతీయజెండానుఎగరవేసిన నేలకొండపల్లి ట్రాన్స్కో ఏ ఈ రవి

**నేలకొండపల్లి ఆగస్టు 15 మీడియా టుడే ప్రతినిధి**



నేలకొండపల్లిమండలప్రైవేటుఎలక్ట్రికల్‌టెక్నీషియన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలోస్వాతంత్రదినోత్సవవేడుకలు ఘనంగానిర్వహిచారు ముందుగా జాతీయ జెండాను నేలకొండపల్లి ట్రాన్స్కో ఏఈ రవి ఆవిష్కరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ.దేశ స్వాతంత్ర్యంకోసం పోరాడిన ఎందరో మహానుభావుల వెలకట్టలేని త్యాగాలను స్మరించుకుంటూ ప్రజలందరికీ స్వాతంత్ర్యదినోత్సవశుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ లైన్ఇన్స్పెక్టర్.రమేష్ బాబు,సత్యనారాయణరెడ్డి ,దావూద్ ,జేఎల్ఎం.ఏ ఎల్ ఎం లు. ప్రైవేటు ఎలక్ట్రీషియన్, టెక్నీషియన్ ఫెడరేషన్ నేలకొండపల్లి మండల అధ్యక్షుడు యస్ .కె ,నాగుల్ మీరా, ప్రధానకార్యదర్శి అమరగాని వీరస్వామి వీసం, శ్రీనివాసరావు,చిట్టా సైదారెడ్డి, గంటల,రాఘవాచారి ,రామారావు.జాఫర్.శంకర్ సింగ్ జాన్పాషా.తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే ప్రజాప్రభుత్వ లక్ష్యం

## తెలంగాణ రైజింగ్--2047 విజన్‌తో రాష్ట్రాన్ని దేశంలో అగ్రగామిగా నిలబెడతాం

### జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 15**



మెదక్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాలు, గనులు, భూగర్భ శాస్త్ర శాఖల మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీ డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమానికి విచ్చేసిన మంత్రికి జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు ప్రత్యేక శాలువాతో మంత్రిని సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, భగత్‌సింగ్, సర్దార్ వల్లభభాయ్ పటేల్ తదితర మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకున్నారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆధ్వర్యంలో రూపొందిన రాజ్యాంగం భారతదేశాన్ని ప్రపంచానికి ఆదర్శంగా నిలిపిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు.తెలంగాణ రైజింగ్--2047 విజన్ ద్వారా రాష్ట్రాన్ని దేశంలోనే కాకుండా ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. అభివృద్ధి, సంక్షేమం, ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో సమగ్ర ప్రగతే ప్రభుత్వ లక్ష్యమన్నారు.

**భూ సమస్యలకు భూ భారతి ద్వారా పరిష్కారం**

భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు భూ భారతి చట్టాన్ని అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. మెదక్ జిల్లాలో రీ-సర్వే ప్రక్రియలో భాగంగా పలు గ్రామాల్లో సర్వే పనులు చేపట్టి, 10 గ్రామాల్లో రీ-సర్వే పూర్తి చేసి, 9(2) నోటీసులు జారీ చేస్తున్నామని చెప్పారు. అభ్యంతరాల పరిష్కారం అనంతరం కొత్త పాస్ పుస్తకాలు అందించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రీ-సర్వేలో మెదక్ జిల్లా రాష్ట్రంలో ముందంజలో ఉండటం గర్వకారణమన్నారు.

**మహిళా సంక్షేమానికి మహాలక్ష్మి పథకం**

మహాలక్ష్మి పథకం ద్వారా మెదక్ జిల్లాలో ఇప్పటివరకు మహిళలు 4.49 కోట్ల సార్లు ఉచిత ఆర్టీసీ ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకున్నారని, దీని ద్వారా మహిళలకు రూ.161.49 కోట్ల మేర లబ్ధి చేకూరిందన్నారు.

**గృహజ్యోతి ద్వారా ఉచిత విద్యుత్**

గృహజ్యోతి పథకం కింద జిల్లాలో 1,29,756 మంది విద్యుత్ వినియోగదారులకు 200 యూనిట్ల లోపు జీరో బిల్లులు జారీ చేశామని తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రభుత్వం జిల్లాలో ఇప్పటివరకు రూ.108.80 కోట్ల సబ్సిడీ అందించిందన్నారు. 2024 జనవరి నుంచి 2026 జూలై వరకు 6,663 బావులకు రూ.49.97 కోట్లతో విద్యుత్ కనెక్షన్లు విడుదల చేశామని వెల్లడించారు.

**రైతు భరోసాతో రైతులకు పెట్టుబడి మద్దతు**

పట్టాదారు పాస్‌బుక్ కలిగిన ప్రతి రైతుకు రైతు భరోసా కింద ఎకరానికి రూ.6,000 చొప్పున పెట్టుబడి మద్దతు అందిస్తున్నామని తెలిపారు. మెదక్ జిల్లాలో వానాకాలం 2026లో 2,66,674 మంది రైతుల ఖాతాల్లో రూ.222.69 కోట్లు జమ చేశామని చెప్పారు.ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా నమోదయ్యే అవకాశం ఉన్నందున వరికి బదులుగా ఆరుతడి పంటలను సాగు చేయాలని ప్రభుత్వం సూచించిందన్నారు. జిల్లాలో 28,933 ఎకరాల్లో కంది, మినుము, పెసర, సోయాబీన్, మక్కజొన్న, ఆముదం, కూరగాయలు, ఆయిల్‌పామ్ తదితర పంటలు సాగు చేసినట్లు తెలిపారు.

**రాజీవ్ ఆరోగ్యశ్రీతో పేదలకు మెరుగైన వైద్యం**

రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ పథకం ద్వారా జిల్లాలో 39,339 మంది పేదలు చికిత్స పొందగా, ప్రభుత్వం రూ.110.84 కోట్లు ఖర్చు చేసిందన్నారు.

**అంగన్‌వాడీల ద్వారా మహిళలు, చిన్నారులకు పోషకాహారం**

జిల్లాలోని 1,076 అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ఆరోగ్యలక్ష్మి పథకం కింద 5,633 మంది గర్భిణీలు, 3,771 మంది బాలింతలు, 6 నెలల నుంచి 3 సంవత్సరాల లోపు 24,954 మంది పిల్లలకు టేక్‌హోమ్ రేషన్ అందిస్తున్నామని తెలిపారు. 3 నుంచి 6 సంవత్సరాల వయస్సు గల 22,979 మంది పిల్లలకు రోజువారీగా గుడ్డు, సంపూర్ణ భోజనం, స్నాక్స్ అందిస్తున్నామన్నారు.అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు 100 శాతం విద్యుత్, తాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు టేబుల్స్, బుక్‌ర్యాక్స్, ప్రీ-స్కూల్ పుస్తకాలు, యూనిఫారాలు అందించామని తెలిపారు.

**రూ.500కే వంటగ్యాస్**

గృహజ్యోతి పథకంలో భాగంగా జిల్లాలో 1.27 లక్షల మంది లబ్ధిదారులకు 8,64,388 గ్యాస్ సిలిండర్లు సరఫరా చేశామని, ఇందుకోసం ప్రభుత్వం రూ.26.14 కోట్లు సబ్సిడీగా ఖర్చు చేసిందన్నారు.ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా జిల్లాలోని 2,42,353 కుటుంబాలకు మూడు నెలలకు సరిపడే 15,033 మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని ఉచితంగా ఒకేసారి పంపిణీ చేశామని తెలిపారు.జనవరి 2025 నుంచి ఇప్పటివరకు 28,582 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు కార్డుల్లో 1,06,448 మంది కొత్త సభ్యులను చేర్చామని వెల్లడించారు.యాసంగి 2025-26లో రైతుల నుంచి 4,25,305 మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని కొనుగోలు చేసి, 1,00,344 మంది రైతులకు రూ.1,116.06 కోట్లు చెల్లించామని తెలిపారు.

**మెదక్‌లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ**

దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని మంత్రి తెలిపారు. మెదక్ జిల్లాలో 2,41,393 మంది రేషన్ కార్డు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందించనున్నట్లు వెల్లడించారు.

**విద్యారంగానికి అధిక ప్రాధాన్యత**

2026-27 విద్యా సంవత్సరంలో జిల్లాలోని 905 ప్రభుత్వ పాఠశాలల్లో 72,896 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు.విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్య అందించేందుకు జిల్లాకు రెండు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ మంజూరయ్యాయని, వీటి నిర్మాణానికి సుమారు రూ.20 కోట్లు వెచ్చిస్తున్నామని చెప్పారు. రామాయంపేటలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ను 20 ఎకరాల్లో సుమారు రూ.200 కోట్లతో, 2,500 మంది విద్యార్థులకు వసతి కల్పించేలా అభివృద్ధి చేస్తున్నామన్నారు.

**ఇందిరమ్మ ఇళ్లతో ప్రతి పేద కుటుంబానికి సొంత గూడు**

సొంత ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి రూ.5 లక్షల సబ్సిడీతో పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మొదటి విడతలో మెదక్ జిల్లాకు రూ.447.75 కోట్లతో 8,955 ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు.ఇప్పటికే 7,382 ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభం కాగా, 4,353 ఇళ్లు నిర్మాణం పూర్తయ్యే దశకు చేరుకున్నాయని చెప్పారు. ఇప్పటివరకు 6,309 మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.169.18 కోట్లు నేరుగా జమ చేశామని వెల్లడించారు.

**వనమహోత్సవం**

జిల్లాలో వనమహోత్సవం కింద ఈ సంవత్సరం 31.95 లక్షల మొక్కలు నాటడం లక్ష్యం కాగా, ఇప్పటివరకు 14.30 లక్షల మొక్కలు నాటినట్లు తెలిపారు.

**మహిళా సంఘాలకు ఆర్థిక ప్రోత్సాహం**

2026-27 ఆర్థిక సంవత్సరంలో బ్యాంక్ లింకేజీ ద్వారా 12,000 సంఘాలకు రూ.610.72 కోట్ల లక్ష్యానికి గాను ఇప్పటివరకు 1,819 సంఘాలకు రూ.145.62 కోట్ల రుణాలు అందించామని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు చిన్నతరహా వ్యాపారాలు ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం తోడ్పడుతోందన్నారు.జిల్లాలోని 391 ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణానికి ఒక్కో భవనానికి రూ.10 లక్షల చొప్పున మొత్తం రూ.39.10 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. 20 మండల సమాఖ్యలకు రూ.7.20 కోట్లతో 20 బస్సులు కొనుగోలు చేసి టీజీఆర్టీసీకి అందించామని చెప్పారు.మెప్మా ద్వారా 134 సంఘాలకు బ్యాంక్ లింకేజీ కింద రూ.18.27 కోట్ల రుణాలు, 854 మహిళా సంఘాలకు రూ.3.09 కోట్ల వడ్డీలేని రుణాలు మంజూరు చేశామని తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కింద 50 వ్యక్తిగత యూనిట్లకు రూ.98 లక్షల రుణాలు అందించామని వెల్లడించారు.

**గ్రామీణాభివృద్ధికి పెద్దపీట**

మెదక్ జిల్లాలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద 1,086 పనులకు రూ.98.51 కోట్లు మంజూరు కాగా, 271 పనులు పూర్తయ్యాయని, మరో 438 పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ఎస్‌డీఎఫ్ కింద 219 అభివృద్ధి పనులు మంజూరు కాగా 42 పనులు పూర్తయ్యాయని చెప్పారు.

**శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు అభినందనలు**

శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, రహదారి ప్రమాదాల నివారణ, మాదకద్రవ్యాలు, సైబర్ నేరాల నియంత్రణకు కృషి చేస్తున్న పోలీసు యంత్రాంగాన్ని మంత్రి అభినందించారు.

**ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక**

ప్రభుత్వ పథకాలు కాగితాలకే పరిమితం కాకుండా ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తీసుకురావాలనే ఉద్దేశంతో "ప్రజాపాలన--ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని 99 రోజుల పాటు నిర్వహించామని తెలిపారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని ఉద్యమంలా నిర్వహించి ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేశారని చెప్పారు.

**పర్యాటక రంగ అభివృద్ధి**

మెదక్ జిల్లాలోని ప్రసిద్ధ ఏడుపాయల వనదుర్గా అమ్మవారి ఆలయంలో వసతి గృహాల ఏర్పాటుకు టూరిజం శాఖ ద్వారా రూ.7 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. మెదక్ పోర్టు పునరుద్ధరణకు రూ.57 లక్షలు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా మెదక్ జిల్లాలో టూరిజం డెవలప్‌మెంట్ కమిటీ ఏర్పాటు చేశామని వెల్లడించారు.

**లబ్ధిదారులకు రూ.3.50 కోట్ల జంబో చెక్కు**

కార్యక్రమం ముగింపులో మెప్మా ఆధ్వర్యంలో రూ.3.50 కోట్ల జంబో చెక్కును లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబాలను ఘనంగా సన్మానించారు.జిల్లా అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల వద్దకు సమర్థవంతంగా తీసుకెళ్తున్న అధికారులు, ఉద్యోగులను మంత్రి అభినందించారు. మెదక్ జిల్లాను అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు సమష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, మెదక్ ఆర్డీవో రమాదేవి, డీఆర్వో అంబదాస్ రాజేశ్వర్, మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు, వైస్ చైర్మన్ దొంతి నరేష్ గౌడ్, డీఎస్పీ ప్రసన్నకుమార్, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పుర ప్రముఖులు, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

# త్రిపురారంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







**త్రిపురారం: ఆగస్టు 15 మీడియా టుడే**
**( నల్లగొండ జిల్లా బ్యూరో )**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని త్రిపురారం మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, గ్రామపంచాయతీలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశభక్తి, జాతీయ సమైక్యతను చాటుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. త్రిపురారం గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సర్పంచ్ బైరం లక్ష్మీ కృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, దేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని సూచించారు. గ్రామాభివృద్ధితో పాటు ప్రజల్లో దేశభక్తి, సామాజిక బాధ్యతలను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.అదేవిధంగా త్రిపురారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీడీవో కుని రెడ్డి విజయ కుమారి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించాలని అన్నారు. ప్రజల సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మహాత్మా గాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ తదితర జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు పాల్గొనగా, వారిని ఎంపీడీవో విజయ కుమారి, తహసీల్దార్ గాజుల ప్రమీల తదితరులు అభినందించారు. విద్యార్థుల ప్రదర్శనను చూసిన అధికారులు వారి ప్రతిభను ప్రశంసిస్తూ చిన్ననాటి నుంచే దేశ చరిత్ర, స్వాతంత్ర్య పోరాటం, జాతీయ నాయకుల సేవల గురించి తెలుసుకోవడం ఎంతో అవసరమని అన్నారు.అలాగే త్రిపురారంలో నిత్య జాతీయ గీతాలాపన కమిటీ ఆధ్వర్యంలో కూడా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కమిటీ సభ్యులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన వీరులను స్మరించుకున్నారు. దేశ సమగ్రత, ఐక్యత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కమిటీ సభ్యులు పిలుపునిచ్చారు .మండలంలోని వివిధ ప్రాంతాల్లో జరిగిన ఈ వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, కమిటీ సభ్యులు, గ్రామస్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జాతీయ జెండా రెపరెపల మధ్య జాతీయ గీతాలాపనతో త్రిపురారం ప్రాంతమంతా దేశభక్తి భావనతో మార్మోగింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాలు ప్రజల్లో దేశభక్తి, జాతీయ సమైక్యత, సామాజిక బాధ్యతలను మరింతగా పెంపొందించేలా సాగాయి.

# సదాశివపురంగ్రామంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు

## జెండాఆవిష్కరించనిగ్రామపంచాయతీసర్పంచ్.పాలపాటి సురేష్

**నేలకొండపల్లి ఆగస్టు 15 మీడియా టుడే ప్రతినిధి**




నేలకొండపల్లి మండల పరిధిలోని సదాశివపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం. 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలుఘనంగా నిర్వహించారు. ముందుగాసదా శివపురంగ్రామపంచాయతీర్పంచ్.పాలపాి సురేష్.తీయజెండాను ఆవిష్కరించారు.కార్యక్రమంలోఉపసర్పంచ్.నాగేలిపుల్లమ్మ.గ్రామపంచాయతీవార్డుసభ్యులుగ్రామపెద్దలు.గ్రామపంచాయతీ కార్యదర్శి. ఇందిరమ్మకమిటీ సభ్యులుదుంపల సుధాకర్. బీమాల కోటేశ్వరరావు.తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ అద్దంకి నరేష్‌కు సేవా పురస్కారం

**మణుగూరు,ఆగస్టు15(మీడియా టుడే):**



మణుగూరు మండల తహసీల్దార్ అద్దంకి నరేష్‌కు ఉత్తమ సేవలకు గుర్తింపుగా సేవా పురస్కారం లభించింది. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట చేతుల మీదుగా ఆయన పురస్కార పత్రాన్ని అందుకున్నారు.రెవెన్యూ అధికారిగా విధులను సమర్థవంతంగా నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చొరవ చూపుతున్నందుకు ఈ పురస్కారం అందజేశారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ రెవెన్యూ సమస్యల పరిష్కారంలో పారదర్శకత, వేగం, నిబద్ధతతో పనిచేసినందుకు ఆయన సేవలను గుర్తించారు.ఈ సందర్భంగా రెవెన్యూ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు అద్దంకి నరేష్‌ను అభినందించారు. ప్రజా సేవలో మరింత అంకితభావంతో పనిచేసి మంచి పేరు సాధించాలని ఆకాంక్షించారు.

# సదాశివపురంగ్రామంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు

## జెండాఆవిష్కరించనిగ్రామపంచాయతీసర్పంచ్.పాలపాటి సురేష్




**నేలకొండపల్లి ఆగస్టు 15 మీడియా టుడే ప్రతినిధి**

నేలకొండపల్లి మండల పరిధిలోని సదాశివపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం. 80వ స్వతంత్ర దినోత్సవ వేడుకలుఘనంగా నిర్వహించారు. ముందుగాసదాశివపురం గామపంచాయతీసర్పంచ్. పాలపాటిసురేష్. తీయజెండాను ఆవిష్కరించారు.కార్యక్రమంలో పసర్పంచ్. నాగేలిపుల్లమ్మ.గ్రామపంచాయతీ వార్డుసభ్యులుగ్రామపెద్దలు.గ్రామపంచాయతీకార్యదర్శి.ఇందిరమ్మకమిటీసభ్యులుదుంపలసుధాకర్.బీమాలకోటేశ్వరరావు.తదితరులు పాల్గొన్నారు.

# అబ్కారీ కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మణుగూరు,ఆగస్టు15(మీడియా టుడే):**



అబ్కారీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అబ్కారీ శాఖ సీఐ రాజిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ప్రారంభించారు.అనంతరం మణుగూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అబ్కారీ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువతలో డ్రగ్స్ దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడంతో పాటు, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలనే ఉద్దేశంతో "డ్రగ్స్,యువత--సమాజంపై వాటి ప్రభావం" అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీ నిర్వహించారు. పోటీలో ప్రతిభ కనబరిచిన విజేతలకు వేడుకల్లో బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అబ్కారీ శాఖ సిబ్బంది, కళాశాల ప్రిన్సిపాల్ సత్యప్రకాష్,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పైనంపల్లిప్రాథమికవ్యవసాసహకారపరపతిసంఘం కార్యాలయంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**నేలకొండపల్లి ఆగస్టు 15 మీడియా టుడే**

నేలకొండపల్లి మండల పరిధిలోని పైనంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంకార్యాలయఆవరణంలో శనివారం80వస్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.సంఘఅధ్యక్షుడుడాక్టర్.నాగుబండిశ్రీనివాసరావుజాతీయ జెండాను ఆవిష్కరించి రైతులకి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ కుక్కల నరేష్. మాజీ సొసైటీ చైర్మన్ నల్లాని మల్లికార్జునరావు.గ్రామ కార్యదర్శి నంద నరసింహ. సహకారసంఘ కార్యదర్శి అయినంపూడి నాగేశ్వర రావు గ్రామ పెద్దలు రైతులు సంఘ డైరెక్టర్స్ సంఘ సిబ్బంది. రైతులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఐక్యతతోనే హక్కుల సాధన

### టిడబ్ల్యూజేఎఫ్ నేతలు -జర్నలిస్టుల హక్కుల కోసం ఐక్య పోరాటం: టిడబ్ల్యూజేఎఫ్

### పటాన్‌చెరు టిడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీకి ఘన సన్మానం




**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 15 :** జర్నలిస్టుల హక్కుల సాధన, సంక్షేమం కోసం ఐక్యంగా పోరాడాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) నాయకులు పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి సంఘటిత ఉద్యమాలే బలమైన మార్గమని వారు పేర్కొన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ పటాన్‌చెరు డివిజన్ నూతన కమిటీ ఎన్నికైన సందర్భంగా బొల్లారంలోని కేఎస్ఎన్ బాంక్వెట్ హాల్‌లో డివిజన్ ఉపాధ్యక్షులు నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. నూతన అధ్యక్షుడు బాదిని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొత్తకొండ సత్యంతో పాటు కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. ఐక్యతతోనే హక్కుల సాధన: ఎల్గోయి ప్రభాకర్ టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్గోయి ప్రభాకర్ మాట్లాడుతూ జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉంటేనే తమ హక్కులను సాధించుకోగలరన్నారు. జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు టిడబ్ల్యూజేఎఫ్ కృషి చేస్తుందని తెలిపారు. వృత్తి గౌరవాన్ని కాపాడుకుంటూ జర్నలిస్టుల సంక్షేమం కోసం సంఘం మరింత బలంగా పనిచేస్తుందన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యదర్శి సీలంకోటి సురేందర్, టిడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ మెంబర్ ఏడుదొడ్ల సుదర్శన్ రెడ్డి, టిడబ్ల్యూజేఎఫ్ డివిజన్ సలహాదారులు వాసుదేవ్ లు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వాలు మరింత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఆరోగ్య బీమా, ప్రమాద బీమా, గృహ స్థలాలు, పెన్షన్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. జర్నలిస్టుల హక్కుల సాధనలో ఐక్యతే ప్రధాన బలమని అన్నారు. అర్హత ఉన్న ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వారి సమస్యలను గుర్తించి పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. జర్నలిస్టుల సంక్షేమ పథకాలను మరింత విస్తరించాలని కోరారు. టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘు మాట్లాడుతూ, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సంఘటిత పోరాటం అవసరమన్నారు. డివిజన్ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు జర్నలిస్టుల సమస్యలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల కృష్ణ మాట్లాడుతూ, పటాన్‌చెరు డివిజన్ నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటి పరిష్కారం కోసం నాయకత్వం చొరవ తీసుకోవాలని సూచించారు. ప్రతి జర్నలిస్టుకు సంఘం అండగా నిలవాలని, ఐక్యతను మరింత బలోపేతం చేయాలని అన్నారు. జర్నలిస్టులకు అందుబాటులో ఉంటాం.నూతన అధ్యక్షుడు బాదిని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొత్తకొండ సత్యం మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన జర్నలిస్టులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్ పరిధిలోని ప్రతి జర్నలిస్టుకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లా, రాష్ట్ర నాయకత్వంతో సమన్వయం చేసుకుంటూ జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం పనిచేస్తామని తెలిపారు.కార్యక్రమ నిర్వాహకులకు ప్రత్యేక అభినందనలు..ఈ అభినందన సభతో పాటు జర్నలిస్టుల ఐక్యత, సంఘ బలోపేతం కోసం కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించిన డివిజన్ ఉపాధ్యక్షులు నర్సింహారెడ్డి, చంద్రశేఖర్, రామకృష్ణలను టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా, రాష్ట్ర కార్యవర్గ నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడంలో వారు చూపిన చొరవ, సమన్వయం అభినందనీయమని పేర్కొన్నారు. జర్నలిస్టులందరినీ ఒకే వేదికపైకి తీసుకువచ్చి సంఘటితంగా ముందుకు తీసుకెళ్లేందుకు చేస్తున్న కృషిని జిల్లా, రాష్ట్ర నాయకత్వం ప్రశంసించింది. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమం లో నాయకులు, సీనియర్ జర్నలిస్టులు, వివిధ పత్రికలు, ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియా ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

# ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సుడా చైర్మన్ పువ్వాళ్ళ,మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు

**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం: పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో.. శనివారం ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఆవిష్కరించగా..టిపిసిసి ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. .రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ఎంతో కృషి చేస్తోందని అన్నారు. ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి.. నిరంతరం ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నారని తెలిపారు. ఏడు నియోజకవర్గాల పరిధిలో పర్యటిస్తూ.. అభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో పలు అంశాలపై ఉభయ జిల్లాల సమస్యలను లేవనెత్తుతూ, కేంద్రమంత్రులను కలిసి విజ్ఞప్తి చేస్తూ..కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు మంజూరయ్యేలా చూస్తున్నారని చెప్పారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా.. ప్రజలంతా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకో వాలని, భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుకుందామని ఈ సందర్భంగా.. నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో..: కాంగ్రెస్ నాయకులు కొప్పుల చంద్రశేఖర్, ప్రతిభా రెడ్డి, పట్టాభి, మియా భాయ్, ఇమామ్, గోనె భుజంగ రెడ్డి, ఎనిగళ్ళ నాగేశ్వరరావు, గడ్డం శ్రీకళా రెడ్డి, మాజీద్, గౌస్, ఉమర్, ఉమా గౌడ్, నరసింహారావు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు, ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# గీతంలో ఉత్సాహంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### ఆకట్టుకున్న కవాతు, సాంస్కృతిక కార్యక్రమాలు



**పటాన్ చెరు ప్రతినిధి, మీడియా టుడే, ఆగస్ట్ 15 :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని గాంధీజీ విగ్రహం వద్ద 80 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం దేశభక్తితో, ఉత్సాహంగా, ఉద్వేగంతో జరుపుకున్నారు. ఈ వేడుకలు దేశానికి, దాని గొప్ప స్వేచ్ఛా వారసత్వానికి ఉత్సాహభరితమైన నివాళిగా విద్యార్థులు, ఉన్నతాధికారులు,అధ్యాపకులు, సిబ్బందిని ఒకచోట చేర్చాయి.'వందేమాతరం' జాతీయ గీతం ఆలపించడంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, 'జన గణ మన' జాతీయ గీతాన్ని ఆలపించారు. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డి.ఎస్. రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సభికులను ఉద్దేశించి ప్రసంగించారు. స్వాతంత్ర్యం తరువాత ఎదుర్కొన్న సవాళ్ల నుంచి భారతదేశం సాధించిన గణనీయమైన పురోగతి, వివిధ రంగాలలో పెరుగుతున్న స్వావలంబన వరకు సాగిన అద్భుతమైన ప్రయాణాన్ని ఆయన ఈ సందర్భంగా వివరించారు. ఆర్థిక స్వాతంత్ర్యం సాధించడం ఒక ముఖ్యమైన జాతీయ లక్ష్యంగా మిగిలి ఉందన్నారు. ఆవిష్కరణలు, పరిశోధనలు, వ్యవస్థాపకత ద్వారా యువతరం తమ వంతు సహకారం అందించాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లి, మరింత బలమైన, ఆర్థికంగా స్వయం సమృద్ధి గల భారతదేశం కోసం కృషిచేయాలని ఆయన విద్యార్థులను కోరారు. ఈ వేడుకలలో క్రమశిక్షణ, అంకితభావం, జాతీయ భావనను ప్రదర్శిస్తూ ఎన్.సి.సి. క్యాడెట్లు, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు, విశ్వవిద్యాలయ భద్రతా సిబ్బంది ఒక లాంఛనప్రాయ కవాతు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా,కళాకృతి స్టూడెంట్స్ క్లబ్ వారి శాస్త్రీయ నృత్య ప్రదర్శన, భద్రతా సిబ్బంది దేశభక్తి గేయాలకు చేసిన నృత్యాలు ఆహూతులను అలరించి, పండుగ వాతావరణాన్ని మరింత పెంచాయి. వేడుకలలో భాగంగా, విశ్వవిద్యాలయానికి అంకితభావంతో సేవలందించిన భద్రతా సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందజేశారు. క్రమశిక్షణ, నాయకత్వం, దేశ సేవ పట్ల నిబద్ధతకు నిదర్శనంగా, ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి. క్యాడెట్ల ర్యాంక్ ప్రదానోత్సవం కూడా జరిగింది. స్టూడెంట్ లైఫ్ బృందం నిర్వహించిన ఈ వేడుకలు అల్పాహారంతో ముగిశాయి. ఈ కార్యక్రమం స్వేచ్ఛ, ఐక్యత, దేశభక్తి, బలమైన భారతదేశ నిర్మాణానికి సామూహిక బాధ్యత వంటి విలువలతో పాల్గొన్నవారిని ఉత్తేజపరిచింది.

# త్రిపురారం గ్రామపంచాయతీకి రూ.70 వేల విలువైన రిఫ్రిజిరేటర్ అందజేత

**త్రిపురారం: ఆగస్టు 15 మీడియా టుడ (నల్గొండ జిల్లా బ్యూరో )**

త్రిపురారం గ్రామ ప్రజలకు అత్యవసర సమయంలో ఉపయోగపడేలా త్రిపురారం గ్రామానికి చెందిన అభిమళ్ళ పరమేశ్వర్ దంపతులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి సుమారు రూ.70 వేల విలువైన రిఫ్రిజిరేటర్‌ను గ్రామపంచాయతీకి విరాళంగా అందజేశారు.గ్రామంలో ఎవరైనా మృతి చెందిన సందర్భంలో మృతదేహాన్ని భద్రపరచేందుకు ఈ రిఫ్రిజిరేటర్‌ను వినియోగించనున్నారు. కుటుంబ సభ్యులు, బంధువులు వివిధ ప్రాంతాల్లో ఉండటం వల్ల మృతదేహాన్ని కొంత సమయం భద్రపరచాల్సిన పరిస్థితుల్లో ఈ సదుపాయం ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని గ్రామస్థులు తెలిపారు.అభిమళ్ళ పరమేశ్వర్ దంపతులు అందజేసిన రిఫ్రిజిరేటర్‌ను త్రిపురారం గ్రామ సర్పంచ్ బైరం లక్ష్మీ కృష్ణ, గ్రామపంచాయతీ సెక్రటరీ రాజేందర్ కుమార్ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది స్వీకరించారు. ఈ సందర్భంగా దాతలను గ్రామపంచాయతీ ప్రతినిధులు అభినందించారు.గ్రామ ప్రజలకు అవసరమైన సమయంలో ఉపయోగపడే విధంగా రిఫ్రిజిరేటర్‌ను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. ఎవరైనా గ్రామస్థులు మృతి చెందినప్పుడు వారి కుటుంబ సభ్యులకు ఈ సదుపాయం అందుబాటులో ఉండటం వల్ల ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు.సొంత ఖర్చుతో రూ.70 వేల విలువైన రిఫ్రిజిరేటర్‌ను గ్రామ ప్రజల కోసం అందజేసిన అభిమళ్ళ పరమేశ్వర్ దంపతుల సేవాభావాన్ని గ్రామస్థులు ప్రశంసించారు. సమాజ అవసరాలను గుర్తించి ఇటువంటి సేవా కార్యక్రమాలకు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు.గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఉపయోగకరమైన సదుపాయాన్ని అందించిన అభిమళ్ళ పరమేశ్వర్ దంపతులకు గ్రామపంచాయతీ ప్రతినిధులు, సిబ్బంది మరియు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.



# పాలకుర్తి నియోజకవర్గం లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### -ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం మీడియా టుడే ఆగష్టు 15:** పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు చేసిన త్యాగాల ఫలితంగానే మనం నేడు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని అన్నారు.వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, పాలకుర్తి నియోజకవర్గ ప్రగతికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఐటీడీఏలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**గిరిజనుల అభివృద్ధికి సమష్టి కృషి కొనసాగాలి: ఐటీడీఏ పీవో బి. రాహుల్**




**భద్రాచలం ,ఆగష్టు 15(మీడియా టుడే)**

భారత స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం లభించిందని, వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ సమగ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం ఐటీడీఏ కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అధికారులకు, సిబ్బందికి, విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ రాజ్యాంగం దేశ ప్రజలకు సమాన హక్కులు, స్వేచ్ఛ, సామాజిక న్యాయం కల్పించిందన్నారు. అల్లూరి సీతారామరాజు, కొమరం భీమ్ వంటి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. భిన్నత్వంలో ఏకత్వం, సామరస్యం, సహనం భారతదేశ ప్రత్యేకతలని పేర్కొన్నారు.

### గిరిజన విద్యకు ప్రాధాన్యం..

ఏజెన్సీ ప్రాంత గిరిజన విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ప్రత్యేక విద్యా ప్రణాళికలు అమలు చేస్తున్నామని తెలిపారు. 'ఉద్దీపకం' వర్క్‌బుక్స్, కెరీర్ గైడెన్స్, టీఎల్ఎం ప్రదర్శనలు, ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ద్వారా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంచుతున్నామని అన్నారు. గిరిజన విద్యార్థులు ఐఐటీ, నిట్ వంటి జాతీయ స్థాయి విద్యాసంస్థల్లో ప్రవేశాలు సాధించడం గర్వకారణమన్నారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు పాఠశాలలు, హాస్టళ్లలో మెడికల్ కిట్లు, ఏఎన్ఎంల సేవలు అందుబాటులో ఉంచుతున్నామని తెలిపారు.

### క్రీడలు, సాహస కార్యక్రమాలు..వైద్య సేవల విస్తరణ.

గిరిజన విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ప్రత్యేక శిక్షణ, ప్రోత్సాహం అందిస్తున్నామని రాహుల్ తెలిపారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన గిరిజన విద్యార్థులు ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించడం ప్రత్యేక విజయమన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో మాతా, శిశు ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో వైద్య శిబిరాలు, మొబైల్ మెడికల్ టీమ్స్, అత్యవసర వైద్య సేవల ద్వారా గిరిజనులకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని అన్నారు. గిరిజన మహిళలకు ఆర్థిక చేయూత..సంస్కృతి, భాష పరిరక్షణకు ప్రాధాన్యంగిరిజన మహిళల స్వయం ఉపాధిని ప్రోత్సహించేందుకు భద్రగిరి మార్ట్ ద్వారా వారి ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేసి, గిరిజన కుటుంబాలు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు, చరిత్రను భవిష్యత్ తరాలకు అందించేందుకు ట్రైబల్ మ్యూజియం అభివృద్ధి, కోయ ఇలవేల్పుల చరిత్రను పుస్తక రూపంలోకి తీసుకురావడం, కోయ భాషకు ప్రోత్సాహం వంటి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఐటీడీఏ ప్రాంగణంలోని ట్రైబల్ మ్యూజియాన్ని ఇప్పటివరకు 2.50 లక్షల మంది సందర్శించడం విశేషమన్నారు. మ్యూజియం అభివృద్ధికి కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ నుంచి రూ.కోటి నిధులు మంజూరయ్యాయని తెలిపారు.

### జాతీయ స్థాయిలో ఐటీడీఏకు గుర్తింపు..

గిరిజన సంక్షేమ పథకాల అమలు, విద్య, ఆరోగ్యం, జీవనోపాధి, సంస్కృతి పరిరక్షణ తదితర రంగాల్లో చేపట్టిన కార్యక్రమాలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించిందని రాహుల్ అన్నారు. ఇది ఐటీడీఏ అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, గిరిజన ప్రజల సమష్టి కృషి ఫలితమని పేర్కొన్నారు. అనంతరం ఐటీడీఏ క్రీడా మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేసి అభినందించారు. గిరిజనులకు సంక్షేమ పథకాలు సకాలంలో అందేలా అంకితభావంతో పనిచేయాలని సూచించారు. వివిధ గిరిజన సంక్షేమ పాఠశాలల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను ఐటీడీఏ పీవో తిలకించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డీసీ ఆనంద్‌కుమార్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ చందన, ఆర్‌సీఓ అరుణకుమారి, ఈఈ మధుకర్, ఏవో సున్నం రాంబాబు, డీఎం జీసీసీ సమ్మయ్య, ఏపీవో పవర్ వేణు, ఉద్యానవన అధికారి ఉదయ్‌కుమార్, ఏడీఎంహెచ్‌వో సైదులు, డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీధర్, ఏటీడీవో రాధమ్మ, ఏసీఎంవో రమేష్, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**యాచారం,ఆగస్టు15(మీడియా టుడే )**

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గ్రామ సర్పంచ్ మస్కు అనిత శరణం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఈ సందర్భంగా సర్పంచ్ సూచించారు. గ్రామాభివృద్ధి, పరిశుభ్రత, ప్రజా సంక్షేమానికి అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ శివకుమార్, ఉప సర్పంచ్ మంగ కృష్ణ, వార్డు సభ్యులు నారిమల్ల శ్రీకాంత్, షేక్ భాష, గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయమే ప్రభుత్వ లక్ష్యం

**ప్రత్యామ్నాయ పంటల సాగుతో రైతులు మెరుగైన ఆదాయాన్ని సాధించాలి**

**80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రసంగించిన ముఖ్య అతిథి డా. పట్నం మహేందర్ రెడ్డి**



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి . శ్రీ రమేష్ రెడ్డి ఆగష్టు 15**

80వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం వనపర్తి జిల్లాలోని ఐ.డి.ఓ.సి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వేడుకలకు తెలంగాణ శాసన మండలి చీఫ్ విప్, శాసన మండలి సభ్యులు పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి స్వాగతం పలికారు. ముఖ్యఅతిథి పోలీస్ శాఖ ద్వారా ఇచ్చిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన లక్ష్యాల పై ప్రగతి నివేదికను చదివి వినిపిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, పాత్రికేయులు, ప్రజలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మెప్మా 45 స్వయం సహాయక సంఘాలకు రూ. 3.75 కోట్ల విలువైన బ్యాంకు లింకేజీ రుణాల చెక్కును అందజేశారు.

### ముఖ్య అతిథి ప్రసంగం:

అహింసను ఆయుధంగా చేసుకుని మహాత్మా గాంధీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. స్వాతంత్ర్యం అనంతరం పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వంలో పేదరికం, అసమానతలు, అంటరానితనం వంటి సామాజిక సమస్యలపై పోరాటానికి పునాది పడిందన్నారు. ప్రజాస్వామ్య పాలనకు బలమైన పునాదులు వేసుకుని దేశం నేడు ప్రపంచంలో శక్తివంతమైన దేశంగా అభివృద్ధి చెందుతోందన్నారు. మన రాజ్యాంగంలో పొందుపర్చినట్లు మన తెలంగాణ ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ, సామాజిక న్యాయం మరియు సమాన అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో 6 గ్యారెంటీలను ప్రకటించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం సృష్టిస్తున్న సంపదను సమానత్వం, సామాజిక న్యాయం ప్రాతిపదికన ప్రజలందరికీ అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే క్రమంలో ఆరు గ్యారంటీలతో పాటు వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు.

### మహిళా శక్తి పథకంతో మహిళలకు ప్రయోజనం

మహిళలను ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో మహాలక్ష్మి పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా వనపర్తి జిల్లాలో ఇప్పటి వరకు దాదాపు 3 కోట్ల 76 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేసి, రూ.156 కోట్ల 76 లక్షల మేర లబ్ధి పొందారని వివరించారు. ఇందిరా మహిళా శక్తి ద్వారా మహిళా సంఘాల ద్వారా 14 బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడం ద్వారా మహిళా సమాఖ్యలకు నెలకు రూ. 19,486 చొప్పున మొత్తం రూ. 2.72 లక్షల ఆదాయం సమకూరుతోందన్నారు. 2026-27 విద్యా సంవత్సరానికి 35,660 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 2 జతల యూనిఫామ్ లను ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు 19,865 యూనిఫామ్ లను కుట్టించి 12,931 మంది విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. మహిళా శక్తి పథకం కింద రూ.500కే వంటగ్యాస్ అందించే కార్యక్రమం ద్వారా జిల్లాలో 85,383 మందికి 5,12,439 సిలిండర్లు పంపిణీ చేసి రూ.15.71 కోట్ల మేర ప్రభుత్వం వ్యయం చేసిందన్నారు. జిల్లాలోని అమరచింత, వనపర్తి మండలాల లో మరియు జిల్లా మహిళా సమాఖ్యలకు "కుసుమ్ ప్రాజెక్టు" ద్వారా సోలార్ పవర్ ప్లాంట్ల నిర్మాణం కొరకు రూ.60 లక్షలు మంజూరు కావడం జరిగిందన్నారు. జిల్లాలో వికసిత్ భారత్- గ్రామీణ ఉపాధి మరియు జీవనోపాధికి హామీ మిషన్ (గ్రామీణ) చట్టం 2025 (ఎదీ-+=ూవీ+) పథకం కింద 51 అంగన్ వాడి భవనాలు మంజూరు కాగా, వాటిలో ఒకటి పూర్తయి మిగతావి పురోగతిలో వున్నాయన్నారు. అదేవిధంగా 24 అంగన్ వాడి కేంద్రాలు మరియు 42 మహిళా సంఘాల భవనాల నిర్మాణం కొరకు రూ.65 లక్షల నిధులు మంజూరయ్యాయన్నారు. జిల్లా మహిళా సమాఖ్య భవన నిర్మాణం రూ.5 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టి పనులు పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా వుందన్నారు.

### వడ్డీ లేని రుణాలు:

జిల్లాలోని 2025-26 సం. కి గాను 9,023 స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని ఋణాలు పథకం క్రింద 7 కోట్ల 72 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా వనపర్తి జిల్లా లోని 5 మునిసిపాలిటీల లో 2023-24 2024-25 సంవత్సరాలకు సంబంధించి 956 సంఘాలకు రూ. 3 కోట్ల 16 లక్షలు వడ్డీ లేని ఋణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు.

### రాజీవ్ ఆరోగ్యశ్రీ:

పేదలకు మెరుగైన వైద్యసేవ, వైద్య సదుపాయాల కల్పన అందించే ఉద్దేశంతో "రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాన్ని" రూ.10 లక్షల వరకు ఉచితవైద్యం పొందేలా పేదలకు అందుబాటులోకి తేవడం జరిగిందని, జనవరి 1, 2026 నుండి ఈ పథకం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 5,847 మందికి 18 కోట్ల 97 లక్షల రూపాయలు ఖర్చు చేసి ఉచిత వైద్య చికిత్సలు అందించడం జరిగిందన్నారు.

### రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం

రైతుల సంక్షేమంలో భాగంగా రూ.2 లక్షల లోపు పంట రుణాలను మాఫీ చేయడం ద్వారా వనపర్తి జిల్లాలో 60,545 మంది రైతులకు రూ.480.91 కోట్ల రుణమాఫీ చేసినట్లు తెలిపారు. రైతు భీమా పథకం ద్వారా 2025-26 సంవత్సరంలో జిల్లాలో 641 మంది రైతులకు రూ.32.05 కోట్లను వారి కుటుంబాలకు అందించామన్నారు. రైతు భరోసా పథకం కింద 2026 వానాకాలం సీజన్‌లో 1,82,768 మంది రైతులకు ఎకరానికి రూ.6 వేల చొప్పున రూ.212.32 కోట్లను వారి ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు.

### ఎల్‌నినో ప్రభావంతో ప్రత్యామ్నాయ పంటలకు ప్రోత్సాహం

ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది లోటు వర్షపాతం నమోదైన నేపథ్యంలో రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటల సాగును ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. మినుములు, కంది, జొన్న, ఆముదం, కూరగాయలు తదితర ఆరుతడి పంటలను సాగు చేసేలా రైతులకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులకు సమావేశాల ద్వారా, కరపత్రాల ద్వారా, పత్రికా ప్రకటనల ద్వారా, కృత్రిమ మేధస్సు (ూ×) ద్వారా విస్తృతంగా ప్రచారం చేసి అవగాహన కల్పించడం జరిగిందన్నారు.

### సన్న వడ్లకు రూ.500 బోనస్

సన్నరకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ.500 ప్రోత్సాహక బోనస్ అందిస్తూ, జిల్లాలో గత యాసంగి సీజన్‌లో 2.45 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో రూ.585.33 కోట్లు జమ చేసినట్లు తెలిపారు. రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం అందించే కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 1,83,568 రేషన్ కార్డుల ద్వారా ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా లో 26,465 కొత్త రేషన్ కార్డుల తో పాటు 1.04 లక్షల మంది అదనపు కుటుంబ సభ్యులను కూడా ఇదివరకే ఉన్న కార్డులలో చేర్చడం జరిగిందన్నారు.

### ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో పురోగతి

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద వనపర్తి జిల్లాలో 5,887 గృహాలు మంజూరు కాగా, ఇప్పటి వరకు 88 శాతం గృహాల నిర్మాణం పూర్తయిందన్నారు. ఈ పథకం కింద జిల్లాలో రూ.121 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జిల్లా తెలంగాణ లో 13 వ స్థానంలో వుందన్నారు. 2వ విడత కింద ఇందిరమ్మ ఇండ్లు నియోజకవర్గానికి 2 వేల ఇండ్లు మంజూరు కాగా మొదటిగా గుడిసెలు లేని తెలంగాణ రాష్ట్రముగ తీర్చిదిద్దుటలో భాగంగా జిల్లాలో 1103 మంది లబ్దిదారులను గుర్తించి వారిలో అర్హులైన 320 మంది లబ్దిదారులకు ఇండ్లు మంజూరు చేయగా వాటిలో 79 ఇండ్లు బేస్ మెంట్ వరకు పూర్తి అయి 24.69% ముందంజలో ఉన్నదని తెలియజేయడానికి సంతోషిస్తున్నానన్నారు. అదేవిధంగా ప్రభుత్వము ప్రతి నియోజకవర్గమునకు పైకప్పు భర్తీ పథకం కింద 500 ఇండ్లు కేటాయించగా నెలాఖరులోగా అర్హులైన వారందరిని గుర్తించి సంబంధిత లబ్దిదారులకు రూ. 2 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు.

### గృహజ్యోతి పథకం

గృహజ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తోంది. వనపర్తి జిల్లాలో ఇప్పటి వరకు 87,763 కుటుంబాలకు 20,97,419 జీరో బిల్లులు జారీచేయడం జరిగింది. ఇప్పటివరకు ప్రభుత్వం రూ.60 కోట్ల 3 లక్షల సబ్సిడి అందచేయడం జరిగిందన్నారు. వనపర్తి జిల్లాలో మొత్తం 466 విద్యుత్ సరఫరా లేని అంగన్వాడి కేంద్రాలకు రూ.58 లక్షల అంచనా వ్యయంతో పనులు పూర్తి చేసి విద్యుత్ సరఫరా కల్పించడం జరిగిందన్నారు. "చేయూత" పథకం ద్వారా వికలాంగులు, వృద్ధులు, వితంతువులు మరియు ఇతర అర్హులైన పేదలకు ప్రతి నెలా పెన్షన్ ఇవ్వడం జరుగుతుంది. వనపర్తి జిల్లాలో 70,863 మందికి నెలకు రూ.17 కోట్ల 43 లక్షలు పెన్షన్ కోసం ఇవ్వడం జరుగుతుందన్నారు.

### విద్య, వైద్య రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యం

వనపర్తి జిల్లాలో రూ.200 కోట్ల అంచనా వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ మంజూరై పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వసతి గృహాలు, పాఠశాల బ్లాకుల నిర్మాణానికి రూ.13.50 కోట్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. జిల్లాలో ప్రాథమిక పాఠశాలల్లో 3 నుండి 5 సంవత్సరాల చిన్నారులకు ఆటల ఆధారిత అభ్యాసం ద్వారా సమగ్ర వికాసం, బాల్య సంరక్షణ మరియు అభ్యాసానికి బలమైన పునాది కల్పించే ఉద్దేశంతో తొలిసారిగా 71 ప్రభుత్వ పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. వనపర్తి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల భవనాల నిర్మాణానికి రూ.47.50 కోట్లు మంజూరై పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. వైద్య రంగంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం వల్ల ప్రజల్లో ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం పెరిగిందన్నారు. వనపర్తి జిల్లా ఆసుపత్రి నిర్మాణానికి రూ.203.95 కోట్లు, పెబ్బేరులో రూ.11.20 కోట్లతో, ఆత్మకూరులో రూ.22 కోట్ల అంచనా వ్యయంతో 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇంటెన్సిఫైడ్ టిబి ముక్త భారత్ అభియాన్ లో భాగంగా ఏఐ టెక్నాలజీ ద్వారా 1,86,705 టీ బీ అనుమానిత కేసులను గుర్తించగా, వారిలో 319 మందిని నోటిఫై చేయడం జరిగిందన్నారు. వీరికి జూ= ద్వారా పోషణ కిట్లు మరియు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. 14 సంవత్సరాలు నిండిన 2, 616 మంది బాలికలకు గర్భాశయ ముఖద్వారం కాన్సర్ నివారణకు హ్పూవ వాక్సినేషన్ ఇచ్చినందుకు మన జిల్లా రాష్ట్ర స్థాయిలో '6' వ ర్యాంకు సాధించిందనన్నారు. 50 పడకల క్రిటికల్ కేర్ యూనిట్ జిల్లా జనరల్ ఆసుపత్రికి మంజూరు అయి ప్రారంభానికి సిద్ధంగా వున్నదన్నారు.

### వన మహోత్సవం, పర్యావరణ పరిరక్షణ

వన మహోత్సవంలో భాగంగా జిల్లాలో 20.60 లక్షల మొక్కలు నాటే లక్ష్యానికి గాను ఇప్పటి వరకు 9.15 లక్షల మొక్కలు నాటినట్లు తెలిపారు. మొక్కల సంరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు.

### రహదారులు మరియు భవనాలు:

జూరాల వద్ద క్రిష్ణ నదిపై వంతెన నిర్మాణం కొరకు సుమారు రూ.121 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో పరిపాలనా అనుమతి పొంది పనులు పురోగతిలో ఉన్నాయన్నారు.

### భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి

రైతుల భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకు భూ భారతి చట్టాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 12,501 దరఖాస్తులు స్వీకరించి, వాటిలో 11,303 దరఖాస్తులను పరిష్కరించినట్లు వెల్లడించారు.

### ప్రజావాణి :

పారదర్శకత, జవాబుదారితనంతో ప్రజలకు సేవలు అందించడంలో భాగంగా ప్రజావాణి కార్యక్రమాన్ని జిల్లా స్థాయి నుండి రెవిన్యూ డివిజన్ స్థాయికి మరియు మండల స్థాయికి విస్తరించడం జరిగిందన్నారు. దీని ద్వారా ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను ప్రతి సోమవారం మండల స్థాయిలో ప్రాసెస్ చేసి ఫిర్యాదులను ప్రజావాణి పోర్టల్ ద్వారా పరిష్కరించడం జరుగుతుందన్నారు.

### ప్రజాపాలన, శాంతిభద్రతలకు ప్రాధాన్యం

ప్రజల ఫిర్యాదులను మండల స్థాయిలో ప్రతి సోమవారం స్వీకరించి పరిష్కరించేలా ప్రజాపాలన కార్యక్రమాన్ని విస్తరించినట్లు తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, జిల్లాలో 1,785 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళల రక్షణ కోసం షీ టీమ్స్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. బాల్య వివాహాల, రోడ్డు ప్రమాదాల నివారణకు గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తోందన్నారు. లోక్ అదాలత్ ద్వారా జిల్లాలో 3,566కు పైగా కేసులు పరిష్కరించి ప్రజలకు త్వరిత న్యాయం అందించినట్లు తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ భవనాల్లోనే కొనసాగాలనే లక్ష్యంతో, వనపర్తి జిల్లా కేంద్రంలో అద్దె భవనంలో కొనసాగుతున్న భరోసా కేంద్రాన్ని జిల్లా ఎస్పీ ప్రత్యేక చొరవతో ఉమెన్ సేఫ్టీవింగ్ మరియు కలెక్టర్ గారి నిధుల ద్వారా పోలీసు పాతనివాస భవనానికి మరమ్మత్తులు చేయించి నూతన హంగులతో తీర్చిదిద్ది భరోసా కేంద్రాన్ని ప్రభుత్వ భవనంలోకి మార్చి సేవలందిస్తున్నారన్నారు. వనపర్తి జిల్లా నాగవరం గ్రామం వద్ద జిల్లా కోర్టు సముదాయం నిర్మాణానికి రూ.81 కోట్లు మంజూరై పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు.

### జిల్లా అభివృద్ధికి అందరి సహకారం అవసరం

వనపర్తి జిల్లా అభివృద్ధిలో భాగస్వాములైన ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు యంత్రాంగం, న్యాయ వ్యవస్థ, పాత్రికేయులు, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు డా. పట్నం మహేందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాలబాలికలకు ఆశీస్సులు అందిస్తూ, ప్రజలందరికీ మరోసారి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులను పలకరించి, స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాలల విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. వివిధ శాఖల్లో ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి ముఖ్య అతిథి చేతుల మీదుగా 138 మందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. మహిళా సంఘాల సభ్యులకు రూ. 3.75 కోట్ల బ్యాంక్ లింకేజీ చెక్కును అందజేశారు. అనంతరం ప్రాంగణంలో వివిధ శాఖల ద్వారా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించి ప్రభుత్వ కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు భీమ్య నాయక్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, వనపర్తి మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## త్యాగధనుల స్ఫూర్తితో ప్రజా సేవలో మరింత అంకితభావంతో పనిచేద్దాం జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్.

**ప్రతి బాధితుడికి న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన బాధ్యత ఎస్పీ**

**జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు**

**పోలీసు సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేసిన ఎస్పీ**

**జిల్లా పోలీసు కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన ఎస్పీ**



**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 15**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలను జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్., ఘనంగా నిర్వహించారు ఎస్పీ ఉదయం 8:45 గంటలకు సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా ఎస్పీ జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుంటూ, వారి త్యాగాలు, స్ఫూర్తి మనందరికీ ఎల్లప్పుడూ ఆదర్శంగా నిలుస్తాయని పేర్కొన్నారు. దేశం స్వాతంత్ర్యం సాధించిన అనంతరం అనేక రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందని ఎస్పీ తెలిపారు. దేశ అభివృద్ధిలో శాంతి భద్రతలు అత్యంత కీలకమని, పోలీసు అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యతతో, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరినీ సమానంగా గౌరవించి, వారి సమస్యలను సానుకూలంగా విని, బాధితులకు న్యాయం అందించేలా పనిచేయాలని ఎస్పీ సూచించారు. ప్రతి బాధితుడికి న్యాయం అందించినప్పుడే మన స్వాతంత్ర్యానికి నిజమైన సార్ధకత లభిస్తుందని పేర్కొన్నారు.భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని, వివిధ భాషలు, మతాలు, సంస్కృతులు ఉన్నప్పటికీ భారతీయులందరూ ఐక్యతతో ముందుకు సాగుతున్నారని ఎస్పీ తెలిపారు పోలీసు విధులు ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ అధికారులు, సిబ్బందికి ఎస్పీ ప్రశంస పత్రాలు అందజేశారుఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, వనపర్తి డీఎస్పీ గిరిబాబు, డీసీఆర్బీ డీఎస్పీ, బాలాజీ నాయక్, జిల్లా పోలీసు కార్యాలయం ఏఓ, సునంద, వనపర్తి సీఐ సుగంధ రత్నం, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూర్ సీఐ, శివకుమార్, సీసీఎస్ సీఐ, అశోక్ కుమార్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, వనపర్తి జిల్లా ఎస్సైలు, ఆర్ఎస్సైలు, మరియు జిల్లా పోలీసు కార్యాలయం అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## నేలకొండపల్లి సబ్ పోస్టాఫీసులో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**నేలకొండపల్లి ఆగస్టు 15 మీడియా టుడే ప్రతినిధి**



మండలంలోనిసబ్‌పోస్టాఫీసులో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను సబ్ పోస్టుమాస్టర్ గుడిపూడి కృష్ణయ్య అధ్యక్షతన ఘనంగానిర్వహించారు.ఈ సందర్భంగా జాతీయజెండానుఆవిష్కరించి, జాతీయ గీతం ఆలపించి, దేశ స్వాతంత్ర్యం కోసంప్రాణత్యాగం చేసినస్వాతంత్ర్యసమరయోధులనుస్మరించుకున్నారు.సబ్ పోస్టుమాస్టర్ గుడిపూడికృష్ణయ్యమాట్లాడుతూప్రజలకు మరింతమెరుగైన,వేగవంతమైన, పారదర్శకమైన తపాలాసేవలనుఅందించేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు.గ్రామీణప్రాంతప్రజలకు తపాలాశాఖ అందిస్తున్న స్పీడ్.పోస్ట్,పొదుపుఖాతాలు,బీమా, పార్సిల్సేవలు,ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ తదితర సేవలనుప్రజలకుమరింతచేరువచేయాలనిఅన్నారు.ఉద్యోగులు అంకితభావం, నిజాయితీ, క్రమశిక్షణతోవిధులునిర్వహించి ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలనిపేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పోస్టల్ అసిస్టెంట్ కనకాచారి, మెయిల్ ఓవర్సీర్ లక్ష్మణ్, బీపీఎంలు గోవిందరావు, మోహనరావు, కృష్ణవేణి, సత్యనారాయణ సింగ్, సత్య నారాయణ, సందీప్, అజయ్, ఏబీపీఎంలు ఓంకారమ్మ, రాకేష్, ప్రణయ్, దీపక్, తిరుమలేశ్, చంద్రశేఖర్, హనుమంతు,సూర్యం,పాషా,పి పోస్టల్ ఏజెంట్లు బద్రి నారాయణ, వేణు, పాఠశాల విద్యార్థులు,సిబ్బందితదితరులు పాల్గొన్నారు.వేడుకల్లో భాగంగా దేశభక్తి నినాదాలు, జాతీయభావాలనుచాటేకార్యక్రమాలతో ఆహ్లాదకరమైన వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్న వారందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## ఉప్పల్--బీరప్పగడ్డకు గర్వకారణం

**ఇక్రం అబ్ ఖాన్‌కు ఇండియన్ పోలీస్ మెడల్**

**- విశిష్ట సేవలకు జాతీయ స్థాయి గుర్తింపు**

**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రతిష్టాత్మక పురస్కారం**

**ఉప్పల్, ఆగస్టు 15(మీడియా టుడే ప్రతినిధి):**



80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్ శాఖలో విశిష్ట సేవలు అందించిన ఉప్పల్--బీరప్పగడ్డకు చెందిన స్టేట్ సీఐ సెల్ ఇంటెలిజెన్స్ అధికారి ఇక్రం అబ్ ఖాన్‌కు ప్రతిష్టాత్మక ఇండియన్ పోలీస్ మెడల్ లభించింది.పోలీస్ విధుల్లో ఆయన చూపిన అంకితభావం, నిబద్ధత, క్రమశిక్షణతో పాటు రాష్ట్ర భద్రతకు అందించిన సేవలను గుర్తిస్తూ ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందజేశారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేరిట జారీ చేసిన ప్రశంసా పత్రంతో ఈ గౌరవాన్ని అందించారు.తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఇక్రం అబ్ ఖాన్ పురస్కారాన్ని స్వీకరించారు. ఉప్పల్--బీరప్పగడ్డకు చెందిన వ్యక్తి జాతీయ స్థాయి గౌరవాన్ని అందుకోవడం స్థానికంగా గర్వకారణంగా నిలిచింది.ఇక్రం అబ్ ఖాన్ సాధించిన ఈ ఘనత యువతకు, పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి స్ఫూర్తిదాయకమని పలువురు పేర్కొన్నారు. దేశ సేవకు గుర్తింపుగా లభించిన ఈ గౌరవం ఉప్పల్--బీరప్పగడ్డకు మరింత పేరు తీసుకువచ్చిందని అభినందించారు.ఈ సందర్భంగా ఇక్రం అబ్ ఖాన్‌కు ఉప్పల్--బీరప్పగడ్డ ప్రజలు, కుటుంబ సభ్యులు, మిత్రులు, సహచరులు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

## శ్రీ చైతన్య లో టెక్నో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జగిత్యాల మీడియా టుడే- ఆగస్టు 15**



జగిత్యాల పట్టణంలోని తెలంగాణ శ్రీ చైతన్య టెక్నో 2 వ బ్రాంచ్ లో ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు పాఠశాల ప్రిన్సిపాల్ సారిక జండా ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రారంభించారు.. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు పోషకులను ఆకట్టుకున్నాయి..ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సారిక మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల వలన ఈరోజు భారత జాతి స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంది అని దేశ స్వాతంత్రం కోసం అలుపెరగకుండా పోరాటం చేసిన ప్రతి ఒక్కరి త్యాగాలను గుర్తుంచుకోవడమే కాకుండా గౌరవించాలని , దానిని ఈనాటి విద్యార్థులు రేపటి భావితరాలకు ఆదర్శంగా ఉంటూ సమాజ అభివృద్ధికి పాటుపడాలని అన్నారు.. ప్రతి విద్యార్థి బాల్యం నుండే క్రమశిక్షణతో కూడిన పద్ధతులను అవలంబించే విధంగా మా పాఠశాల వారిని ప్రేరేపిస్తుందని ఎందుకు సహకరిస్తున్న పాఠశాల పోషకులకు కృతజ్ఞతలు తెలియజేశారు..ఈ కార్యక్రమంలో ఎ . జి.ఎం.రాజు, కోఆర్డినేటర్స్ - నాగరాజు, మమత, ఐ.పి.ఎల్..ఇంచార్జి కిరణ్ మరియు ఉపాధ్యాయులు, తల్లితండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు

## మహేశ్వరం నియోజకవర్గంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మువ్వన్నెల జెండాను ఆవిష్కరించిన ఫ్రాజజ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి**



**బాలాపూర్ (మీడియాటుడే రిపోర్టర్ ) ఆగష్టు 15**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మహేశ్వరం నియోజకవర్గంలోని రామకృష్ణాపురం, చీ= నగర్ డివిజన్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.రామకృష్ణాపురం డివిజన్ పరిధిలోని టెలిఫోన్ కాలనీతో పాటు చీ= నగర్ డివిజన్ పరిధిలోని చీ= నగర్ చౌరస్తాలో నిర్వహించిన వేడుకల్లో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఫ్రాజజ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు.అనంతరం దేప భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయుల సేవలను స్మరించుకోవడంతో పాటు, వారి ఆశయాలను నేటి తరానికి అందించి ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు.దేశ సమగ్ర అభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమాల్లో రామకృష్ణాపురం, చీ= నగర్ డివిజన్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వివిధ విభాగాల ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## కె. వినయ్ కుమార్ రెడ్డికి మెరిటోరియస్ సర్టిఫికెట్

**- 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఘన సత్కారం**

**- జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న చిల్కానగర్ డివిజన్ ఏఈ**



**ఉప్పల్, ఆగస్టు 15(మీడియా టుడే ప్రతినిధి):**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వేడుకల్లో టీజీఎస్‌పీడీసీఎల్ చిల్కానగర్ డివిజన్ ఏఈ కె. వినయ్ కుమార్ రెడ్డికి మెరిటోరియస్ సర్టిఫికెట్ అందజేశారు. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆయన ఈ ప్రశంసా పత్రాన్ని స్వీకరించారు.విధి నిర్వహణలో చూపిన ప్రతిభ, అంకితభావంతో అందించిన సేవలకు గుర్తింపుగా ఈ సర్టిఫికెట్ లభించింది. విద్యుత్ సేవలను సమర్థవంతంగా నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో చూపిన పనితీరుకు ఈ గౌరవం దక్కింది.ఈ సందర్భంగా కె. వినయ్ కుమార్ రెడ్డిని అధికారులు, సహచరులు అభినందించారు. భవిష్యత్తులోనూ మరింత సమర్థవంతంగా సేవలందించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి మాజీ సర్పంచ్ చేయూత

**యాచారం, ఆగస్టు15 (మీడియా టుడే)**



మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన 10వ వార్డు సభ్యుడు పోలే శివకుమార్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. ఈ నేపథ్యంలో తక్కలపల్లి తండా మాజీ సర్పంచ్ రామావత్ జగదీష్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ.11,000 నగదు సహాయంతో పాటు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. కష్టకాలంలో కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని రామావత్ జగదీష్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెన్నెల శేఖర్, ఉప సర్పంచ్ కాలే అనిత రమేష్, వార్డు సభ్యులు సత్యనారాయణ,సంజీవ రెడ్డి,పోలే శివ,కుమార్,రాజు,మాజీ ఉప సర్పంచ్ జగన్,ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ మన దేశ ఐక్యత అభివృద్ధి

**గౌరవం కోసం కలిసి ముందుకు సాగుదాం**

**మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి:ఎస్సై కురుమయ్య**

**వనపర్తి జిల్లా పానగల్ మండలం పోలీస్ కార్యాలయంలో**

**జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎస్సై**




**వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 15**

మహనీయుల సేవలను ఎన్నడు మర్చిపోకుండా స్మరించుకోవాలని, వారి ఆశయాలను నెరవేర్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మండల ఎస్సై కురుమయ్య అన్నారు.శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తన పోలీస్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి ఎస్సై గౌరవ వందనం చేశారు.ఈ సందర్భంగా ఎస్సై కురుమయ్య మాట్లాడుతూ.. మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని దేశాభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అంకితభావంతో కృషి చేయాలని సూచించారు.పోలీస్ సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. మండలంలో ఇలాంటి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చేస్తాను అని పేర్కొన్నారు.విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, భవిష్యత్తులో దేశానికి మంచి పౌరులుగా ఎదగాలని ఎస్సై ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జెండా ఆవిష్కరించిన జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్య**



జగిత్యాల మీడియా టుడే- ఆగస్టు 15

జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గాజంగి నందయ్య 80 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాక ఆవిష్కరణ చేసి రాష్ట్ర ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశ స్వాతంత్రం కోసం పోరాడిందని ఈరోజు భారతజాతి స్వేచ్ఛ వాయువులు పిలుచుకుంటుందంటే దాని వెనుక కాంగ్రెస్ పార్టీ కృషి ఉందని ఎందరో కాంగ్రెస్ నాయకులు తమ జీవితాలను త్యాగం చేసి భారతజాతికి దాస్య విముక్తి కల్పించాలని ఆయన అన్నారు..

**పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు..**

జగిత్యాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్ చౌరస్తా వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త మోహన్ ముఖ్య అతిథిగా పాల్గొన్న జగిత్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి. నందయ్య కార్యక్రమం లో పీసీసీ సభ్యులు మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,పీసీసీ సెక్రటరీ బండ శంకర్, పీసీసీ సేవాదళ్ సెక్రటరీ ముకేష్ ఖన్నా, అతీఅ సెల్ చాంద్ పాషా, మైనారిటీ కాంగ్రెస్ అధ్యక్షులు మన్సూర్, యూత్ కాంగ్రెస్ బీరం రాజేష్, బాలుస సాయి,డీసీసీ సెక్రటరీ పులి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జగిత్యాల సువిద్య స్మార్ట్ స్కూల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**




**జగిత్యాల మీడియా టుడే- ఆగస్టు 15**

జగిత్యాల పట్టణంలోని సువిద్య స్మార్ట్ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపాల్ సుమేశ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, విద్యార్థులు, ఉపాధ్యాయులు జాతీయ గీతాన్ని ఆలపిస్తూ జెండాకు వందనం చేశారు. స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో విద్యార్థులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సాంప్రదాయ దుస్తుల్లో ఉపాధ్యాయులు, వివిధ నృత్య ప్రదర్శనలకు అనుగుణంగా అలంకరించిన చిన్నారులు వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సుమేశ్ మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే మనం నేడు స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని గుర్తు చేశారు.అనంతరం విద్యార్థులు దేశభక్తి ప్రసంగాలు, నృత్య ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి భోజనం చేశారు. అలాగే నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. దీంతో సువిద్య స్మార్ట్ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో ముగిశాయి.

## పాఠశాల అభివృద్ధికి నావంతు సహకారం అందిస్తా: అడెల్లి సర్పంచ్

**- విద్యార్థులకు ఉచితంగా 'సివిల్ డ్రెస్' పంపిణీ హామీ**

**- సొంత నిధులతో విలేజ్ వాలంటీర్ నియామకం**



**మీడియా టుడే ఆగస్టు 15 సారంగాపూర్ :**

అడెల్లి గ్రామంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సర్పంచ్ డి. సాయన్న మాట్లాడారు.?పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం మరియు విద్యా ప్రమాణాలు పెంచేందుకు తన సొంత నిధులతో విలేజ్ వాలంటీర్‌ను ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ వెల్లడించారు. అంతేకాకుండా, పాఠశాల విద్యార్థులందరికీ త్వరలోనే ఉచితంగా 'సివిల్ డ్రెస్' పంపిణీ చేస్తానని సభాముఖంగా హామీ ఇచ్చారు. చిన్నారుల నృత్యాలు, ఉపన్యాసాలు, ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామాభివృద్ధికి గ్రామ ప్రజలు, ముఖ్యంగా యువత పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. ఊరి పురోగతికి మరియు గ్రామ అవసరాలకు సంబంధించి తన వంతుగా ఎల్లప్పుడూ అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తానని స్పష్టం చేశారు. విద్య, పరిశుభ్రత, మరియు మౌలిక వసతుల కల్పనలో గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జ్ఞానేశ్వర్ పంచాయతీ కార్యదర్శి రజిత, పాఠశాల ఉపాధ్యాయులు పవన్ కుమార్, గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

మీడియా టుడే
ఆదివారం, ఆగస్టు 16, 2026

## బ్యాంక్ కాలనీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఇర్షాద్ ఖాన్

- స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి: ఇర్షాద్ ఖాన్



ఉప్పల్, ఆగస్టు 15(మీడియా టుడే ప్రతినిధి): బీరప్పగడ్డ డివిజన్‌లోని బ్యాంక్ కాలనీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కాలనీ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ మాట్లాడుతూ.. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. వారి త్యాగాలను స్మరించుకోవడంతో పాటు వారి ఆశయాలను ఆచరణలో పెట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.దేశ ఐక్యత, సోదరభావం, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత దేశ భవిష్యత్తు కోసం బాధ్యతాయుతంగా ముందుకు సాగాలని సూచించారు.కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ఎం.డి. గఫూర్, ఉపాధ్యక్షుడు జె. రమేష్ గౌడ్, జనరల్ సెక్రటరీ, టీపీసీసీ ఎస్సీ సెల్ సెక్రటరీ సందీప్ భూషణ్, కోశాధికారి శేఖర్ మోరే, ఎగ్జిక్యూటివ్ సభ్యులు టి. మనోజ్ కుమార్, ఎస్. వినోద్ కుమార్, కె. విజయ్ కుమార్, వి. వెంకటేశ్వర్లు, రాజమణి, కాలనీ సభ్యులు ఎం.డి. మానన్, రిజ్వాన్, హసన్, విష్ణు కుమార్, నరేష్, రోహిత్, పవన్ తదితరులతో పాటు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు డా. అద్ల అంజయ్య, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## గరిడేపల్లి మండలంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు



?గరిడేపల్లి, మీడియా టుడేఆగస్ట్ 15:
గరిడేపల్లి మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య వేడుకలు అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి.?మండలంలోని 33 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు, కార్యదర్శులు మరియు గ్రామ ప్రజలు జాతీయ జెండాలను ఆవిష్కరించి ఘనంగా నివాళులర్పించారు.?అలాగే, గరిడేపల్లి మండల కేంద్రంలోని ప్రధాన ప్రభుత్వ కార్యాలయాలన్నింటిలోనూ వేడుకలు జోరుగా సాగాయి:?మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయం ?తహసీల్దార్ కార్యాలయం ?వెలుగు / సంఘం బంధం కార్యాలయం?ప్రభుత్వ ఆసుపత్రి ?పశు వైద్యశాల ?మండల విద్యాశాఖ అధికారి కార్యాలయం ?ఈ కార్యాలయాలన్నింటిలోనూ అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది జాతీయ జెండాను ఆవిష్కరించి, మహావీరుల త్యాగాలను స్మరించుకున్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గీతాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

## బట్టిచేతులమీదుగాఉత్తమ అధికారి అవార్డుఅందుకున్న ఎంపీడీవో ఎర్రయ్య



నేలకొండపల్లి ఆగస్టు 15 మీడియా టుడే ప్రతినిధి
నేలకొండపల్లి మండలం లోని, అన్ని గ్రామాలలోప్రభుత్వ పథకాలుఅమలుతీరులో, శ్రద్ధవహించి,ప్రభుత్వపథకాలనుప్రతిపేదవాడి అందేవిధంగా, కృషి చేసినందుకు గాను ఉత్తమ అధికారి అవార్డుకు ప్రభుత్వం ఎంపిక చేసింది. అవార్డును శనివారం ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క చేతులమీదుగా ఎంపీడీవో ఎర్రయ్య అందుకున్నారు.

## కొడకండ్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్



జనగామ జిల్లా కొడకండ్ల మీడియా టుడే ఆగస్టు15 :
మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గ్రామ సర్పంచ్ దూలం మమత సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఈ సందర్భంగా సర్పంచ్ సూచించారు. గ్రామాభివృద్ధి, పరిశుభ్రత, ప్రజా సంక్షేమానికి అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎండి షన్ను, గ్రామ సెక్రటరీ ఉదత ఆంజనేయులు , వార్డు సభ్యులు , గ్రామపంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం పేదలు, బడుగు, బలహీన వర్గాల

# సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోంది

శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ డా. పట్నం మహేందర్ రెడ్డి

**6 గ్యారంటీల అమలుతో పాటు అర్హులైన పేద కుటుంబాలకు సన్న బియ్యం పంపిణీ : శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ డా. పట్నం మహేందర్ రెడ్డి**

**అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు: శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ డా. పట్నం మహేందర్ రెడ్డి**

**వనపర్తి జిల్లా ఐడిఓసిలో స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియ ప్రారంభం**

**జిల్లాలో 1,83,013 స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ**

వనపర్తి జిల్లా మీడియా టుడే ప్రతినిధి సి రమేష్ రెడ్డి ఆగస్టు 15
వనపర్తి జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా స్థాయిలో స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. శాసనమండలి ప్రభుత్వ చీఫ్ విప్ డా. పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి చేతుల మీదుగా పలువురు లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుతో పాటు అర్హులైన పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను అందిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందిస్తున్నామని తెలిపారు. వనపర్తి జిల్లాలోని 15 మండలాలు, 5 మున్సిపాలిటీల పరిధిలో మొత్తం 1,83,013 స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో కొత్తగా 26,465 రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందిస్తున్నామని చెప్పారు. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలకు సంబంధించిన సన్నబియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. వనపర్తి నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి చేస్తున్న కృషిని చీఫ్ విప్ ప్రశంసించారు. ఇప్పటికే నియోజకవర్గ అభివృద్ధి కోసం సుమారు రూ.2 వేల కోట్ల నిధులు మంజూరు చేయించి పలు అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. జిల్లా అభివృద్ధికి కలెక్టర్ ఆదర్శ్ సురభి కూడా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.

**ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**

ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. సంగారెడ్డి జిల్లాలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి కార్యక్రమం ప్రారంభం కాగా, వనపర్తిలో జిల్లా స్థాయిలో ముఖ్య అతిథి పట్నం మహేందర్ రెడ్డి చేతుల మీదుగా కార్యక్రమాన్ని ప్రారంభించుకోవడం సంతోషకరమన్నారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిందన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి పేదలకు అండగా నిలిచిందన్నారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు జారీ చేయడంతో పాటు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు.రైతులకు రూ.2 లక్షల లోపు పంట రుణాలను మాఫీ చేయడంతో పాటు రైతు భరోసా అందిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వనపర్తి జిల్లాలో 1.83 లక్షల స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళా సంఘాలకు బస్సులు అందించి వాటిని ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడం ద్వారా మహిళలకు ఆదాయ మార్గాలను కల్పిస్తున్నామని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం మొదటి విడతలో నియోజకవర్గానికి 3,500 ఇళ్లు, రెండో విడతలో మరో 2,000 ఇళ్లు మంజూరైనట్లు తెలిపారు. వనపర్తి నియోజకవర్గంలో గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేసి గుడిసెలు లేని వనపర్తిని నిర్మించడమే లక్ష్యమన్నారు.వనపర్తిలో రూ.200 కోట్ల అంచనా వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, ఐటీ టవర్, ఇందిరా మహిళా శక్తి భవనం మంజూరైనట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చదివిన పాఠశాల, కళాశాల అభివృద్ధికి సుమారు రూ.50 కోట్లతో పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. వనపర్తి, పెబ్బేరు మున్సిపాలిటీల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, వనపర్తిలో నూతన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ నిర్మాణం కూడా చేపట్టనున్నట్లు తెలిపారు.వనపర్తి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా స్మార్ట్ రేషన్ కార్డులు అందుకోబోతున్న 1.14 కోట్ల మంది లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.



**స్మార్ట్ రేషన్ కార్డుతో మరిన్ని వివరాలు తెలుసుకునే అవకాశం: కలెక్టర్**

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వనపర్తిలో జిల్లా స్థాయి కార్యక్రమాన్ని ప్రారంభించుకుని, అనంతరం ఆయా మండలాల్లో కార్డుల పంపిణీ కొనసాగుతుందని చెప్పారు.జిల్లావ్యాప్తంగా 1,83,013 మంది లబ్ధిదారులకు స్మార్ట్ డిజిటల్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుపై ఉన్న బార్‌కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా రేషన్ షాపు వివరాలు, లబ్ధిదారులకు అందే రేషన్ వివరాలతో పాటు ఇతర సంబంధిత సమాచారాన్ని తెలుసుకునే అవకాశం ఉంటుందని కలెక్టర్ వివరించారు.అర్హులైన లబ్ధిదారులకు రేషన్ కార్డులు సకాలంలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ వినోద్ కుమార్, పౌరసరఫరాల డిఎం ఆంజనేయులు, వనపర్తి మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, సంబంధిత ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, పౌరసరఫరాల శాఖ అధికారులు, లబ్ధిదారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## 10వ తరగతి పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతి అందజేసిన : ఏలే చంద్రశేఖర్

మీడియా టుడే వలిగొండ ఆగస్టు : 15
యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. మార్చి 2026 సంవత్సరంలో పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి విద్యార్థులకు గోకారం గ్రామవాసి ప్రముఖ పారిశ్రామికవేత్త భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలే చంద్రశేఖర్ నగదు బహుమతిని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు చదువు పట్ల శ్రద్ధ చూపుతూ నిరంతరం శ్రమించి చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచి గ్రామానికి పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆయన ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో శ్రద్ధగా చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచినచో రాబోయే సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు ఇదే విధంగా నగదు బహుమతి అందజేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. విద్యార్థినీ విద్యార్థులకు 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ మల్లేష్ దానయ్య రాము కృష్ణ శ్రీశైలం భాషయ్య వినోద్ రెడ్డి విద్యార్థిని విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## జిల్లా కలెక్టర్ అదేశానుసారం చేయూత పింఛన్లలలో భాగంగా హాలియా మున్సిపాలిటీ కమిషనర్ సమావేశం



15-08-26 హాలియా టౌన్, నల్లగొండ జిల్లా, మీడియా టుడే రిపోర్టర్
జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం చేయూత పింఛన్ల లో భాగంగా కౌన్సిలర్లతో మరియు కో ఆప్షన్ సభ్యులు,వార్డు అధికారులతో సమావేశం ఏర్పాటు చేసిన హాలియా మున్సిపల్ కమిషనర్ కె. రవీందర్ రెడ్డిబట్టి సమావేశంలో కమిషనర్ గారు మాట్లాడుతూ వితంతు, వికలాంగులు, ఒంటరి మహిళలు,గీత కార్మికులు, చేనేత కార్మికులు, డయాలసిస్ పేషెంట్లు,ఫైలేరియా వ్యాధిగ్రస్తులు అందరూ ఎవరైనా అర్హులు ఉన్నవారు ఉంటే దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు.ఇదివరకు దరఖాస్తు చేసుకున్న వారు కూడా మరల ఇప్పుడు ప్రభుత్వం వారు కొత్త దరఖాస్తు ఫారం విడుదల చేశారు. కాబట్టి చేయూత పింఛన్కు కొత్త దరఖాస్తు ఫారం ను పూరించి అన్ని కొత్త డాక్యుమెంట్స్ ఈనెల 31.08.2026 వరకు ఇవ్వగలరని తెలియజేశారు. ఇట్టి దరఖాస్తుల స్వీకరణ కోసం మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.అనంతరం మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి గారు మాట్లాడుతూ నిజమైన లబ్ధిదారులకు చేయూత పింఛన్లు అందే విధంగా చూడాలని వార్డు అధికారులను ఆదేశించారు. గీత కార్మికులు అయితే ప్రొహిబిషన్ & ఎక్సైజ్ డిపార్ట్మెంట్ వారు జారీ చేసిన గుర్తింపు కార్డును జత చేయాలి,చేనేత కార్మికులు అయితే హ్యాండ్లూమ్ & టెక్స్టైల్ డిపార్ట్మెంట్ వారు జారీచేసిన గుర్తింపు కార్డును దరఖాస్తుల వెంట జత చేయించాలని అధికారులకు సూచించారు.ఇట్టి సమావేశంలో వైస్ చైర్మన్ గౌని రాజా రమేష్ యాదవ్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వార్డు అధికారులు పాల్గొనడం జరిగింది.

# ఉత్తమ 108 పైలెట్ గా అక్బర్

మహబూబ్‌నగర్. ఆగస్టు 15(మీడియా టుడే):- మహబూబ్‌నగర్ జిల్లా గండీడ్ మండలం కేంద్రంలోని 108 ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు అత్యవసర సమయంలో విధులు నిర్వహించి ఎంతో మంది ప్రాణాలను కాపాడడంలో తమ కృషిని గుర్తించి జిల్లా కలెక్టర్ ఉత్తమ 108 పైలట్ గా అక్బర్ ను ప్రభుత్వం ఉత్తమ ప్రజాసేవను గుర్తించి కలెక్టర్ కుష్బూ గుప్త గారి చేతుల మీదుగా పరేడ్ గ్రౌండ్లో ప్రశంస పత్రం అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల సర్పంచులు మరియు గ్రామ యువజన సంఘ సభ్యులు మాట్లాడుతూ వారు చేసిన సేవలను ప్రభుత్వం గుర్తించడం ఎంతో అభినందనమని వారి కొనియాడారు.



## గ్రానైట్స్, ట్రేడర్స్ మార్కర్స్ అసోసియేషన్ ఆఫీసులో ఘనంగా జరిగిన త్రివర్ణ పతాక పండుగ



**మీడియా టుడే ఖమ్మం ఆర్సి**

ఖమ్మం : 80 స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ది ఖమ్మం గ్రానైట్ అండ్ ట్రేడర్స్ మార్కర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ఈ జెండా ను అధ్యక్షుడు కిషన్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులతోపాటు ఖమ్మం గ్రానైట్ క్వారీ లారీ యజమానుల సంఘం సభ్యులు పాల్గొని జండా వందన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఖమ్మం గ్రానైట్ యూనియన్ కి సేవలందిస్తున్న గౌరవ సలహాదారు నరేందర్ గౌరవ అధ్యక్షుడు వెంపటి ఉపేందర్ ను సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జానీ, వైస్ ప్రెసిడెంట్ పాషా, మరో వైస్ ప్రెసిడెంట్ గిరి, వైస్ ప్రెసిడెంట్ భద్రం , జాయింట్ సెక్రటరీ నరసరావు , జాయింట్ సెక్రెటరీ టు హనుమంతు. ఈసీ మెంబర్ వెంకటేష్ రమేష్ , రఘు , మూర్తి , క్వారీ లారీ యూనియన్ అధ్యక్షుడు బండారి మధు,వైస్ ప్రెసిడెంట్ కుంట శీను,సెక్రటరీ చింతల ఉపేందర్ మిగతా సభ్యులు పాల్గొన్నారు.

## జాబితాపూర్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జెండా వందనం

**జగిత్యాల రూరల్ మీడియా టుడే- ఆగస్టు 15**



జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నక్క సతీష్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండాకు వందనం చేసి దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోనిశెట్టి మహేష్, ఉప సర్పంచ్ మారిశెట్టి లక్ష్మణ్, మాజీ సర్పంచ్ అంకం మమత సతీష్,, వార్డు సభ్యులు బతిని నవీన ప్రశాంత్,శెట్టి లక్ష్మీ రవీందర్, గర్వందుల్లా కళ్యాణి జలంధర్, జోగం రవీందర్, సంధ్య రాజు, మోటార్ సతీష్, సట్టా నరసయ్య, రాయమల్లు, గంగారం, బండారి సంజీవ్, కందుల లాస్య శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ సంఘ నాయకులు గంగ నరసయ్య, గంగారం, బొమ్మన రాజు, నక్క వినోద్, దొనకొండ అశోక్, నీలం శేఖర్, గంగాధర మురళితో పాటు జై భీమ్ అభిమానులు నక్క చక్రి, నక్క అజయ్, చందు, సాయికుమార్, కొత్తూరు తిరుపతి తదితరులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

## నాగార్జునసాగర్ నియోజకవర్గంలో జండా వేసిన ఎమ్మెల్యే జై వీరారెడ్డి



**నాగార్జునసాగర్, నల్లగొండ జిల్లా, మీడియా టుడే రిపోర్టర్**

15-08-26 రోజున నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని,నందికొండ మున్సిపాలిటీ కార్యాలయం నందు"80వ స్వాతంత్ర్య దినోత్సవ"వేడుకను పురస్కరించుకొని పట్టణ ప్రజలు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు,సోషల్ మీడియా సభ్యులు,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా,యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు,మున్సిపాలిటీ అధికారులు,కో ఆప్షన్ నెంబర్స్,మున్సిపాలిటీ కౌన్సిలర్లు,వైస్ చైర్మన్,మున్సిపాలిటీ చైర్మన్ మరియు పట్టణ నాయకులతో పాటు కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన స్థానిక శాసనసభ్యులు గౌరవ శ్రీ కుందూరు జయవీర్ రెడ్డి గారు, ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు మొత్తం ఈ స్వాతంత్ర దినోత్సవాన్ని పండుగలాగా జరుపుకోవాలని, రాష్ట్రం సస్యశ్యామలంగా విరజిల్లాలని ఏటువంటి కరువు కాటకాలు లేకుండా సుభిక్షంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని ఆయన మీడియా సమావేశంలో మాట్లాడినారు.

## జాబితాపూర్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జెండా వందనం

**జగిత్యాల రూరల్ మీడియా టుడే -ఆగస్టు 15**



జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నక్క సతీష్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండాకు వందనం చేసి దేశభక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోనిశెట్టి మహేష్, ఉప సర్పంచ్ మారిశెట్టి లక్ష్మణ్, మాజీ సర్పంచ్ అంకం మమత సతీష్,, వార్డు సభ్యులు బతిని నవీన ప్రశాంత్,శెట్టి లక్ష్మీ రవీందర్, గర్వందుల్లా కళ్యాణి జలంధర్, జోగం రవీందర్, సంధ్య రాజు, మోటార్ సతీష్, సట్టా నరసయ్య, రాయమల్లు, గంగారం, బండారి సంజీవ్, కందుల లాస్య శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ సంఘ నాయకులు గంగ నరసయ్య, గంగారం, బొమ్మన రాజు, నక్క వినోద్, దొనకొండ అశోక్, నీలం శేఖర్, గంగాధర మురళితో పాటు జై భీమ్ అభిమానులు నక్క చక్రి, నక్క అజయ్, చందు, సాయికుమార్, కొత్తూరు తిరుపతి తదితరులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

# వెల్దుర్తి మండల కేంద్రంలోనే తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు చేయాలి



**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 15:**

వెల్దుర్తి మండలానికి మంజూరైన తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను మండల కేంద్రంలోనే ఏర్పాటు చేయాలని కోరుతూ వెల్దుర్తి గ్రామస్తులు, నాయకులు శనివారం రాష్ట్ర గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామికి వినతిపత్రం సమర్పించారు. వెల్దుర్తి మీదుగా సంగారెడ్డికి వెళ్తున్న మంత్రి వివేక్ వెంకటస్వామిని వెల్దుర్తి వద్ద నాయకులు కలిసి తమ సమస్యను వివరించారు. తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను మండల కేంద్రంలో కాకుండా మండల పరిధిలోని మరో గ్రామానికి తరలించే ప్రయత్నం జరుగుతోందని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మండల కేంద్రంలో పాఠశాల ఏర్పాటు చేయకపోతే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని తెలిపారు. ముఖ్యంగా నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులో ఉండాలంటే తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను మండల కేంద్రంలోనే ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామస్తుల విజ్ఞప్తికి మంత్రి వివేక్ వెంకటస్వామి సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను మండల కేంద్రంలోనే ఏర్పాటు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరుతూ మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావును కూడా వెల్దుర్తి నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించారు. పాఠశాలను ఇతర గ్రామానికి తరలిస్తే మండల కేంద్రం పరిధిలోని విద్యార్థులకు నష్టం కలుగుతుందని, పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో పాఠశాలను మండల కేంద్రంలోనే ఏర్పాటు చేయాలని కోరారు. ఈ విషయంలో తమకు మద్దతుగా నిలిచి, తెలంగాణ పబ్లిక్ స్కూల్‌ను వెల్దుర్తి మండల కేంద్రంలోనే ఏర్పాటు చేసేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని మాజీ మంత్రి హరీశ్‌రావును నాయకులు విజ్ఞప్తి చేశారు.

### ప్రాణాపాయంలో ప్రాణదాతగా నిలిచిన 108 ఈ ఎం టి కర్ణాకర్

# పైలట్ అమర్‌కు తెలంగాణ స్టేట్ సావియర్ అవార్డులు

**108 సీఓ సుధాకర్, సురేష్ బట్టి ఐ ఆర్ ఎస్ చేతుల మీదుగా సేవియర్ అవార్డుల ప్రదానం**

**సిబ్బంది ని అభినంధించిన ప్రోగ్రామ్ మేనేజర్ పాటి శివకుమార్, జిల్లా మేనేజర్ భరత్**

**నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి ఆగస్టు 15(మీడియా టుడే న్యూస్ )**

అత్యవసర సమయంలో ప్రమాద బాధితుడికి సమర్థవంతమైన ప్రీ-హాస్పిటల్ వైద్యం అందించి ప్రాణాలను కాపాడిన 108 అత్యవసర సేవల సిబ్బంది ఈ ఎం టి జక్కని కర్ణాకర్ , పైలట్ అమర్‌కు తెలంగాణ స్టేట్ 108 సేవియర్ అవార్డులు లభించాయి. ఏప్రిల్ 2026లో వరంగల్ జిల్లాలో నాలుగు చక్రాల వాహనం బోల్తాపడిన రోడ్డు ప్రమాదంలో బాధితుడికి అత్యవసర వైద్య సేవలు అందించడంలో ఈ ఎం టి కర్ణాకర్ కీలకంగా వ్యవహరించారు. ప్రమాద స్థలానికి చేరుకున్న అనంతరం పరిస్థితిని అంచనా వేసి, అవసరమైన ప్రీ-హాస్పిటల్ కేర్ అందిస్తూ బాధితుడిని సురక్షితంగా ఆసుపత్రికి తరలించేందుకు కృషి చేశారు. ఈ మొత్తం ప్రక్రియలో పైలట్ అమర్ కూడా కీలకంగా సహకరించారు. వీరి అత్యుత్తమ సేవలను గుర్తించిన జీవీకే ఈ ఎం ఆ ర్ ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ తెలంగాణ స్టేట్ 108 సేవియర్ అవార్డులతో సత్కరించింది. అవార్డులతో పాటు సర్టిఫికెట్లు, పతకాలను అందజేశారు. ఈ అవార్డులను 108 సీఓ సుధాకర్, సురేష్ బట్టి, ఐఆర్ఎస్, ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ ఆదాయపు పన్ను ప్రధాన కమిషనర్లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ మేనేజర్ పాటి శివకుమార్, జిల్లా మేనేజర్ భరత్ కర్ణాకర్‌ను అభినందించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు 108 సిబ్బంది అందిస్తున్న సేవలకు ఈ అవార్డులు నిదర్శనమని వారు పేర్కొన్నారు.



# మణుగూరు ఏరియాలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**- పీకేఓసీ-2 డిప్‌సైడ్‌తో మరో 20 ఏళ్ల బొగ్గు ఉత్పత్తికి అవకాశం: జీఎం దుర్గం రామచందర్**



**మణుగూరు, ఆగస్టు 15(మీడియా టుడే)**

సింగరేణి మణుగూరు ఏరియాలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జీఎం కార్యాలయ ప్రాంగణం, కమ్యూనిటీ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఏరియా జీఎం దుర్గం రామచందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో దేశ, సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జీఎం పిలుపునిచ్చారు. సమిష్టి కృషితో సింగరేణిని మరింత బలోపేతం చేయాలని అన్నారు.

**96.26 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యం..**

2026-27 ఆర్థిక సంవత్సరానికి మణుగూరు ఏరియాకు నిర్దేశించిన 96.26 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి ఇప్పటివరకు 46.82 లక్షల టన్నుల ఉత్పత్తి సాధించినట్లు జీఎం తెలిపారు. ఏప్రిల్ 1 నుంచి ఆగస్టు 14 వరకు 47.80 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేసినట్లు వెల్లడించారు. వర్షాకాలంలో 869 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైనా ఉత్పత్తికి పెద్దగా అంతరాయం కలగలేదన్నారు. పీకేఓసీ-2 డిప్‌సైడ్ బ్లాక్‌ను సింగరేణి దక్కించుకోవడం మణుగూరు ఏరియాకు కీలక పరిణామమని జీఎం పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టుతో మణుగూరు ప్రాంతంలో మరో 20 సంవత్సరాల పాటు బొగ్గు ఉత్పత్తి కొనసాగించే అవకాశం ఏర్పడిందన్నారు. మణుగూరు ఓసీ విస్తరణకు భూసేకరణ ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. మెడికల్ అన్‌ఫిట్ ఉద్యోగుల వారసుల్లో సుమారు 500 మందికి ఉద్యోగాలు కల్పించామని, 55 మందికి ఉద్యోగానికి బదులుగా రూ.25 లక్షల లంప్‌సమ్ చెల్లించినట్లు తెలిపారు. ఓసీ ప్రభావిత ప్రాంతాలకు చెందిన 80 మందికి ఉద్యోగాలు కల్పించినట్లు పేర్కొన్నారు. 2025-26లో మణుగూరు ఏరియాలో 236 మందికి వివిధ రకాల ప్రమోషన్లు, సెలెక్షన్ టెస్ట్ ద్వారా మరో 142 మందికి ప్రమోషన్లు కల్పించినట్లు వివరించారు.

**మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి..**

పీవీ కాలనీలో రూ.2.60 కోట్లతో అంతర్గత రహదారులు, కోడిపుంజుల వాగుపై రూ.85 లక్షలతో వంతెన, ఎంసీ క్వార్టర్స్‌లో రూ.1.27 కోట్లతో పార్కింగ్ షెడ్లు నిర్మించినట్లు జీఎం తెలిపారు. భద్రాద్రి స్టేడియం అభివృద్ధికి రూ.37 లక్షలు, సింగరేణి హైస్కూల్‌లో భోజనశాల నిర్మాణానికి రూ.13 లక్షలు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. సింగరేణి సేవా సమితి ద్వారా ఉద్యోగుల పిల్లలు, స్థానిక నిరుద్యోగ యువతకు వృత్తి నైపుణ్య శిక్షణ అందిస్తున్నామని, ఇప్పటివరకు 1,982 మందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. సి ఎస్ అర్ కింద రూ.24 కోట్ల మంజూరు.. 1,389 హెక్టార్లలో 31 లక్షల మొక్కలు..మణుగూరు పట్టణం, పరిసర గ్రామాల మౌలిక వసతుల కోసం జూ= కింద సింగరేణి రూ.24 కోట్లు మంజూరు చేయగా, రూ.19 కోట్లు ఖర్చు చేసినట్లు జీఎం తెలిపారు. రోడ్లు, డ్రైనేజీలు, కమ్యూనిటీ హాళ్లు, పాఠశాలలు, ఆర్వో వాటర్ ప్లాంట్లు, బోర్‌వెల్స్ తదితర అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మణుగూరు ఏరియాలో 1,389 హెక్టార్లలో సుమారు 31.02 లక్షల మొక్కలు నాటినట్లు జీఎం తెలిపారు. మొక్కల పెంపకం, సంరక్షణ కోసం రూ.5.80 కోట్లు ఖర్చు చేసినట్లు పేర్కొన్నారు. పరిసర గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్తమ ఉద్యోగులకు అభినందనలు..మణుగూరు ఏరియా నుంచి ఉత్తమ ఎన్‌సీడబ్ల్యూఏ ఉద్యోగిగా ఎంపికైన పి. మధుసూదన్ రావును అభినందించారు. అలాగే ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన భూక్య కిషన్, వజ్జా వెంకటేశ్వర్లు, పి. సోమిరెడ్డి, తలశిల శివరామయ్య, వేమిరెడ్డి హుస్సేన్ రెడ్డి, వై. మనోహర్ రెడ్డి, బి.వి. వెంకట సత్యనారాయణ, బి. గురు ప్రవీణ్ కుమార్, సీహెచ్. బొర్రయ్యలను అభినందించారు. 2026-27 ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించేందుకు ఉద్యోగులు, అధికారులు, కార్మికులు, యూనియన్ నాయకులు సమిష్టిగా కృషి చేయాలని జీఎం పిలుపునిచ్చారు. రక్షణకు ప్రాధాన్యతనిస్తూ నాణ్యమైన బొగ్గు ఉత్పత్తి, రవాణాలో మణుగూరు ఏరియా రికార్డు పరంపరను కొనసాగించాలని ఆకాంక్షించారు.క ార్యక్రమంలో సింగరేణి ఉన్నతాధికారులు, యూనియన్ నాయకులు, సేవా సమితి సభ్యులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, విద్యార్థులు, పరిసర గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఇంట సన్న బియ్యం.. చేతిలో స్మార్ట్ రేషన్ కార్డు

**ఆహార భద్రతకు ప్రజా ప్రభుత్వ పెద్దపీట-ఆకలి లేని తెలంగాణే ప్రభుత్వ లక్ష్యం.**

**అర్హులైన ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు -రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క.**

**ములుగు జిల్లా ఆగస్టు15(మీడియా టుడే)**

పేదల ఆకలి తీర్చుటకు, ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి ఆహార భద్రత కార్డులు మంజూరు చేస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ములుగు జిల్లా కేంద్రంలోని తంగేడు మైదానంలో నిర్వహించిన పీవీసీ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా హాజరై జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు తో కలిసి లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, పేద కుటుంబాలు కూడా నాణ్యమైన సన్న బియ్యంతో రెండు పూటలా కడుపునిండా భోజనం చేయాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ నాణ్యమైన బియ్యం తినాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని పేర్కొన్నారు. సన్న బియ్యం ప్రయోజనం ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి అందాలంటే రేషన్ కార్డు కీలకమని, అందుకే అర్హులైన పేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను ప్రభుత్వం మంజూరు చేస్తోందన్నారు. గతంలో రేషన్ కార్డుల కోసం ఎంతోమంది పేదలు ఎదురుచూశారని, ప్రజా ప్రభుత్వం అర్హులైన కుటుంబాలను గుర్తించి వారికి రేషన్ కార్డులు అందించే ప్రక్రియను వేగవంతం చేసిందన్నారు. రేషన్ కార్డు కేవలం బియ్యం పొందేందుకు మాత్రమే కాకుండా ఆరోగ్యశ్రీ తో పాటు పలు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందేందుకు ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. అర్హత ఉన్నప్పటికీ రేషన్ కార్డు లేని పేద కుటుంబాలను గుర్తించి వారికి ముందుగా కార్డులు అందేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంత్రి ఆదేశించారు. ఆర్థికంగా స్థిరంగా ఉన్నవారి కంటే నిజమైన పేదలు, నిరుపేద కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కొనుగోలు శక్తి లేని కుటుంబాలకు ప్రభుత్వ సహాయం ముందుగా అందాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చాలామంది పేదలకు ఏ పథకానికి ఎలా దరఖాస్తు చేసుకోవాలి, ఎవరిని సంప్రదించాలి అనే విషయాలపై అవగాహన కల్పిస్తూ వారికి అధికారులు మార్గదర్శకులుగా ఉండాలని మంత్రి సూచించారు.



తహసీల్దార్లు, ఎంపీడీఓలు, రేషన్ డీలర్లు, పంచాయతీ కార్యదర్శులు, స్థానిక ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకొని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు చేరేలా చర్యలు తీసుకోవాలన్నారు. రేషన్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. మహిళలందరూ స్వయం సహాయక సంఘాల్లో చేరి ప్రభుత్వం కల్పిస్తున్న ఆర్థిక అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హులైన ఒంటరి మహిళలు, వితంతువులకు పింఛన్లు అందించడంతో పాటు తలసేమియా బాధితులకు కూడా పింఛన్ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పేదల కష్టాలు, కన్నీళ్లు తుడిచి వారి జీవితాల్లో భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సీతక్క పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీవో కృష్ణవేణి, సివిల్ సప్లై అధికారి షా ఫైజల్ హుస్సేని, డి యం కృష్ణవేణి, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి, సంబధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పురస్కరించుకొని హాలియా లో ఘనంగా వేడుకలు

**15-08-2026 హాలియా టౌన్, నల్లగొండ జిల్లా, మీడియా టుడే రిపోర్టర్**



భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని హాలియా మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం హాలియా మున్సిపాలిటీ చైర్మన్ శ్రీ చింతల చంద్రారెడ్డి గారు జాతీయ జెండాను ఆవిష్కరించగా,జాతీయగీతాన్ని ఆలపిస్తూ దేశభక్తి భావాన్ని చాటుకున్నారు. ఈకార్యక్రమంలో, హాలియా మున్సిపాలిటీ పుర ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, మహిళా నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, యువత పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. చింతల చంద్రారెడ్డి మాట్లాడుతూ హాలియా గ్రామస్తులు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

## జగిత్యాలలో సైబర్ క్రైమ్

### ఎ . పి.కే..ఫైల్‌తో రూ.4.15 లక్షలు మాయం

**జగిత్యాల మీడియా టుడే- ఆగస్ట్ 15**



జగిత్యాల పట్టణంలో సైబర్ మోసం కలకలం రేపింది. వాట్సాప్‌కు వచ్చిన ఓ ఘ్రాఖ ఫైల్‌ను క్లిక్ చేసిన వ్యక్తి బ్యాంకు ఖాతా నుంచి ఏకంగా రూ. 4.15 లక్షలు మోసపోయిన ఘటన వెలుగులోకి వచ్చింది. వాణీనగర్‌కు చెందిన ఎలిగేటి అశోక్‌కు వాట్సాప్‌లో వచ్చిన ఫైల్‌ను ఓపెన్ చేసి వదిలేశారు. కొద్దిసేపటికే ఆయన బ్యాంకు ఖాతా నుంచి విడతల వారీగా నగదు డ్రా అయినట్లు మెసేజ్‌లు రావడంతో షాక్‌కు గురయ్యారు. వెంటనే గాయత్రి బ్యాంకును సంప్రదించి ఫిర్యాదు చేసినప్పటికీ, సైబర్ క్రైమ్‌కు ఫిర్యాదు చేయాలనే సూచన కూడా ఇవ్వలేదని బాధితుడు ఆరోపించారు. మరుసటి రోజు తన స్నేహితుడైన పోలీసు కానిస్టేబుల్‌ను సంప్రదించడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై సైబర్ క్రైమ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. గుర్తుతెలియని ఘ్రాఖ ఫైళ్లు, లింకులు ఓపెన్ చేయకుండా అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

## డఫోడిల్స్ హైస్కూల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండా ఆవిష్కరించిన ప్రిన్సిపల్ నిఖిల,ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్**



**నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి ఆగస్టు 15 మీడియా టుడే న్యూస్**

నర్సంపేటలోని డఫోడిల్స్ హైస్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ నిఖిల జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాఠశాల కరస్పాండెంట్ చింతల నరేందర్ ఉపాధ్యాయులు, విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ వేషధారణలతో ఆకట్టుకున్నారు. దేశభక్తి గీతాలకు నృత్య ప్రదర్శనలు నిర్వహించి సందడి చేశారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలే నేటి భారత అభివృద్ధికి పునాది

### ఎంపీడీఓ రవీందర్ , ఎమ్మార్వో అనిల్ బాబు

**జనగామ జిల్లా కొడకండ్ల మీడియాటుడే ఆగస్టు 15 :**



కొడకండ్ల మండల కేంద్రం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయాల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, వివిధ వర్గాల ప్రజల సమక్షంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాలాపనతో స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహిచారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ రవీందర్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం అనేది ఎంతో మంది మహనీయుల త్యాగాలు, పోరాటాల ప్రతిఫలమని పేర్కొన్నారు. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను దేశం ఎన్నటికీ మరువలేదన్నారు. నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో హక్కులను అనుభవిస్తున్నామంటే అది వారి త్యాగ ఫలితమేనని అన్నారు. దేశ అభివృద్ధి, సామాజిక సమానత్వం, జాతీయ సమైక్యత కోసం ప్రతి పౌరుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. యువత దేశభక్తిని పెంపొందించుకొని దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. ఎమ్మార్వో అనిల్ బాబు మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన సమరయోధుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి భారతీయుడి కర్తవ్యమన్నారు. దేశ స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవడంతో పాటు అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలకు సమర్థవంతంగా చేరవేసి, పారదర్శక పాలన అందించేందుకు రెవెన్యూ శాఖ కట్టుబడి ఉందని తెలిపారు. అనంతరం అధికారులు జాతీయ పతాకానికి వందనం చేసి, దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయులకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖ ల అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ వేడుకలు దేశభక్తి భావాలను మరింత పెంపొందిస్తూ, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తు చేసేలా విశేషంగా ఆకట్టుకున్నాయి.

## ఆధారం కోల్పోయిన కుటుంబాలకు ఆర్థిక భరోసా

**నిరుపేద కుటుంబాలకు చేయూతగా ఎన్‌ఎఫ్‌బీఎస్ పథకం.**

**1,318 కుటుంబాలకు రూ.2.39 కోట్ల ఆర్థిక సహాయం.**

**765 మహిళా సంఘాలకు రూ.72.50 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు.**

**లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన :: రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క.**



**ములుగు జిల్లా ఆగష్టు(మీడియా టుడే)**

నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ ద్వారా కుటుంబానికి ప్రధాన ఆర్థిక ఆధారంగా ఉన్న వ్యక్తిని కోల్పోయిన నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తుందని, మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్థిక సాధికారత లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. శనివారం తంగేడు మైదానంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ కింద కుటుంబానికి ప్రధాన ఆర్థిక ఆధారంగా ఉన్న వ్యక్తిని కోల్పోయిన ములుగు జిల్లాలోని 1,318 నిరుపేద కుటుంబాలకు మొత్తం రూ. 2 కోట్ల 39 లక్షల ఆర్థిక సహాయం, 765 మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ. 72 కోట్ల 50 లక్షల బ్యాంక్ లింకేజీ రుణాలకు సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ, కుటుంబానికి ఆర్థిక ఆధారంగా ఉన్న వ్యక్తిని కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచేందుకు నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన, స్వయం సహాయక సంఘాల బలోపేతమే లక్ష్యంగా బ్యాంక్ లింకేజీ రుణాలను అందిస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సహాయం ద్వారా మహిళా సంఘాలు తమ జీవనోపాధి కార్యకలాపాలను విస్తరించుకొని, కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవడంతో పాటు ఆర్థికంగా మరింత స్వయం సమృద్ధి సాధించాలని లబ్ధిదారులకు సూచించారు.

## జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు**



**ములుగు జిల్లా కలెక్టరేట్ ఆగష్టు(మీడియా టుడే)**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులకు, సిబ్బందికి, విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని దేశాభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని, భవిష్యత్తులో దేశానికి మంచి పౌరులుగా ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు నోట్‌బుక్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రెవెన్యూ సి. హెచ్. మహేందర్, స్థానిక సంస్థలు జి. సంపత్ రావు, ఆర్డీఓ కృష్ణవేణి, డిఆర్ఓ రవికుమార్,జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి షా ఫైజల్ హుస్సేనీ, జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, జిల్లా పౌర సంబంధాల అధికారి ఎం.డి. రఫిక్, కలెక్టరేట్ ఏఓ రాజ్ కుమార్, కలెక్టరేట్ విభాగాల పర్యవేక్షకులు, కలెక్టరేట్ కాంప్లెక్స్ పరిధిలోని వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బండారుపల్లిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**ములుగు జిల్లా ములుగు మున్సిపాలిటీ ఆగస్టు 15(మీడియా టుడే)**

ములుగు జిల్లా ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లి గ్రామంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. శ్రీ కనకదుర్గ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సంబరాల్లో స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కక్కెర్ల అశోక్ గౌడ్ గ్రామ కమిటీ అధ్యక్షుడు నెల్లూట్ల రాజన్న, కౌన్సిలర్లు కేశెట్టి నవీన్, పోరిక రాజు నాయక్, సాంబయ్య, మున్సిపాలిటీ కోఆప్షన్ మెంబర్ కుక్కల నాగరాజు స్వాతంత్ర్య సమరయోధులు సముద్రాల సాలయ్య ,పౌడలా కిషోర్, బియ్యలా రవీందర్,బిసికొండ రవీందర్ మరియు సందీప్ చార్యులు మరియు స్థానిక ఊరి పెద్దలు పాల్గొన్నారు. వేడుకల్లో భాగంగా చిన్నారులు భరతమాత, సుభాష్ చంద్రబోస్ వేషధారణలలో మెరిసి అందరినీ అలరించారు. గ్రామస్థులంతా ఎంతో ఉత్సాహభరితమైన వాతావరణంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, వందేమాతరం మరియు జాతీయ గీతాన్ని ఆలపిస్తూ సంబరాలు జరుపుకున్నారు.

## బిజెపి పార్టీ కార్యాలయంలో80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**చిన్నంబావి, మీడియా టుడే న్యూస్ ఆగస్టు 15**

చిన్నంబావి మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీకార్యాలయంలో మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర నాయకుడు కురువ చిన్న మల్లయ్య, నాగర్‌కర్నూల్ జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్‌రెడ్డి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరంనాగర్‌కర్నూల్ జిల్లా మాజీ అధ్యక్షుడు, కొల్లాపూర్ తాలూకా ఇన్‌చార్జి ఎల్లేని సుధాకర్. రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య చిరు వ్యాపారులను పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు చిరు వ్యాపారుల దుకాణాల ముందు మొరం, రాళ్లు, పిచ్చిమొక్కలు వేయించి ఇబ్బందులకు గురిచేశారని ఆయన ఆరోపించారు. బాధితవ్యాపారులతో మాట్లాడి వారికి అండగా ఉంటామని భరోసాఇచ్చారు. అదేవిధంగా బెక్కెం రామలింగేశ్వరస్వామి దేవాలయానికి చెందిన 84 ఎకరాల భూమి అక్రమాలకు గురైందని అన్నారు. ఇటు భూమిని రెవెన్యూ అధికారులు సమగ్ర సర్వే నిర్వహించి హద్దులు నిర్ణయించాలని సుధాకర్ డిమాండ్ చేశారు. అధికారులు స్పందించకపోతే బీజేపీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకుడు కురువ చిన్న మల్లయ్య, జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గారి శ్రీధర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, ఓబీసీ మోర్చా నాయకుడు మేకల చెన్నయ్య యాదవ్, సంపత్‌కుమార్, వెంకటస్వామి, గణేష్‌రెడ్డి, గోపాల్‌నాయుడు, నంది శేఖర్‌రెడ్డి, పల్లె మద్దిలేటి, దాసరి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## టి యు డబ్ల్యు జే( టీజేఎఫ్ ) ఆధ్వర్యంలో ఖమ్మం ప్రెస్ క్లబ్ లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**-దేశ అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి**

**-మహనీయుల త్యాగాల ఫలితమే స్వేచ్ఛ - స్వాతంత్ర్యం**

**-టిజెఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ**

**-ఖమ్మం ప్రెస్ క్లబ్ లో అట్టహాసంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.**

**-జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు.**



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**

దేశ అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని, లౌకికవాద ప్రజాస్వామ్య సమ సమాజా నిర్మాణం కోసం ఆనాటి మహనీయులు చేసిన త్యాగాల ఫలితాలుగానే నేడు స్వేచ్ఛ జీవులుగా ఉంటున్నామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమ ముఖ్య అతిథులు యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ..స్వాతంత్ర్య కోసం అనేకమంది తమ ప్రాణాలను తృణప్రాయంగా పెట్టి స్వాతంత్ర్యన్నీ సాధించాలని, వారు చేసిన త్యాగాలు బావితరాలకు మార్గదర్శకమని అన్నారు. ఐక్యతతోనే ఏదైనా సాధించవచ్చు అని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తమ యూనియన్ నిరంతరం పాటుపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, వెలుగు ప్రశాంత్ రెడ్డి, మందుల ఉపేందర్, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ కోశాధికారి బిక్కి గోపి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్వీ రెడ్డి, ఉపాధ్యక్షులు పానకాలరావు,రేపాక యాదగిరి, మూల జీవన్ రెడ్డి, నాయకులు తిరుపతిరావు,ఉల్లోజు రమేష్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, పులి శ్రీను, రోసి రెడ్డి, నాగ శేఖర్, బోనగిరి యాదగిరి, మోహన్, కూరపాటి నరేష్, నల్లమోతు శ్రీను, రోజా, కిరణ్మయి, మాధవి, బత్తుల శంకర్, రవీందర్, రవి, మంద వెంకటేశ్వర్లు, లింగయ్య, పెంటి వెంకటేశ్వర్లు,రేగళ్ల లక్ష్మణ్ కొండలరావు, రాంబాబు, సాంబశివరావు, రమేష్, బోడ పట్ల సతీష్, బిక్షం, పాషా, తదితరులు పాల్గొన్నారు.

## మునిపంపుల హై స్కూల్ లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**యాదాద్రి భువనగిరి జిల్లా మీడియా టుడే,ఆగస్టు15: రామన్నపేట,ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం మునిపంపుల హై స్కూల్ లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. మార్చ్ ఫాస్ట్ తో విద్యార్థులు సెల్యూట్ చేసి గ్రామ పెద్దలను ఆహ్వానించారు. అనంతరం జరిగిన వేడుకలు,సమావేశంలో పాఠశాల కు దాతలు ఎస్ ఎస్ ఎస్ లో ప్రథమ,ద్వితీయ, తృతీయ విద్యార్థులకు గ్రామ ప్రముఖులు, ముజ్జు,చెరుకు కిష్టయ్య, గంటేపాక నర్సింహ, నూరోజు కృష్ణమూర్తి, ధనవత్ సరోజ, తదితరులు నగదు పురస్కారాలు, ఆటపాటల్లో విజేతలకు తోల్పునూరి చంద్రశేఖర్ బహుమతులందించారు ఈ సందర్భంగా మునిపంపుల సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి వారిని అభినందించి,సన్మానించి మాట్లాడుతూ స్వాతంత్ర్య ఫలాలు ఎందరో అమరుల త్యాగ ఫలితం అని వారి అడుగు జాడల్లో విద్యార్థులందరూ పయనిస్తూ గొప్పగా ఎదగాలని ఆకాంక్షించారు . సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. దేశ భక్తి,ఎల్నినో ఎఫెక్ట్ వల్ల ఏర్పడ్డ పరిస్థితులు, వాటర్ కన్సర్వేషన్ ప్రాదాన్యత ను తెలుపుతూ విద్యార్థులు "సేవ్ వాటర్ సేవ్ లైఫ్" అనే మైమ్ యాక్షన్ చేసి అందరినీ ఆలోచింప చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ క్రాంతి కుమార్,ఉయ్యాల లక్షినర్సు,కట్ట యాదయ్య,గాదె పారిజాత,గాదె శోభారాణి వార్డు మెంబర్లు,ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ ధర్మేందర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలి

**యూనిఫాం అంటే కేవలం ఉద్యోగం కాదు.. బాధ్యత, సేవ**

**ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా ముందుగా చేరేది పోలీసులే**

**మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్**



**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 15**
మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు, స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను త్యాగం చేశారని తెలిపారు. వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, వారి ఆశయాల నుంచి స్ఫూర్తి పొంది దేశ అభివృద్ధి, ప్రగతిలో తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. సమాజంలో ఎలాంటి ఘటన జరిగినా ముందుగా సంఘటనా స్థలానికి చేరుకుని ప్రజలకు రక్షణ, సహాయ సహకారాలు అందించేది పోలీసులేనని అన్నారు. అత్యవసర, క్లిష్ట పరిస్థితుల్లో పోలీసు సిబ్బంది రెస్క్యూ టీమ్‌లా ముందుండి ప్రజలకు అండగా నిలుస్తారని తెలిపారు. పోలీసులపై కొందరు ఎందుకు ప్రతికూలంగా మాట్లాడుతున్నారనే ప్రశ్నకు స్పందిస్తూ.. సమాజంలో పోలీసుల పాత్ర "స్ట్రిక్ట్ పేరెంట్స్" లాంటిదని అదనపు ఎస్పీ అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల భద్రత, సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చినట్లే.. పోలీసులు కూడా ప్రజల భద్రత, రక్షణకే అత్యంత ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు. విద్యార్థులు ట్రిపుల్ రైడింగ్ చేయకుండా నిరోధించడం, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపకుండా చూడటం, రాంగ్ రూట్‌లో వాహనాలు నడిపేవారిపై చర్యలు తీసుకోవడం ప్రజలను ఇబ్బంది పెట్టేందుకు కాదని స్పష్టం చేశారు. ప్రాణాలను కాపాడటం, ప్రమాదాలను నివారించడమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజల భద్రత కోసం పోలీసులు కూడా తల్లిదండ్రుల మాదిరిగా ముందస్తు చర్యలు తీసుకుంటారని, అందువల్ల కొన్ని సందర్భాల్లో కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందని అన్నారు. పోలీసుల కఠినత్వం వెనుక ఎల్లప్పుడూ ప్రజల భద్రత, సంక్షేమమే ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. "పోలీసు యూనిఫాం అంటే కేవలం ఉద్యోగం కాదు.. అది బాధ్యత, సేవ. ప్రజలకు, సమాజానికి సేవ చేయాల్సిన బాధ్యత," అని అదనపు ఎస్పీ అన్నారు. సమాజంలో నేరాల స్వభావం వేగంగా మారుతోందని తెలిపారు. గతంలో వామపక్ష తీవ్రవాదం వంటి సవాళ్లు ప్రధానంగా ఉండగా.. ప్రస్తుతం సైబర్ నేరాలు, డ్రగ్స్, ఆహార కల్తీ వంటి కొత్త తరహా నేరాలు, సవాళ్లు సమాజాన్ని ఎదుర్కొంటున్నాయని అన్నారు. మారుతున్న నేరాలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారని తెలిపారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని, నేరాల నివారణలో భాగస్వాములు కావాలని అదనపు ఎస్పీ పిలుపునిచ్చారు. అనుమానాస్పద కార్యకలాపాలు, సైబర్ మోసాలు లేదా డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తమ దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు ప్రసన్న కుమార్, సుభాష్ చంద్రబోస్, ఇన్‌స్పెక్టర్లు మహేష్, రాజశేఖర్ రెడ్డి, కృష్ణమూర్తి, సందీప్ రెడ్డి, ఆర్ఐలు శైలేందర్, రామకృష్ణ, ఎస్ఐలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు

**త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి, మరియు మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకట స్వామి**

**ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు**



**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 15**
మెదక్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు పండుగ వాతావరణంలో అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగారాష్ట్ర మంత్రి వివేక్ వెంకట స్వామి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన మీదట, పుర ప్రముఖులను, అధికార అనధికారులను కలిసి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతిని నివేదిస్తూ, ప్రజనుద్దేశించి ప్రసంగించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని తెలిపేలా ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. వ్యవసాయ, ఉద్యానవన, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక, అటవీ, విద్యా, వైద్యారోగ్య, మహిళా శిశు సంక్షేమం, మిషన్ భగీరథ, నీటి పారుదల, సమగ్ర శిక్ష అభియాన్ తదితర శాఖల ఫోటో ఎగ్జిబిషన్ స్టాల్స్ ను సందర్శించారు. . ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు బహూకరించారు. పతకాలు పొందిన పోలీసులకు మెడల్స్ బహూకరించారు. స్వాతంత్ర్య సమర యోధులను, వారి కుటుంబీకులను ఘనంగా సన్మానించారు. పంద్రాగస్టు వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశ భక్తిని నింపుకుని జాతీయ స్ఫూర్తి పెంపొందేలా ఆకట్టుకునే రీతిలో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి ఆహుతుల మన్ననలు అందుకున్నారు. పాఠశాలల చిన్నారులు సాంస్కృతిక గేయాలపై చక్కటి అభినయం ప్రదర్శించారు. ఈ సందర్భంగా చిన్నారులను ముఖ్య అతిథి మంత్రి వివేక్ వెంకట స్వామి ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్,మెదక్ ఎమ్మెల్యేలు మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, అదనపు ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, డి ఆర్ వో అంబాదాస్ రాజేశ్వర్, మెదక్ ఆర్డీవో రమాదేవి ప్రజా ప్రతినిధులు,అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజలతో కలిసి ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 15**
భారతదేశ 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రక్షణ సేన పార్టీ మెదక్ నియోజకవర్గ ఇంచార్జ్ బట్టి అజయ్ ఆధ్వర్యంలో శనివారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. డబుల్ బెడ్‌రూమ్, పిల్లికోటాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం దుర్గామాత ఆటో యూనియన్ అసోసియేషన్ వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి ఆటో కార్మికులతో కలిసి వేడుకలు జరుపుకున్నారు. మాతా శిశు సంక్షేమ శాఖ ఆసుపత్రిలో గర్భిణీ మహిళలకు పండ్లు పంపిణీ చేసి వారి ఆరోగ్యం, శ్రేయస్సు కోసం శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా డబుల్ బెడ్‌రూమ్, పిల్లికోటాలలో బట్టి అజయ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాట్లను కూడా ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జెండా ఆవిష్కరణతో దేశభక్తిని, సేవా కార్యక్రమాలతో మానవత్వాన్ని చాటుతూ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా నిజమైన ప్రజాసేవ కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రక్షణ సేన పార్టీ మెదక్ నియోజకవర్గ సీనియర్ నాయకులు ఇప్పా రమేష్, మెదక్ టౌన్ ఇంచార్జ్ కేవల నందకిశోర్, కసాపురం అశోక్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భాను, ప్రేమ్ కుమార్, చౌదరి నవీన్, సయ్యద్ ఇమ్రోజ్, రెహాన్, వంశీ ముదిరాజ్, శివ, సంగాయపేట రాజు,



వేపూరి శ్రీనివాస్, నాగరాజు, మధు కార్తీక్, కార్గో దినోష్, గుట్టకిందిపల్లి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో యాదగిరిగుట్టలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య



**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ/ఆగస్టు:**
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొని దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, వడ్డే ఓబన్న సంఘం వద్ద నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాల్లో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఆయా ప్రాంతాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరణలో పాల్గొని జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలకు అనుగుణంగా దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవం మనకు కేవలం పండుగ రోజు మాత్రమే కాదని, దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయులను గుర్తుచేసుకునే పవిత్రమైన రోజని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుతూ, దేశ సమగ్రత, ఐక్యతను పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. యాదగిరిగుట్ట పట్టణ అభివృద్ధితో పాటు ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడంలో ప్రజల సహకారం అవసరమని ఆయన అన్నారు. యువత దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని విద్య, ఉపాధి, సామాజిక సేవ రంగాల్లో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు, వడ్డే ఓబన్న సంఘం ప్రతినిధులు, ప్రజలు, యువత, మహిళలు తదితరులు పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు. అనంతరం దేశభక్తి నినాదాలతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# మెదక్ కలెక్టర్ కార్యాలయంలో ఘనం గా జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 15**



శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ కు డి ఆర్ వో అంబాదాస్ రాజేశ్వర్ స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం వందేమాతరం, జనగణమన ఆలపించడం జరిగింది. అధికారులు, సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇండేన్ గ్యాస్ కనెక్షన్ దారులందరు ఇకేవైసి చేసుకోవాలి

**:ప్రతికంఠం దుశ్యంత్ రాజు ఇండేన్ గ్యాస్ డిస్ట్రిబ్యూటర్**

**మీడియా, ఆలేరు ఆర్సీ/ఆగస్టు15:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మరియు గ్రామం మానిక్య నిలయ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ లోని లబ్ధిదారులందరు ఇకేవైసి చేసుకోవాలని డిస్ట్రిబ్యూటర్ దుశ్యంత్ రాజు వినియోగదారులను కోరారు. లేని తీరుకు వారికి సబ్సిడీ సిలిండర్లు పొందే అర్హత కోల్పోయే ప్రమాదము వుందని ఆయన తెల్పారు. అందుకొరకు ప్రత్యేక క్యాంపులు కూడ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతికంఠం పూర్ణచందర్ రాజు, రావుల దివ్య, కనెక్షన్ దారులు పాల్గొన్నారు.

# జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన చైర్పర్సన్ సామినేని సుజాత

**పారిశుద్ధ్య కార్మికులే పట్టణానికి వెన్నుముక**

**మున్సిపల్ సిబ్బందికి చీరలు దుస్తులు పంపిణీ**

**మీడియా టుడే మధిర:**





మధిర పట్టణం మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం అత్యంత వైభవపేతంగా నిర్వహించారు. చైర్మన్ సుజాత తొలత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సగౌరవంగా వందన సమర్పణ చేశారు. అనంతరం మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు, తదుపరి ఆమె మాట్లాడుతూ పవిత్రమైన ఈ రోజున మువ్వన్నెల జెండాను ఎగరవేసే మహాభాగ్యం కలగటం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. గాంధీజీ అల్లూరి సీతారామరాజు, భగత్ సింగ్, నేతాజీ సుభాష్ చంద్రబోస్ వంటి ఎందరో మహానుభావుల త్యాగధనుల పోరాటాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛని గుర్తు చేశారు. మహనీయుల ఆశయ సాధనకు మనమందరం పునరంకితం అవుదామని పేర్కొన్నారు. ఈ క్రమంలో ప్రతి ఒక్కరూ ఒక్క మొక్క నాటి మన మధిరను పచ్చని సుందర పట్నంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. పట్నాన్ని పచ్చదనంతో పాటు పరిశుభ్రంగా ఉంచటం లో అహర్నిశలు శ్రమిస్తున్న మున్సిపల్ కార్మికుల పట్టణాభివృద్ధికి ప్రజా ఆరోగ్య పరిరక్షణకు అసలైన ఎన్నుముకని కొనియాడారు. వారి సేవలను గుర్తిస్తూ మున్సిపాలిటీ పక్షాన పురుషులకు రెండు జాతుల యూనిఫామ్ దుస్తులు, మహిళా కార్మికులకు నాణ్యమైన చీరలను ఈ శుభ వేడుక సందర్భంగా బహుమతిగా అందజేశామన్నారు. ఇది కేవలం కానుక మాత్రమే కాదని మున్సిపల్ తరపున వారి శ్రమకు ఇచ్చే అత్యున్నత గౌరవమని పేర్కొన్నారు. స్వచ్ఛ మదిర నిర్మాణంలో కార్మికులు చూపుతున్న నిబద్ధత అందరికీ ఆదర్శనీయమని ప్రశంసిస్తూ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శామ్యూల్ పాల్, తాసిల్దార్ రాంబాబు ,మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు,పట్టణ ప్రజలు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నేతలు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# త్యాగధనుల ఆశయసాధనలో పయనిద్దాం

**ఎర్రుపాలెం తాసిల్దార్ కార్యాలయంలో**

**ఘనంగా 80వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు**



**మీడియా టుడే ఎర్రుపాలెం:**
ఎర్రుపాలెం తాసిల్దార్ కార్యాలయంలో80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ సునీత ఎలిజిబెత్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. ఇదే క్రమంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శారదా దేవి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశ స్వతంత్రం ఔన్నత్యాన్ని దేశమంతా జరుపుకునే వేడుకను మనమందరం గౌరవించాలని ఆ మహనీయుల చూపిన బాటలో పయనించాలని పేర్కొన్నారు. అదేవిధంగా మండలంలోని ప్రభుత్వ కార్యాలయంలో, పాఠశాలల్లో, ప్రైవేటు ఉన్నత పాఠశాలలో, వివిధ గ్రామాల సర్పంచులు, పోలీస్ స్టేషన్లో జాతీయ జెండాను ఎగరవేసి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అన అధికారులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు

# న్యూ లైఫ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో జాతీయ పతాక ఆవిష్కరణ

**మీడియా టుడే ఖమ్మం ఆర్సీ**



ఖమ్మం నేలకొండపల్లి మండలం, నేలకొండపల్లిలో న్యూ లైఫ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో కల్వరి పిలుపు ప్రార్థనా మందిరం వ్యవస్థాపకులు పాస్టర్ జేమ్స్ దగ్గర స్వాతంత్ర దినోత్సవ జెండా ఆవిష్కరణ పండుగ ఘనంగా జరిగింది. ఈ పతాక ఆవిష్కరణకు నేలకొండపల్లి సర్పంచ్ మాలోత్ కళావతి , ఉప సర్పంచ్ మల్యాల రాధాకృష్ణ, వార్డు మెంబర్లు ముఖ్య అతిథులుగా పాల్గొని జండా ఆవిష్కరించారు. ఉప సర్పంచ్ రాధాకృష్ణ మాట్లాడుతూ... స్వాతంత్రం వచ్చి మనకి 80 సంవత్సరాలయింది బ్రిటిష్ పరిపాలన కింద ఉన్న మనల్ని విడిపించి స్వాతంత్రం తెచ్చిన స్వాతంత్ర సమరయోధుల కు అభివందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యూ లైఫ్ పాస్టర్స్ ఫెలోషిప్ పాస్టర్లు పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ పాస్టర్ ఎలియాజర్, సెక్రటరీ పాస్టర్ సతీష్ కుమార్, ట్రెజరర్ పాస్టర్ ఏజీ రత్నం, వైస్ ప్రెసిడెంట్ పాస్టర్ ప్రశాంత్ కుమార్, సహాయ సెక్రటరీ పాస్టర్ ఆదాం, ఈసీ మెంబర్లు పాస్టర్ మోషే, పాస్టర్ పాల్ వెంకన్న, పాస్టర్ సుదర్శన్, పాస్టర్ జయరాజ్, పాస్టర్ భాస్కర్, పాస్టర్ యెహోషువ తదితర సేవకులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాకీ వందన సమర్పణ చేసిన గ్రామ పంచాయతీ పాలకవర్గం

**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ/ఆగస్టు15:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం జాతీయ గీతాలాపన చేస్తూ..వందనసమర్పన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోసిన లక్ష్మికిష్టయ్య, ఉప సర్పంచ్ బట్టు మహేష్, వార్డు సభ్యులు కోసన మమత, కోసన శైలజ, బట్టు సుగుణమ్మ,బొంత సుజాత, తుమ్మల మహేందర్ రెడ్డి, నాగం శేఖర్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి ఎన్ శిరీష,మాజీ సర్పంచ్ కోసన కిష్టయ్య, మండల నాయకులు కౌకుంట్ల మదుసుదన్ రెడ్డి, తోల్పునూరి మల్లయ్య, అంగన్వాడీ టీచర్ బట్టు వైష్ణవి, వీబీకే నోముల సరిత, ఆశాకార్యకర్త రాచమల్ల రజిత, ఏఫ్ఏ నోముల రవిందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది కోల మచ్చగిరీ, బొంత అనిల్ కుమార్, వేముల రాములమ్మ, బట్టు భిక్షపతి,అంగన్వాడీ ఆయా ఎండీ నస్రీన్,గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు-జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ/ఆగస్టు15:**



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించిన వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ముందుగా జనగామ డిసిసి కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ జెండాను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆవిష్కరించారు.

## రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ అడ్మిన్ గా బాధ్యతలు చేపట్టిన యాస లింగా రెడ్డి శుభాకాంక్షలు తెలిపిన త్మకూరు(ఎం)గ్రామస్తులు

**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ/ఆగస్టు15:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం మరియు గ్రామానికి చెందిన యాస లింగారెడ్డి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ అడ్మిన్ గా పదోన్నతి పొందిన సందర్భంగా ఆత్మకూరు(ఎం)గ్రామస్తులు శుభాకాంక్షలు తెలియజేశారు. వారు రైతు కుటుంబంలో పుట్టి ఇంజనీరింగ్ విద్యను అభ్యసించి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖలో ప్రభుత్వ ఉద్యోగం సాధించి తన విధులను క్రమ శిక్షణ నిరంతర కృషి పట్టుదలతో నిర్వర్తిస్తూ ప్రభుత్వం తరపున ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసలు పొందుతూ అంచలంచెలుగా పదోన్నతులు పొందుతూ నేడు రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో పరిపాలన వ్యవహారాలు పోస్టింగ్ లు తదితర కీలక శాఖ బాధ్యతలు పదోన్నతి పొందడం పట్ల ఆత్మకూరు గ్రామానికి మండలానికి గ్రామానికి ఎంతో గర్వకారణం అని గ్రామస్తులు అన్నారు. పదోన్నతి పొందిన యాస లింగా రెడ్డి ఎంతో మందికి స్ఫూర్తిదాయకంగా నిలిచారు అని గ్రామస్తులు అన్నారు.

## అనాజిపురం చౌరస్తా వద్ద ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ



**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ/ఆగస్టు15:**

యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారతీయ జనతా పార్టీ మోత్కూర్ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని అనాజిపురం చౌరస్తా వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి, దేశభక్తి, జాతీయ సమైక్యత, భారతీయ సంస్కృతి మరియు దేశ సేవ పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారు. భారతీయ జనతా పార్టీ దేశభక్తి, జాతీయత, క్రమశిక్షణ, సేవా భావం మరియు సాంస్కృతిక విలువలను ప్రజల్లో మరింత బలోపేతం చేయాలనే స్ఫూర్తితో ముందుకు సాగుతున్నాయని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చింతల నర్సిరెడ్డి, ఉపాధ్యక్షులు గుంటి సతీష్, నార్సింగ్ మహేష్, ఇట్టబోయిన ఆంజనేయులు, కడమంచి సైదులు, నాయిని ఉపేందర్, చింతల శ్రీకాంత్ రెడ్డి తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థి దశ నుంచి మంచి క్రమశిక్షణను అలవర్చుకోవాలి

### - పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్



మహబూబ్‌నగర్ పరిధిలోని ఎదిరేలో గల మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు స్వాతంత్ర సమర యోధులుగా నిర్వహించిన వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా ప్రజలను కనువిందు చేశారు ఏదైనా గ్రామంలో ర్యాలీ నిర్వహించి అనంతరం మువ్వన్నెల జెండాను రెపరెపలాడించారు. అనంతరం పాఠశాల విద్యార్థులు నిర్వహించిన కవాత్తు ను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి బాల్య దశ నుంచి మంచి క్రమశిక్షణను అలవర్చుకున్నట్లయితే రేపటి సమాజంలో ఆదర్శవంతమైన సమాజమును ఏర్పడుతుందని తెలిపారు విద్యార్థులు తల్లిదండ్రులకు దూరంగా ఉంటూ మంచి చదువులు చదువుకుంటే సమాజంలో వారి తల్లిదండ్రులకు గుర్తింపు లభిస్తుంది అన్నారు. అదేవిధంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఆట పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది. జిల్లా ఐదవ వార్డు కార్పొరేటర్ భానుచందర్, గ్రామ యువజన సంఘం సభ్యులు. మాజీ కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## తరుణ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ

**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ/ఆగస్టు 15:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో అంగరంగ వైభవంగా 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు. మరియు తరుణ్ పౌండేషన్ చైర్మన్ గుర్రం నరసింహ ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణీ చేయడం జరిగింది. మబ్బు ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ పిల్లలకు క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తరుణ్ ఫౌండేషన్ చైర్మన్ గుర్రం నరసింహ మాట్లాడుతూ ఎంతోమంది స్వతంత్ర సమరయోధుల త్యాగాలు పోరాటాల ఫలితంగానే దేశానికి స్వతంత్రం లభించింది అన్నారు దేశం కోసం ప్రాణా త్యాగం చేసిన మహనీయుల సేవలను ప్రతి ఒక్కరు ఎప్పటికీ గుర్తుంచుకోవాలని సూచించారు విద్యార్థుల్లో దేశభక్తి జాతీయ సమైక్యత భావలను పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు తల్లిదండ్రులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తండ మంజుల నరసింహ గౌడ్, మాజీ జెడ్పిటిసి కోడిత్యాల నరేంద్ర గుప్తా, ఉప సర్పంచ్ సారయ్య ,వార్డ్ మెంబర్స్, ప్రధానోపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పంచ పరివర్తనతోనే యువత దేశ నిర్మాణం రక్షణలో కీలక పాత్ర పోషించాలి

### ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్ జీ



**రాయికల్:మీడియా టుడే: ఆగస్టు 15:**

వ్యక్తిలో మార్పు వచ్చినప్పుడే కుటుంబంలో, సమాజంలో, దేశంలో పరివర్తన సాధ్యమవుతుందని ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్ జీ అన్నారు. దేశ నిర్మాణం, రక్షణలో యువత కీలక పాత్ర పోషించాలని, సంఘ స్ఫూర్తితో క్రమశిక్షణ, సేవాభావం, దేశభక్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా రాయికల్ ఖండ కేంద్రంలోని శ్రీ మార్కండేయ దేవాలయ ఫంక్షన్ హాల్‌లో ఆరవ ఉత్సవంగా యువ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన లింగం శ్రీధర్ జీ యువతకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "మన పతనానికి మనమే కారణం. మనలో మార్పు వచ్చినప్పుడే దేశంలో మార్పు వస్తుంది" అన్నారు. కులం, ప్రాంతం, వ్యక్తిగత ప్రయోజనాలకు పరిమితం కాకుండా దేశం కోసం ఆలోచించే చైతన్యం యువతలో రావాలని సూచించారు. దేశానికి నష్టం జరిగినప్పుడు ప్రతి ఒక్కరూ స్పందించే బాధ్యతను కలిగి ఉండాలన్నారు. సంఘ్ ప్రతిపాదిస్తున్న పంచ పరివర్తనలో కుటుంబ ప్రబోధన్, సామాజిక సమరసత, పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ, పౌర విధులు ప్రధాన అంశాలని తెలిపారు. కుటుంబంలో ప్రేమ, ఆప్యాయత, పెద్దల పట్ల గౌరవం, పిల్లల్లో సంస్కారాలను పెంపొందించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ ఉత్పత్తుల ప్రోత్సాహం, సమాజంలో సోదరభావం పెంపొందించు కోవాలని అన్నారు. హిందూ సమాజ భవిష్యత్తు, కుటుంబ వ్యవస్థ బలోపేతం కోసం యువత బాధ్యతాయుతమైన కుటుంబ జీవనాన్ని స్వీకరించాలని, 25 ఏళ్లలోపు వివాహం చేసుకుని కనీసం ముగ్గురు పిల్లలను కనడం ద్వారా హిందూ దేశ రక్షణకు, హిందూ కుటుంబ వ్యవస్థకు బలం చేకూర్చాలని సూచించారు. వ్యక్తి నిర్మాణం, క్రమశిక్షణ, దేశభక్తి, సామాజిక ఐక్యత కోసం డాక్టర్ కేశవ్ బలిరామ్ హెడ్గేవార్ సంఘ్ శాఖను 1925 విజయదశమి రోజు ప్రారంభించారని తెలిపారు. యువతలో దేశభక్తి, సేవాభావం, సామాజిక బాధ్యత పెంపొందితేనే శక్తివంతమైన అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణం సాధ్యమవుతుందని, విశ్వగురు స్థానంలో నిలుస్తుందని అన్నారు. "కుటుంబంలో మార్పు -- సమాజంలో పరివర్తన -- దేశంలో అభివృద్ధి" అనే లక్ష్యంతో పంచ పరివర్తనను ప్రతి యువకుడు తన జీవితంలో ఆచరించి, ఇతరులకు ఆదర్శంగా నిలవాలని లింగం శ్రీధర్ జీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా సహకార్యవాహ్ డాక్టర్ సాయిమధూకర్ జీ 276 మంది యువ సమ్మేళనం లో పాల్గొన్నారు.

## లింగరాజు పల్లి గ్రామంలో 80 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు

**మీడియా టుడే, ఆలేరు ఆర్సీ/ఆగస్టు15:**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం లింగరాజుపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించిన గ్రామ సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మన దేశ స్వతంత్ర కోసం ప్రాణాలను అర్పించిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాల సాధనకు మనమంతా కృషి చేద్దామని ఆయన అన్నారు. స్వతంత్ర దినోత్సవ సందర్భంగా స్కూల్ పిల్లలకు బహుమతులు అందజేశారు. అలాగే గ్రామపంచాయతీ సిబ్బందికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బిక్షపతి, వార్డ్ మెంబర్స్,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భువనగిరి నల్గొండ రహదారిపై ఏర్పడిన గుంతలను వెంటనే పూడ్చాలి

### ప్రజల ప్రాణాలంటే ఎమ్మెల్యే కు, అధికారులకు లెక్క లేదా??

### సిపిఎం మండల కార్యదర్శి : సిర్పంగి స్వామి డిమాండ్

**మీడియా టుడే వలిగొండ ఆగష్టు : 15**



భువనగిరి నల్గొండ రహదారిపై అక్కంపల్లి నుండి టేకులసోమారం వరకు గుంతల మయమైన బీటీ రోడ్డు పై చనిపోతున్న ప్రజల ప్రాణాలంటే భువనగిరి ఎమ్మెల్యే, అధికారులకు లెక్క లేదా? ఇంకెంత మంది చనిపోతే స్పందిస్తారు సమాధానం చెప్పాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. శనివారం రోజు టేకుల సోమారం గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో వలిగొండ భువనగిరి రోడ్డుకు ఏర్పడిన గుంతలను పూడ్చాలని సిపిఎం ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమాన్ని చేపట్టారు ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ భువనగిరి - నల్గొండ ప్రధాన రహదారి పై మండల పరిధిలోని అక్కంపల్లి నుండి మాందాపురం ఏదుళ్ళగూడెం స్టేజీల మీదుగా టేకుల సోమారం గ్రామం వరకు అనేక చోట్ల పెద్ద ఎత్తున గుంతలు పడి అనేకమంది ప్రయాణికులు ద్విచక్ర వాహనదారులు కారులలో, ఆటోలలో ప్రయాణించే వారు ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. ఇటీవలే కాలంలో టేకుల సోమారం గ్రామంలో ఇద్దరు యాక్సిడెంట్ కు గురై మరణించారని అదేవిధంగా ఆటో మరియు ద్విచక్ర వాహనలకు చెందిన ప్రయాణికులు ఈ గుంతలో పడి కాళ్లు చేతులు విరిగిపోయాయని ఎన్నిసార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. గుంతల మయమైన రోడ్డు మరమ్మత్తులు చేసే విషయంలో ఎమ్మెల్యే ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని ప్రజల ప్రాణాలు అంటే లెక్క చేయడం ఇంకెంత మంది చనిపోతే స్పందిస్తారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్థానిక ఎమ్మెల్యే స్పందించని పక్షంలో ఎత్తున రోడ్డుపై వంటావార్పు కార్యక్రమం నిర్వహించి రోడ్డును దిగ్బంధనం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, సిపిఎం మండల కమిటీ సభ్యులు సీనియర్ నాయకులు రేఖల లక్ష్మీనారాయణ, మండల కమిటీ సభ్యులు చీర్క శ్రీశైలం రెడ్డి, దుబ్బ లింగం, సిపిఎం నాయకులు కొండూరు సత్తయ్య, పలుసం లింగం, చేగురి నగేష్, భూమి బాల శంకర్, రేపాక ముత్యాలు, గుమ్మడి యాదిరెడ్డి, వేముల లక్ష్మయ్య, ఉంద్రాటి పాపయ్య, దేశపాక రవి, వట్టిపల్లి చంద్రయ్య, మైసోళ్ళ నరేందర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**నిర్మల్ కలెక్టరేట్ : (మీడియా టుడే) ఆగస్టు 15, 2026**



జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ ప్రాంగణంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, జాతీయ జెండాను ఎగురవేశారు. జాతీయ గీతాలపన, జాతీయ గేయాలపన చేశారు. అంతకుముందు కలెక్టర్ కు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ పాల సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మీడియా టుడే,ఆలేరు ఆర్సీ/ఆగస్టు15:**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని శ్రీకృష్ణ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ కార్యాలయ ప్రాంగణంలో జాతీయ జెండాను సొసైటీ చైర్మన్ పంతం కృష్ణ ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ పంతం కృష్ణ మాట్లాడుతూ ఎందరో మహానుభావులు, స్వాతంత్ర్య సమరయోధులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా చేసిన త్యాగాలు, పోరాటాల ఫలితంగానే మన దేశానికి స్వాతంత్ర్యం లభించిందని అన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల ఆశయాలను నేటి తరం ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. దేశ అభివృద్ధిలో రైతుల పాత్ర ఎంతో కీలకమని, ముఖ్యంగా పాల ఉత్పత్తిదారుల సహకార సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్నాయని పంతం కృష్ణ అన్నారు. రైతులు, పాల ఉత్పత్తిదారుల సంక్షేమం కోసం సహకార సంఘాలు మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని తెలిపారు.దేశ స్వాతంత్ర్యాన్ని కేవలం ఒక పండుగగా కాకుండా, దేశం కోసం త్యాగాలు చేసిన మహనీయులను స్మరించుకునే రోజుగా ప్రతి ఒక్కరూ గుర్తించాలని ఆయన కోరారు. దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని పంతం కృష్ణ పిలుపునిచ్చారు.అనంతరం సొసైటీ సభ్యులు, డైరెక్టర్లు, రైతులు పరస్పరం స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం దేశభక్తి నినాదాలు, ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు జూకంటి శంకర్, దూడల సురేష్ గౌడ్, ఏలుగల శివ, మొరిగాడి అశోక్ గౌడ్, కోనాపురం సుధీర్, పూల మహేందర్, రైతులు పోతరాజు బాలరామ్, గాండ్ల శ్రీకాంత్, ఏలుగల పాపయ్య, ఏలుగల కృష్ణ, ఏలుగల నరేందర్, సొసైటీ కార్యదర్శి రత్న కుమార్తో పాటు పలువురు రైతులు, పాల ఉత్పత్తిదారులు, సొసైటీ సిబ్బంది, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ సమగ్రత, ఐక్యతను కాపాడాలి ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

**మెదక్ జిల్లా మీడియా టుడే ఆగస్టు 15:**



దేశ సమగ్రత, ఐక్యత, సార్వభౌమత్వాన్ని కాపాడటం ప్రతి పౌరుడి బాధ్యత అని మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, ఐపీఎస్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. పోలీసు అధికారులు, సిబ్బంది సమక్షంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని అన్నారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని పేర్కొన్నారు. దేశ సమగ్రత, ఐక్యతను కాపాడుతూ దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. పజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర అత్యంత కీలకమని ఎస్పీ తెలిపారు. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ వారి సమస్యలను సానుకూల దృక్పథంతో పరిష్కరించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. మహిళలు, బాలికలు, వృద్ధులు, బలహీన వర్గాల రక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని, నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. యువత మాదకద్రవ్యాలు, చెడు వ్యసనాలకు దూరంగా ఉండి విద్య, క్రీడలు, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని ఎస్పీ సూచించారు. ప్రజల భద్రత కోసం పోలీసు సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వర్తిస్తూ ముందువరుసలో నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ప్రసన్న కుమార్, సీఐలు కృష్ణమూర్తి, సందీప్‌రెడ్డి, ఆర్ఐలు శైలేందర్, రామకృష్ణ, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం

## విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రభుత్వ శాఖల శకటాలు ప్రత్యేక ఆకర్షణ

## -స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు.



**మీడియా టుడే ఖమ్మం ప్రతినిధి :**
2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ అమెరికన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం అన్ని రంగాల్లో వేగంగా ముందుకు సాగుతోందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్, ప్రణాళిక శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉదయం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ కవాతు నుంచి గౌరవ వందనం స్వీకరించి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులకు హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు పెంచే మహత్తరలక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

**రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత:**
రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రైతు భరోసా పథకం ద్వారా జిల్లాలో 3,41,913 మంది రైతులకు రూ.427.97 కోట్లు, పంట రుణమాఫీ క్రింద 1,31,760 మంది రైతులకు రూ.912.10 కోట్లు, రైతు బీమా ద్వారా 803 మంది రైతు కుటుంబాలకు రూ.40.15 కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని తెలిపారు.అదేవిధంగా 44,568 మంది రైతుల నుంచి రూ.681.49 కోట్ల విలువైన 2,83,956.397 మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేశామని చెప్పారు. యాసంగి 2025--26లో 20,085 మంది రైతుల నుంచి 14,62,411.60 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.346.82 కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా చెల్లించామని తెలిపారు.జిల్లాలోని 129 రైతు వేదికలు, 62 వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ల ద్వారా ప్రత్యామ్నాయ పంటలు, ప్రకృతి వ్యవసాయం, వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన సాగు పద్ధతులపై రైతులకు నిరంతర శిక్షణ అందిస్తున్నామని చెప్పారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 3,098 ఎకరాల్లో కొత్తగా ఆయిల్‌పామ్ సాగు చేపట్టేందుకు రూ.29.37 కోట్ల రాయితీ అందించామని, సూక్ష్మ నీటి సేద్య పథకం క్రింద 3,082 ఎకరాల్లో డ్రిప్, స్ప్రింక్లర్ వ్యవస్థలు ఏర్పాటు చేసి రూ.7.37 కోట్ల రాయితీ అందించామని తెలిపారు.

**విద్యారంగంలో ఖమ్మం జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానం:**
సెంట్రలైజ్డ్ మెకనైజ్డ్ కిచెన్ వ్యవస్థను రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గురుకుల, రెసిడెన్షియల్ విద్యాసంస్థలకు విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఖమ్మం జిల్లాలో బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో 66 వేల 882 మంది విద్యార్థుల నమోదు జరిగిందని తెలిపారు. ఫౌండేషనల్ లిటరసీ, న్యూమరసీలో ఖమ్మం జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉండగా, పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్‌లో 5వ స్థానంలో ఉందన్నారు.అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించేందుకు ఖమ్మం, పాలేరు, మధిర, వైరా, సత్తుపల్లి నియోజకవర్గాల్లో ఒక్కొక్కటి రూ.200 కోట్ల వ్యయంతో మొత్తం 5 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నా మని చెప్పారు. వైరా నియోజక వర్గంలోని ఏన్కూర్, సత్తుపల్లి నియోజక వర్గంలోని తల్లాడ, పాలేరు నియోజక వర్గంలోని తిరుమలాయపాలెం, మధిర నియోజక వర్గంలోని సిరిపురంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టామని చెప్పారు.మధిరలో నూతనంగా మంజూరైన ఇంజనీరింగ్ కళాశాలకు యూనివర్సిటీ అనుమతులు లభించాయని, ప్రస్తుత సంవత్సరం పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.

**వైద్య రంగంలో ఆధునిక సదుపాయాల కల్పన:**
ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రూ.23.75 కోట్లతో 50 పడకల క్రిటికల్ కేర్ భవనాన్ని పూర్తి చేశామని చెప్పారు. సి టి స్కాన్, 2డి ఈకో , అల్ట్రాసౌండ్, 20 వెంటిలేటర్లు, క్యాథ్ ల్యాబ్,తదితర ఆధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. వైరాలో రూ.37.50 కోట్లతో 100 పడకల ఏరియా ఆసుపత్రి, కూసుమంచిలో రూ.45.50 కోట్లతో 100 పడకల ఏరియా ఆసుపత్రి, తిరుమలాయపాలెం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను రూ.26 కోట్లతో 100 పడకల ఏరియా ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేసే పనులు కొనసాగుతున్నాయని చెప్పారు.

**సాగునీటి ప్రాజెక్టులతో కొత్త ఆయకట్టు:**
సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా పాలేరు లింక్ కాలువతో 1,38,790 ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరు అందించనున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.మున్నేరు--పాలేరు లింక్ కాలువను రూ.107.65 కోట్లతో నిర్మిస్తున్నామని, జవహర్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని రూ.630.30 కోట్లతో చేపట్టామని చెప్పారు. మధిర, ఎర్రుపాలెం మండలాల్లోని నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టుకు అదనపు నీరు అందించే పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు.18-రా 8.69 కిలోమీటర్ల కాలువ ద్వారా 7,115 ఎకరాల కొత్త ఆయకట్టు, 1,18,933 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ లక్ష్యంగా పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. ఖమ్మం నగరంలో మున్నేరు వరదల నియంత్రణకు రూ.525.36 కోట్లతో రక్షణ గోడ నిర్మిస్తున్నామని తెలిపారు.

**పునరుత్పాదక ఇంధనానికి ప్రోత్సాహం:**
బోనకల్ మండలంలోని 22 గ్రామాలతో పాటు సిరిపురం, లక్ష్మీపురం, చెరువు మాదారం, రఘునాథపాలెం, శ్రీరామగిరి, లచ్చగూడెం గ్రామాల్లో మోడల్ సోలార్ గ్రామాల అభివృద్ధికి రూ.16.04 కోట్లతో పనులు చేపట్టామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. జిల్లాలో నిరంతరాయ విద్యుత్ సరఫరా కోసం 128 విద్యుత్ సబ్ స్టేషన్లు పనిచేస్తుండగా, అదనంగా 38 నూతన సబ్ స్టేషన్లు మంజూరు చేయగా, 9 సబ్‌స్టేషన్ల నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని చెప్పారు. ఖమ్మం నగరంలో మొట్టమొదటి ఇన్‌డోర్ సబ్‌స్టేషన్‌ను రూ.6.50 కోట్లతో మంజూరు చేశామని తెలిపారు.రాజులపాలెంలో 1 మెగావాట్ సోలార్ ప్లాంట్ ప్రారంభించగా, మరో ప్లాంట్ పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. 27 మోడల్ సోలార్ గ్రామాల్లో రూఫ్‌టాప్ సోలార్, సౌర పంపుసెట్ల ఏర్పాటు జరుగుతోందన్నారు. పిఎం కుసుమ్ క్రింద 1,795 మెగావాట్ల సామర్థ్యానికి ఒప్పందాలు పూర్తయ్యాయని, 379 ప్రభుత్వ పాఠశాలల్లో 1,768 కిలోవాట్ల సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

**మహిళా సాధికారతకు భారీగా ఆర్థిక సహాయం:**
ఇందిరా మహిళా డెయిరీ పైలట్ ప్రాజెక్టు క్రింద మధిర నియోజకవర్గంలోని 5 మండలాల్లో తొలి దశలో రూ.2 కోట్ల వ్యయంతో 125 యూనిట్లకు రెండు పాడి గేదెల చొప్పున మంజూరు చేశామని తెలిపారు. మహిళల ఆర్థిక సాధికారత కోసం 3,239 మహిళా సంఘాలకు రూ.330.69 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు, 409 సంఘాలకు రూ.12.05 కోట్ల స్త్రీనిధి రుణాలు, 52,059 మహిళా సంఘాలకు రూ.57.15 కోట్ల వడ్డీలేని రుణాలు, 3,609 మంది మహిళా పారిశ్రామికవేత్తలకు రూ.66.67 కోట్ల రుణాలు అందించామని తెలిపారు.మెప్మా ద్వారా ఏప్రిల్ నుండి ఆగస్టు 2026 వరకు 495 మహిళా సంఘాలకు రూ.71.54 కోట్ల బ్యాంకు రుణాలు, ఇందిర మహిళా శక్తి క్రింద 209 వ్యక్తిగత యూనిట్లకు రూ.7.70 కోట్లు, 14 గ్రూపులకు రూ.1.66 కోట్ల రుణాలు అందించామని చెప్పారు.

**సంక్షేమ పథకాలతో ప్రజలకు ఆర్థిక భరోసా**
రాష్ట్రవ్యాప్తంగా తెల్ల రేషన్ కార్డుదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీని ప్రారంభిస్తున్నామని చెప్పారు. మహాలక్ష్మి పథకం క్రింద జిల్లాలో 2,45,213 మంది లబ్ధిదారులకు 18,69,122 గ్యాస్ సిలిండర్లను రూ.57.05 కోట్ల సబ్సిడీ భరిస్తూ రూ.500కే పంపిణీ చేశామని తెలిపారు.ఆర్టీసీ బస్సుల్లో మహిళలు 6,14,48,166 మంది ఉచితంగా ప్రయాణించడం ద్వారా రూ.326.73 కోట్లను ఆదా చేసుకున్నారని చెప్పారు. ఇట్టి మొత్తం ఆర్టీసీకి ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. గృహజ్యోతి పథకం క్రింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగిస్తున్న 2,49,454 కుటుంబాలకు రూ.257.22 కోట్ల సబ్సిడీ భరిస్తూ ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు.జిల్లాలో 2026 జనవరి నుంచి ఆగస్టు వరకు 4,301 మంది కార్మికులకు వివిధ సంక్షేమ పథకాల క్రింద రూ.19.83 కోట్ల ఆర్థిక సహాయం అందించామని చెప్పారు.ఇందిరమ్మ ఇండ్లతో పేదలకు సొంతింటి కల సాకారంఇందిరమ్మ ఇండ్ల పథకం క్రింద జిల్లాకు తొలి విడతలో 16,243 ఇళ్లు మంజూరు కాగా, ఇప్పటివరకు 10,396 ఇళ్ల నిర్మాణం పూర్తైందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. లబ్ధిదారులకు రూ.454.97 కోట్ల ఆర్థిక సహాయం అందించామని చెప్పారు. రెండో విడతలో 7,800 కొత్త ఇళ్లు, 2,600 పైకప్పు మార్పిడి గృహాలు కలిపి మొత్తం 10,400 గృహాలు అందించనున్నట్లు తెలిపారు.

**గ్రామీణ ఉపాధి, త్రాగునీటికి ప్రాధాన్యత**
వీబీజీ--రామ్‌జీ పథకం క్రింద 1.26 లక్షల కుటుంబాలకు 31.53 లక్షల పనిదినాలు కల్పించి రూ.92.32 కోట్ల వేతనాలు చెల్లించామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.జిల్లాలోని 915 గ్రామాల్లో 1,408 ఓవర్‌హెడ్ సర్వీస్ రిజర్వాయర్ల ద్వారా 24.88 లక్షలకు పైగా గృహాలకు నల్లా కనెక్షన్లతో త్రాగునీరు అందిస్తున్నామని చెప్పారు. అదనంగా 7,889 చేతిపంపులు, 1,307 గ్రావిటీ పథకాలు, 292 సింగిల్ ఫేజ్ మోటార్లు, 271 మంచి నీటి బావుల ద్వారా త్రాగునీటి సరఫరా కొనసాగుతోందని తెలిపారు.

**96 సంవత్సరాల తర్వాత భూముల రీ-సర్వే**
తెలంగాణలో భూముల సరిహద్దుల వల్ల ఏర్పడుతున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా దాదాపు 96 సంవత్సరాల తర్వాత ప్రజా ప్రభుత్వం రీ-సర్వే ప్రక్రియ చేపట్టిందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. తిరుమలాయపాలెం మండలం కాకరవాయిలో 3,791.38 ఎకరాలు, సత్తుపల్లి మండలం బేతుపల్లిలో 11,782.09 ఎకరాలు, కూసుమంచి మండలం భాగవత్‌వీడులో 1,258.17 ఎకరాల్లో రీ-సర్వే కొనసాగుతోందని చెప్పారు. జిల్లాలోని 70 గ్రామాల్లో రీ-సర్వే కార్యక్రమం దశలవారీగా అమలు చేస్తున్నామని తెలిపారు.

**రహదారులు, మౌళిక వసతుల అభివృద్ధి**
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద రూ.201.76 కోట్ల అంచనా వ్యయంతో 4,678 సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు మంజూరు చేయగా 3,550 పనులు పూర్తి చేశామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.ఖమ్మం ఆర్‌అండ్‌బీ సర్కిల్ పరిధిలో 2,245.68 కిలోమీటర్ల రహదారులతో పాటు రూ.3,169.39 కోట్ల అంచనా వ్యయంతో 179 అభివృద్ధి పనులు మంజూరు కాగా, 68 పనులు పురోగతిలో, 13 పనులు పూర్తయ్యాయని చెప్పారు.హ్యామ్ క్రింద రూ.1,227.13 కోట్లతో 37 రహదారి పనులు, రూ.180 కోట్లతో మున్నేరు తీగల వంతెన, రూ.130 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల, ఆసుపత్రి నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. రూ.1,583 కోట్లతో కోదాడ-- ఖమ్మం ఎన్హెచ్-365బీ నాలుగు వరుసల రహదారి నిర్మాణం 100 శాతం పూర్తయిందని, ఖమ్మం--దేవరపల్లి ఎన్ హెచ్-365 బిజిలో ప్యాకేజీ--1 పనులు 99 శాతం, ప్యాకేజీ--2, 3 పనులు 100 శాతం పూర్తయ్యాయని చెప్పారు. రూ.678 కోట్లతో వరంగల్--ఖమ్మం ఎన్హెచ్-163జి నాలుగు వరుసల గ్రీన్‌ఫీల్డ్ రహదారి పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.

**పరిశ్రమలు, ఉపాధి అవకాశాల విస్తరణ**
టీజీ ఐపాస్ ద్వారా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు రూ.577.74 కోట్ల పెట్టుబడితో 1,836 మందికి ఉపాధి కల్పించే 153 పరిశ్రమలకు సంబంధించిన 319 అనుమతుల దరఖాస్తులు అందగా, 240 అనుమతులను సకాలంలో మంజూరు చేశామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. టీ-ఐడియా, టీ-ప్రైడ్ పథకాల ద్వారా 211 పరిశ్రమలకు రూ.18.02 కోట్ల పెట్టుబడి రాయితీలు అందించామని, ప్రధానమంత్రి ఉపాధి కల్పన కార్యక్రమం క్రింద 155 స్వయం ఉపాధి యూనిట్లకు రూ.5.50 కోట్ల సబ్సిడీ మంజూరు చేసి 575 మందికి ఉపాధి అవకాశాలు కల్పించామని చెప్పారు.

**క్రీడా రంగంలో ఖమ్మం క్రీడాకారుల ప్రతిభ**
2025--26లో జిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయిలో 24, రాష్ట్ర స్థాయిలో 314 పతకాలు సాధించి జిల్లా ఖ్యాతిని ఇనుమడింపజేశారని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సీఎం కప్--2026లో జిల్లా నుంచి 510 మంది రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని 72 పతకాలు సాధించారని చెప్పారు.ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో రూ.8.50 కోట్లతో సింథటిక్ అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణం ముగింపు దశకు చేరుకుందని, మధిర మినీ స్టేడియం అభివృద్ధికి రూ.5.50 కోట్లు మంజూరు చేశామని తెలిపారు.

**పర్యాటక అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక**
ఖమ్మం ఖిల్లాకు రూ.15 కోట్లతో రోప్‌వే, పర్యాటక సౌకర్యాల అభివృద్ధికి పాలేరు సరస్సుకు రూ.5 కోట్లు, నేలకొండపల్లి బౌద్ధ స్తూపానికి రూ.2.50 కోట్లు, మధిర పెద్ద చెరువుకు రూ.6 కోట్లు, మామునూరు పేట చెరువుకు రూ.9 కోట్లు మంజూరు చేశామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.మధిర నియోజకవర్గంలోని చింతకాని లేక్, మాటూరు, చిరుమర్రి, ముత్తారం, కలకోట ట్యాంక్‌బండ్ లు, బయ్యారం లేక్ అభివృద్ధికి రూ.30.60 కోట్లు మంజూరు చేసి పనులు దశలవారీగా చేపడుతున్నామని చెప్పారు.

**ఖమ్మం నగరంతో పాటు మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధి**
అమృత్ పథకం క్రింద ఖమ్మం నగరంలో రూ.229.08 కోట్లతో త్రాగునీటి సరఫరా వ్యవస్థను బలోపేతం చేసి 75,318 గృహాలకు నల్లా కనెక్షన్లు, 25 నీటి నిల్వ ట్యాంకుల ద్వారా సురక్షిత త్రాగునీరు అందిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. 2024లో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపాలిటీలో మౌళిక సదుపాయాల అభివృద్ధికి రూ.15 కోట్లతో పనులు చేపట్టి 60 శాతానికి పైగా పూర్తి చేశామని చెప్పారు. రహదారులు, డ్రైన్లు, పార్కులు, పారిశుధ్యం తదితర అభివృద్ధి పనులకు రూ.75 కోట్లు, త్రాగునీటి మౌళిక సదుపాయాలకు రూ.11 కోట్లు, ట్యాంక్ బండ్ అభివృద్ధికి రూ.1.84 కోట్లు కేటాయించి పనులు చేపట్టామని తెలిపారు.మధిరలో టియుఎఫ్ఐడిసి ద్వారా రూ.128 కోట్లతో భూగర్భ మురుగు కాలువల వ్యవస్థ, 4 ఎస్టీపీ లు, 102 కిలోమీటర్ల సీవర్ లైన్ల నిర్మాణం చేపట్టగా ఇప్పటికే 60.40 కిలోమీటర్ల పైప్‌లైన్, 2,245 మ్యాన్‌హోల్స్, 777 ఇన్‌స్పెక్షన్ ఛాంబర్లు పూర్తయ్యాయని చెప్పారు. అమృత్--2.0 క్రింద మధిరలో రూ.17.09 కోట్లతో మంచినీటి పథకం, రూ.15 కోట్ల నగరాభివృద్ధి పనులు 88 శాతం పూర్తయ్యాయని తెలిపారు. ఎస్డిఎఫ్ క్రింద రూ.140 కోట్లతో ప్రధాన వర్షపు నీటి కాలువలు, వైరా నదికి రిటైనింగ్ వాల్ నిర్మిస్తూ వరద ముంపుకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.వైరా మున్సిపాలిటీలో అమృత్--2.0 క్రింద రూ.26.87 కోట్లతో త్రాగునీటి పథకం, రూ.6 కోట్లతో ప్రధాన వర్షపు నీటి కాలువ,రహదారి అభివృద్ధి, రూ.4.75 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణ పనులు చేపట్టామని తెలిపారు. వైరా పట్టణంలో రూ.7.40 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్, రూ.46.42 కోట్లతో వివిధ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని చెప్పారు.కల్లూరు మున్సిపాలిటీలో నగరాభివృద్ధి పథకం క్రింద రూ.15 కోట్లతో 34 పనులు చేపట్టగా, రూ.1.50 కోట్లతో 4 పనులు పూర్తయ్యాయని, రూ.13.50 కోట్ల పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు.సత్తుపల్లి మున్సిపాలిటీలో నగరాభివృద్ధికి రూ.15 కోట్లతో 34 పనులు చేపట్టగా, 10 పనులు పూర్తయ్యాయని చెప్పారు. టియుఎఫ్ఐడిసిక్రింద రూ.7 కోట్లతో అభివృద్ధి పనులు, అమృత్--2.0 క్రింద రూ.19.20 కోట్లతో మంచినీటి పథకంలో 24 కిలోమీటర్ల పైప్‌లైన్ నిర్మాణం పూర్తయిందని తెలిపారు.అనంతరం ఫ్రీడమ్ ఫైటర్స్ వేపల వెంకట సుబ్బారావు, గాదె సుగుణ రావు, పుచ్చకాయల రామయ్య, ఎస్.కె. జాన్ మహ్మద్, పంతంగి రాజేశ్వరి, మేడిపల్లి భవానీదేవి, ఆళ్ళ సీతారామయ్య, కె. స్వరాజ్యం, మందపల్లి శశిరేఖమ్మలను ఉప ముఖ్యమంత్రి ఘనంగా సన్మానించారు.

**విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి**
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు ప్రదర్శించిన నృత్య, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అభినవ రుద్ర స్కూల్, కెపిఎం స్కూల్, ఏజిహెచ్ఎస్, గొల్లగూడెం, హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్, సంభానీనగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు. విద్యార్థుల ప్రదర్శనలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆసక్తిగా తిలకించి వారి ప్రతిభను అభినందించారు.

**ఆకట్టుకున్న ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన:**
స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలు తమ శాఖల ద్వారా అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా శకటాలను ఏర్పాటు చేశాయి. హౌసింగ్ శాఖ, పౌర సరఫరాల శాఖ, విద్యుత్ శాఖ, ఆర్టీసీ, డిఆర్డిఏ., రవాణా శాఖ, అటవీ శాఖలు ఏర్పాటు చేసిన శకటాలను ఉప ముఖ్యమంత్రి పరిశీలించారు. ఆయా శాఖల ద్వారా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతిబింబించేలా రూపొందించిన శకటాలను పరిశీలించి సంబంధిత అధికారులను అభినందించారు.అనంతరం వివిధ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను సందర్శించి ఆయా శాఖలు అమలు చేస్తున్న కార్యక్రమాలు, ప్రజలకు అందిస్తున్న సేవలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం విశిష్ట సేవలు అందించిన అధికారులు, ఉద్యోగులకు ఉప ముఖ్యమంత్రి ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం మునిసిపల్ కార్పోరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పరాస్ కుమార్, జిల్లా అధికారులు, ఆర్డీఓ శ్రీనివాస్, పోలీసు, స్వాతంత్ర్య సమర యోధులు, వారి కుటుంబ సభ్యులు, వివిధ శాఖల సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు, మీడియా ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



Printed, Published, Editor and owned by K.Koteshwar Rao, Ph.9052477378,#6-1-106, 1st Floor, shop No. 13&14&, near Post office Khairatabad, Hyderabad-04, T.S. RNI No. APTEL/2013/54465, Volme: 12, Issu:103